సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 292

మంగళవారం | 12 ఆగస్టు 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం బహుల తదియ ఉ.10.10 వరకు, పూర్వాభాద్ర మ.2.15 వరకు వర్జ్యం రా.11.23 నుంచి 12.54 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.07 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.43 వరకు

లాభాల్లో స్టాక్
## మార్కెట్‌లు



5 లో

● రియాల్టీ, ఆటో స్టాకుల మద్దతుతో రాణించిన స్టాక్ మార్కెట్లు ● 746 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ ● 221 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ

దాదాగిరీ' చేసినోళ్లు
## ఆర్థికంగా స్ట్రాంగ్



6 లో

● అందుకే ఆ బెదిరింపులు' సుంకాల బాదుడు ● ట్రంప్‌కు కేంద్రమంత్రి గడ్కరీ కౌంటర్

ఆర్థిక స్వావలంబన సాధించడానికి భారత్ ఎగుమతులను పెంచడంతోపాటు సాంకేతికతలో ముందుకు సాగాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నొక్కి చెప్పారు.

ఎంపీల ఇంటి
# బాధ తీరింది

● ఇక మీ కార్యక్రమాలపై దృష్టి పెట్టండి ● ఎంపీల కొత్త ఇళ్లను ప్రారంభించిన ప్రధాని మోడీ ● ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గంలో ఇళ్ల నిర్మాణం ● నాలుగు టవర్లకు క్రిష్ణ, గోదావరి, కోసి, హుగ్లీ నదుల పేర్లు ● నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన కూలీలతో ముచ్చటించిన ప్రధాని



6 లో

ప్రధాని నరేంద్ర మోదీ ఎంపీల కోసం కొత్తగా నిర్మించిన 184 ఇళ్లను సోమవారం ప్రారంభించారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గంలో వీటిని నిర్మించారు. మొత్తం నాలుగు టవర్స్‌లో ఈ ఇళ్ల నిర్మాణం జరిగింది. ఆ నాలుగు టవర్లకు క్రిష్ణ, గోదావరి, కోసి, హుగ్లీ నదుల పేర్లు పెట్టారు. ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ టవర్స్ పరిసర ప్రాంతంలో ఓ సిందూర మొక్కను నాటారు. ఇళ్ల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన కూలీలతో ఆయన ముచ్చటించారు.

## మాజీ ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ ఎక్కడ?

● ఆయన సేఫేనా? ఆచూకీ తెలపండి ● లేకుంటే హెబియస్ కార్పస్ పిటిషన్ వేస్తా ● అమిత్ షాకు శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్ లేఖ



6 లో

## ఓట్ల చోరీ, సర్‌పై విపక్ష నేతల ర్యాలీ

● పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయం వరకు పాదయాత్ర ● రాహుల్ నేతృత్వంలో జరిగిన ఇండియా కూటమి నిరసన ● పోలీసులు అడ్డుకోవటంతో పార్లమెంట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత




6 లో

ఆంధ్రప్రదేశ్‌లో
# లాజిస్టిక్స్ కార్పోరేషన్



2 లో

● ఎకనమిక్ హబ్‌గా పోర్టులు-ఎయిర్ పోర్టులు ● సరుకు రవాణా మార్గాలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ● షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు ● మరిన్ని పెట్టుబడుల కోసం మారిటైం పాలసీలో మార్పులు ● పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ఎన్నికల ప్రకారమే
## బూత్‌ల ఏర్పాటు

రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత




2 లో

పులివెందుల, ఒంటిమిట్ట జడ్.పి.టి.సి. ఉప ఎన్నికలకు సంబందించి పోలింగ్ బూత్ ల ఏర్పాటు అనేది ఎన్నికల సంఘం నియమావళి ప్రకారమే జరిగిందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి గాని, ముఖ్యమంత్రికి గాని ఎటు వంటి ప్రమేయం లేదని రాష్ట్ర హోం మరియు డిజాస్టర్ శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

నేడు పులివెందులలో
# పోలింగ్



3 లో

నేడు జరగనున్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక పోలింగ్ కోసం అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు. పులివెందుల ఎన్నిక ప్రతిష్టాత్మకంగా జరుగుతుండటంతో పోలింగ్ కేంద్రాలన్నింటినీ సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. వెబ్ క్యాస్టింగ్‌తో పాటు ఆర్మ్‌డ్ ఫోర్స్‌తో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

● ఒంటి మిట్టలోనూ ఎన్నికకు భారీ ఏర్పాట్లు ● వైసీపీ, టీడీపీలకు ప్రతిష్ఠాత్మకంగా మారిన జడ్పీటీసీ ఉప ఎన్నికలు ● వెబ్ క్యాస్టింగ్‌తో పాటు ఆర్మ్‌డ్ ఫోర్స్‌తో పటిష్ఠ బందోబస్తు ● సమస్యాత్మకమైనవిగా పోలింగ్ కేంద్రాలన్నింటినీ గుర్తింపు ● పోలీసుల అదుపులో రెండు మండలాలు

కార్మికుల భద్రత, సంక్షేమమే
## ప్రభుత్వ ధ్యేయం

● పరిశ్రమల్లో భద్రతకు పెద్దపీట ● కార్మికుల ఆరోగ్య భద్రతపై దృష్టి ● ఈఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీల భర్తీకి అనుమతి ● రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య బీమా సేవల మంత్రి వాసంశెట్టి సుభాష్




3 లో

## అంతా ఇంతే!




డ్రైవర్లకు హెల్మెట్ తప్పనిసరి చేయలేమో సార్

వైద్య కళాశాలల్లో ర్యాగింగ్‌పై
# కఠిన చర్యలు

● ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు ● నేటి నుంచి కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు, వివిధ పోటీలు ● విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు

ఎంబిబీఎస్ మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆరోగ్యశాఖ మంత్రి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ ర్యాగింగ్ పట్ల విద్యార్థులకు ముందుగా అవగాహన కలిగించాలని, కొత్త విద్యార్థుల్లో ఆందోళనలు తొలగించడానికి ముందస్తుగా చర్యలు తీసుకోవాన్నారు.



2 లో

టర్కీలో భారీ
## భూకంపం



6 లో

● కుప్పకూలిన భవనాలు ● ఇండ్ల నుంచి పరుగులు తీసిన ప్రజలు

టర్కీలో భారీ భూకంపం సంభవించింది. టర్కీలోని బలికెసిర్ ప్రావిన్సులో 6.1 తీవ్రతతో ఈ భూకంపం సంభవించింది. దీనివల్ల 200 కిలోమీటర్లు దూరంలోని ఇస్తాంబుల్‌లోనూ భూమి కంపించింది.

త్వరలోనే నూతన
# ఫిల్మ్ పాలసీ

● ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి ● నిర్మాతలతో జరిగిన భేటీలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి ● సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలతో రూపొందించిన డాక్యుమెంట్‌ని మంత్రి కందుల దుర్గేష్‌కు అందించిన నిర్మాతలు ● సినిమా షూటింగ్‌లు, కొత్త సినిమా విడుదల, నూతన ఫిల్మ్ పాలసీ తదితర అంశాలపై చర్చ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.



2 లో

సోమవారం వెలగపూడి సెక్రటేరియట్ లోని రెండవ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ తో సినీ నిర్మాతలు భేటీ అయ్యారు.

గాజాపై ఇజ్రాయెల్
## భీకర దాడులు



6 లో

● ఐదుగురు జర్నలిస్టులు మృతి

హమాస్ వేరివేతే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ సైన్యం భీకర దాడులు చేస్తోంది. తాజాగా.. తూర్పు గాజా నగరంలోని అల్-షిఫా ఆస్పత్రి సమీపంలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ప్రముఖ మీడియా సంస్థ అల్ జజీరాకు చెందిన ఐదుగురు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు.

వివరాలు-6లో



## వైద్య కళాశాలల్లో ర్యాగింగ్‌పై కఠిన చర్యలు : మంత్రి సత్యకుమార్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆరోగ్యశాఖ మంత్రి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ ర్యాగింగ్ పట్ల విద్యార్థులకు ముందుగా అవగాహన కలిగించాలని, కొత్త విద్యార్థుల్లో ఆందోళనలు తొలగించడానికి ముందస్తుగా చర్యలు తీసుకోవాన్నారు. వైద్య కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యాన్ని తీసుకురావాలని, కొత్తగా జాయినైన విద్యార్థులతో సత్ప్రవర్తనతో మెలిగే వాతావరణాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో తీసుకురావాలన్నారు. విద్యార్థులకు సద్భావన, ఆహ్లాదపూర్వకమైన వాతావరణం కలిగించే బాధ్యత సీనియర్ విద్యార్థులు తీసుకోవాలన్నారు. విద్యార్థులతో అభ్యంతరకరంగా, అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించినట్లయితే అది ర్యాగింగ్ కిందకు వస్తుందని, అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ వైద్య కమిషన్ తాజాగా జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం మంగళవారం నుంచి ఈ నెల 18 వరకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహనా కార్యక్రమాల్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నినాదాలు, వ్యాసరచన పోటీలు, ఫొటోగ్రఫీ పోటీలు, వాల్‌పోస్టర్ల తయారీ, వీధి నాటకాలను కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ ఇతివృత్తంతో నిర్వహించాలన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయాలన్నారు. విద్యార్థులు పూర్తి స్థాయిలో భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఏపీలో లాజిస్టిక్స్ కార్పోరేషన్

**● ఎకనమిక్ హబ్‌గా పోర్టులు -ఎయిర్ పోర్టులు ● సరుకు రవాణా మార్గాలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ● షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు ● మరిన్ని పెట్టుబడుల కోసం మారిటైం పాలసీలో మార్పులు ● పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సమీక్షలో సీఎం చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పోరేషన్ ద్వారానే నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిర్ పోర్టులు-పోర్టుల అభివృద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. ఆపరేషనల్గా ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టుల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేయాలి. దీనివల్ల కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. తద్వారా సంపద సృష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో..ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకోవాలి. ఇదే సమయంలో సరుకు రవాణపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్ కార్గో, ఇన్ ల్యాండ్, మారి టైమ్ కార్గోలకు ఏపీనే కేంద్రంగా ఉండాలి. తక్కువ వ్యయం అయ్యే మార్గం ద్వారా సరుకులను రవాణా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉత్తర-దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే ఏపీనే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే...అభివృద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. రోడ్లపై ఎక్కడా పాత్ హోల్స్ లేకుండా ఉండాలి. అలాగే ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్టివిటీ కూడా ఉంటే...రాష్ట్రం నుంచే సరుకు రవాణా ఎక్కువగా జరుగుతుంది. కేంద్రం వద్ద నేషనల్ హైవేలకు, రైల్వేలకు నిధుల కొరత లేదు. మనం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రతిపాదనలు పంపితే వాటిని ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. అని చంద్రబాబు సూచించారు.

**మౌలిక సదుపాయాల చోదక శక్తిగా లాజిస్టిక్స్ కార్పోరేషన్**

రాష్ట్రంలో వివిధ మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను సమర్థంగా నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి. పోర్టులు, ఎయిర్ పోర్టుల సమీపంలో శాటిలైట్ టౌన్ షిప్పుల అభివృద్ధికి అవసరమైన సంస్థలను గుర్తించి పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలి. లాజిస్టిక్ కార్పోరేషన్ అనేది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్ మాదిరిగా ఉండాలి. ఇదే తరహాలో 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసుకుంటున్న ఎంఎస్ఎంఈ పార్కుల వద్ద కూడా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేయాలి. కుప్పం, దగదర్తి విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలి. అనుకున్న సమయానికి భూసేకరణ పూర్తి చేసి పనులు మొదలు పెట్టాలి. ఈ ఎయిర్ పోర్టులను నేషనల్ హైవేలను కలిపేలా అంతర్గత రోడ్ల నిర్మాణం ఉండాలి. అవసరమైతే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా దీనిని చేపట్టాలి. అని సీఎం చెప్పారు.

**పెట్టుబడులను ఆకర్షించేందుకు మారిటైం పాలసీలో మార్పులు**

పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు వీలుగా మారిటైమ్ విధానంలో మార్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. పోర్టులు, టెర్మినల్స్, షిప్ బిల్డింగ్ యూనిట్లు, అంతర్గత జల రవాణా మార్గాలు, క్రూయిజ్ టెర్మినళ్ల ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం అమలు చేస్తున్న షిప్ బిల్డింగ్ క్లస్టర్ స్కీం పాలసీకి అనుగుణంగా మారిటైం పాలసీలో మార్పులు చేసుకోవాలని అధికారులు చెప్పారు. ఈ మేరకు అవసరమైన మార్పులు చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. అలాగే షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం కోసం మచిలీపట్నం, మూలపేట, చినగంజాం వంటి ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ యూనిట్లు ఎన్ని చోట్ల ఏర్పాటు చేయడానికి అనువుగా ఉంటుందో చూడాలి. పోర్టుల నిర్మాణం, షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం చేసే సమయంలో స్థానిక మత్స్య కారులకు ఇబ్బంది లేకుండా చూడాలి. మత్స్య కారులకు సంబంధించిన పనిముట్లు, పరికరాలను పెట్టుకోవడానికి వీలు కల్పించేలా ఉండాలి. కంటైనర్ పోర్టుల ఏర్పాటు, అభివృద్ధి పై మీద మరింత దృష్టి పెట్టాలి. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల కంటైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయింది. అలాంటి పరిస్థితులు రాకూడదు. అని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఐదు కేటగిరీలకు మాత్రమే
# ఉచిత బస్ సౌకర్యం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉచిత బస్ పథకం ఈ నెల 15న ప్రారంభం కానున్నది. పథకం అమలులో అనేక చిక్కులు ఉంటాయని, సాధ్యం కాకపోవచ్చుని, కొందరికే ఈ సౌకర్యం ఉంటుందని అనేక విమర్శలు వివిధ వర్గాల నుంచి వ్యక్తం అయ్యాయి. దీనికితోడు ఆర్టీసీ ఉద్యోగులు కూడా తమ సమస్యల పరిష్కారానికి ఇదే మంచి సమయం అని భావించి ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. అయితే అందరి అంచనాలకు భిన్నంగా ప్రభుత్వం మహిళల నుంచి సానుకూల వాతావరణం వ్యక్తం అయ్యే రీతిలో మార్గదర్శకాలను విడుదల చేసింది. మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి స్కీమ్ ప్రారంభిస్తోంది. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించవచ్చు. స్త్రీ శక్తి పథకాలన్ని ఆగస్టు 15న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జెండా ఊపి ప్రారంభించనుండగా ఆయా జిల్లాల్లో మంత్రులు ప్రారంభిస్తారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. స్త్రీ శక్తి పేరిట ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. కాగా ఏపీఎస్ఆర్టీసీలో ఉన్న 5 కేటగిరీలకు చెందిన బస్సుల్లో ఈ సౌకర్యాన్ని అందించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. వాటిల్లో పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మాత్రమే ఉచితంగా ప్రయాణించడానికి అవకాశం కల్పించారు. మహిళలతో పాటు బాలికలు, ట్రాన్స్ జెండర్లు కూడా తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయొచ్చు. అదే సమయంలో తిరుమల-తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో మాత్రం ఉచిత ప్రయాణం వర్తించదు. వాటితో పాటు నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లోనూ ఉచిత ప్రయాణం వర్తించదని ప్రభుత్వ స్పష్టం చేసింది. ఇక ఏపీఎస్ఆర్టీసీకి చెందిన ఇతన క్యాటగిరిలకు చెందిన సప్తగిరి ఎక్స్ ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు స్త్రీ శక్తి పథకం వర్తించదు. ప్రయాణ సమయంలో మహిళలకు జీరో టికెట్ ఇస్తారు. ఇందుకు అయ్యే ఖర్చు కి ప్రభుత్వం ఆర్టీసికి రీయింబర్స్ చేస్తుంది.

# హజ్-2026 యాత్ర కోసం 2649 దరఖాస్తులు

**● కూటమి ప్రభుత్వం చర్యలతో భారీగా పెరిగిన హజ్ యాత్రికుల సంఖ్య ● 2019 తర్వాత ఏపీ నుండి అత్యధిక యాత్రికులు ● విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు ప్రాధాన్యత ● రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల తో హజ్-2026 యాత్ర కోసం 2649 మంది యాత్రికులు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకున్నారని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఇందులో 2314 మంది అర్హులుగా గుర్తించబడ్డారని, 2019 తర్వాత ఏపీ నుండి హజ్ యాత్రకు వచ్చిన దరఖాస్తుల్లో ఇదే అత్యధిక దరఖాస్తులని అమరావతి లో సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి నుంచి వెళ్లే వారికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. హజ్ -2025 యాత్ర కు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎన్నుకొని, తదుపరి సాంకేతిక కారణాలవల్ల హైదరాబాద్, బెంగళూరు కేంద్రాల నుండి 72 మంది యాత్రికులు హజ్ కు వెళ్లడం జరిగిందన్నారు. దిగ్విజయంగా హజ్ పూర్తి చేసి వచ్చిన ఈ హజీలకు ఒక్కొక్కరికి లక్ష ప్రకారం 72 మందికి మంజూరు చేయడం, 24 గంటల వ్యవధిలోనే వారి బ్యాంకు అకౌంట్లకు మొత్తాన్ని జమ చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చిందని వెల్లడించారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం పునరుద్ధరణ, హజ్-2026 కు దరఖాస్తు గడువు పెంపు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సకాలంలో జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో గన్నవరం పునరుద్ధరణతోపాటు, దరఖాస్తు గడువును కేంద్ర హజ్ కమిటీ పొడిగించిందన్నారు. గడువు పెంపుతో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ను మొదటి ప్రాధాన్యతగా ఎన్నుకునేందుకు ప్రభుత్వ విస్తృత ప్రచారంతో హజ్-2026 దరఖాస్తుదారుల్లో 389 మంది యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మరో 627 మంది యాత్రికులు రెండవ ప్రాధాన్యత ఎన్నుకున్నారని తెలిపారు. మొత్తం దరఖాస్తుదారుల్లో 128 మంది యాత్రికులు 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలవారని తెలిపారు. విజయవాడ కేంద్రాన్ని ఎన్నుకుని హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసినవారికి రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సహాయం అందించడంతో హజ్ 2026 యాత్రికుల నుండి విజయవాడ ఎంబార్కేషన్ ఎన్నుకోవడానికి విశేషమైన స్పందన లభించిందని మంత్రి ఫరూక్ తెలిపారు. హజ్-2025 కు ఏపీ నుండి 1618 మంది హాజీలు వెళ్ళగా, వీరందరి సౌకర్యాల కోసం తెలంగాణ,కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, సమన్వయంతో ఏపీ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. 2026 హజ్ కు విజయవాడ ఎంబార్కేషన్ పునరుద్ధరణ మరియు మొదటి ప్రాధాన్యతగా దీనికి విశేష స్పందన లభించడంతో కూటమి ప్రభుత్వం మరింత పకడ్బందీగా, విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. విజయవాడ నుండి వెళ్లే ప్రతి హజ్ యాత్రికునిపై అదనపు ఛార్జీల భారం పడకుండా రూ. లక్ష ఆర్థిక సాయం ను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

## పోలింగ్ బూత్‌ల మార్పు సాధ్యం కాదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వులివెందుల జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బూత్ లను మార్పు చేయడం సాధ్యం కాదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల తేదీ సమీపించిన నేపథ్యంలో పోలింగ్ బూత్‌ల మార్పుపై జోక్యం చేసుకోవాలంటూ వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఏపీ హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ ఉప ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పుల్లో జోక్యాన్ని ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఈ ఎన్నికల్లో ఆరు పోలింగ్ బూత్‌లు మార్చాలంటూ లేళ్ల అప్పిరెడ్డి తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ పార్టీకి చెందిన గ్రామాల్లోని ఓటర్లును దూర ప్రాంతాల పోలింగ్ భూత్ లను కేటాయించిందని, ఎక్కువ మంది మహిళలు ఉన్నారంటూ రిట్ లో వివరించారు. ఆయా గ్రామాల్లోనే పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఉన్నారని, వారిని ఎన్నికకు దూరంగా ఉంచేందుకు బూత్ లను దూరంగా ఏర్పాటు చేసిందని చెప్పారు. అయితే మరికొన్ని గంటల్లో పోలింగ్ జరుగుతుందని హైకోర్టుకు ఎన్నికల సంఘం తరఫున న్యాయవాదులు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఎన్నికల ప్రక్రియ సైతం ప్రారంభమైందని కోర్టుకు వారు వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పై విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని వులివెందుల్లో జరగనున్న జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. సోమవారం వులివెందుల్లో ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. మండల కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లుతోపాటు ఇతర పోలింగ్ సామాగ్రి చేరుకున్నాయని వివరించారు. మంగళవారం వులివెందుల జడ్పీటీసీ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం 10,601 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొత్తం 100 మంది ఎన్నికల అధికారులు, సిబ్బందిని వినియోగించనున్నారు.

# త్వరలోనే నూతన ఫిల్మ్ పాలసీ

**● ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి ● నిర్మాతలతో జరిగిన భేటీలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి ● సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలతో రూపొందించిన డాక్యుమెంట్ ని మంత్రి కందుల దుర్గేష్‌కు అందించిన నిర్మాతలు ● సినిమా షుటింగ్‌లు, కొత్త సినిమా విడుదల, నూతన ఫిల్మ్ పాలసీ తదితర అంశాలపై చర్చ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం వెలగపూడి సెక్రటేరియట్ లోని రెండవ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ తో సినీ నిర్మాతలు భేటీ అయ్యారు. సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలతో రూపొందించిన డాక్యుమెంట్ ని నిర్మాతలు మంత్రి కందుల దుర్గేష్ కు అందించారు. సినిమా పరిశ్రమ సమస్యలు, 24 విభాగాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ ను నిర్మాతలు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సినిమా షూటింగ్ లు, కొత్త సినిమా విడుదల, నూతన ఫిల్మ్ పాలసీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ మొదటి లేదా రెండో వారంలో సీఎం, డిప్యూటీ సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏ సహకారం కావాలని కోరుకుంటున్నారు, చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేసి సరైన ప్రతిపాదనలతో రావాలని సూచించారు.

**ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ**

తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారం, చేస్తున్న కృషిని సినీ నిర్మాతలు అభినందించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించామన్నారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటు అంశంలో ముందుకు వస్తే ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. ఈ అంశంపై త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటుకు చేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. నిర్మాతలు సూచించిన సలహాలు, సూచనలు సీఎం, డిప్యూటీ సీఎం ల దృష్టికి తీసుకెళ్లడానికి ఈ సమావేశం తొలి మెట్టుగా భావిస్తున్నామన్నారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఏడాది నంది అవార్డులు తప్పకుండా ఇస్తామని స్పష్టం చేశారు. ఏ విధానంలో నంది అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడుతుందో ఆ తరహా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని నిర్మాతలకు సూచించారు. తదుపరి సమావేశంలో నంది అవార్డుల విషయంపై స్పష్టత వస్తుందన్నారు. ఇరు రాష్ట్రాలకు తెలుగు సినిమా ఒక్కటే అన్నారు. ఉత్తమ చిత్రం ఎక్కడైనా ఉత్తమంగానే నిలబడుతుందని అన్నారు. నంది అవార్డుల ఎంపిక ఇరు రాష్ట్రాలు కలసి చేయాలా, విడివిడిగా చేయాలనే అంశంపై నిర్మాతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఈ అంశాన్ని సీఎం, డిప్యూటీ సీఎం ల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. సినిమా రూపకల్పన, విధి విధానాల విషయంలో బడ్జెట్ ను ప్రాతిపదికగా తీసుకొని ఏయే సినిమాలకు ప్రభుత్వం తరఫున ఏ రకమైన సాయం అందించాలనే అంశంపై చర్చించామన్నారు. త్వరలోనే ఈ అంశంపై తగు నిర్ణయం తీసుకుంటామని నిర్మాతలకు మంత్రి దుర్గేష్ స్పష్టమైన వివరణ ఇచ్చారు.

# ఏపీలో స్త్రీశక్తి పథకం
## మహిళా కండక్టర్ల యూనిఫాంకు కెమెరా



అమరావతి : ఏపీ ప్రభుత్వం మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు స్త్రీ శక్తి పథకం తీసుకొచ్చింది. ఈ పథకాన్ని ఆగస్టు 15న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఈ పథకం కింద ఏపీలోని మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో ఉచితంగా ప్రయాణం ఉండగా.. అంతర్రాష్ట్ర సర్వీ సులు లేదా ఇతర ప్రత్యేక సర్వీసులకు ఇది వర్తించదు. అయితే ఈ సదుపాయాన్ని పొందడానికి మహిళలు తమ ఆధార్ కార్డు, ఓటరు ఐడీ, పాన్ కార్డు లేదా ఏదైనా ఇతర గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుంది. ఈ పథకం మహిళల ఆర్థిక భారాన్ని తగ్గించడం తోపాటు విద్య, ఉద్యోగం వంటి అవకాశాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుంది. తాజాగా, ఈ పథకంలో భాగంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ ప్రభుత్వం అమల్లోకి తీసుకొస్తున్న ఈ పథకం ప్రారంభంపై జీవో విడుదల చేసింది. ఆగస్టు 15 నుంచి ప్రారంభమవుతున్న ఈ పథకంలో భాగంగా మహిళా కండక్టర్ల యూనిఫామ్‌కు కెమెరాలు అటాచ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా బస్‌స్టేషన్లలో సదుపాయాలు మెరుగుదలపై ఆదేశాలు జారీ చేసింది.

## కొత్త జిల్లాల మార్పులకు కసరత్తు
# 32కి పెరిగే అవకాశం!

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని మార్పులు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం ఇప్పటికే ఏడుగురు మంత్రులతో ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఒకవేళ మార్పు చేస్తే.. రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 32 అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం 26 జిల్లాలు ఉన్న సంగతి తెలిసిందే. కొత్త జిల్లాల మార్పులో భాగంగా అంతకుముందు లాగే కృష్ణా జిల్లా నుంచి పెనమలూరు.. గన్నవరం నియోజకవర్గాలను ఎన్టీఆర్ జిల్లాలోకి మార్చే ఆలోచన ఉన్నట్లు సమాచారం. అదే విధంగా అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు మళ్లీ ప్రకాశంలోకి మార్పు చేసే అవకాశం ఉంది. ఇక, కొత్తగా మార్కాపురం, అమరావతి, గూడూరు, ఆదోని, పలాస, మదనపల్లి జిల్లాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా జిల్లా కేంద్రాల దూరం తగ్గించడంతో పాటు పాలనా సౌలభ్యంపై ప్రభుత్వం దృష్టి సారించింది. గత ప్రభుత్వం లోక్‌సభ నియోజకవర్గాల ఆధారంగా జిల్లాలను ఏర్పాటు చేయడంతో కొన్ని జిల్లాల విస్తీర్ణం చాలా ఎక్కువగా, కొన్ని తక్కువగా ఉన్నాయి. దీంతో పరిపాలనలో సమస్యలు ఎదురవుతున్నాయి. కొన్ని నియోజకవర్గాలను పొరుగు జిల్లాల్లో కలపడంపై ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఇందులో భాగంగానే కృష్ణా జిల్లాలోని పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాలను ఎన్టీఆర్ జిల్లాలోకి మార్చాలని డిమాండ్లు వస్తున్నాయి. అయితే, కూటమి ప్రభుత్వం జిల్లాల వునర్వ్యవస్థీకరణకును శాస్త్రీయంగా, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా పూర్తి చేయాలని చూస్తోంది.

# ఎన్నికల నియమావళి ప్రకారమే పోలింగ్ బూత్‌ల ఏర్పాటు
## రాష్ట్ర హోమ్ మరియు డిజాస్టర్ శాఖ మంత్రి వంగలపూడి అనిత




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వులివెందుల, ఒంటిమిట్ట జడ్.పి.టి.సి. ఉప ఎన్నికలకు సంబందించి పోలింగ్ బూత్ ల ఏర్పాటు అనేది ఎన్నికల సంఘం నియమావళి ప్రకారమే జరిగిందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి గాని, ముఖ్యమంత్రికి గాని ఎటు వంటి ప్రమేయం లేదని రాష్ట్ర హోం మరియు డిజాస్టర్ శాఖ మంత్రి వంగలవూడి అనిత స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగాంలో పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ ఒంటిమిట్ట, వులివెందుల జడ్.పి.టి.సి. ఉప ఎన్నికలకు సంబందించి బూత్ ల ఏర్పాటుపై అభ్యంతరాలు ఏమన్నా ఉంటే తెల్పాలని నోటిఫికేషన్లను వరుసగా గత నెల 17 మరియు 19 తేదీల్లో జారీ చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో ఏ రాజకీయ పార్టీ ఎటు వంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడంతో ప్రతిపాదిత బూత్ లను ఎన్నికల సంఘం ఖరారు చేయడం జరిగిందన్నారు.

ఈ విషయంలో తమ ప్రభుత్వానికి ఎటు వంటి ప్రమేయం లేదన్నారు. అయితే ఈ విషయాన్ని రాజకీయం చేస్తూ ప్రధాన ప్రతిపక్షపార్టీ నాయకుడు ప్రభుత్వంపై బురదజల్లేలా మాట్లాడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. గ్రామ పంచాయితీల ప్రాతిపదికగా ఒంటిమిట్ట, వులివెందుల జడ్.పి.టి.సి. ఉప ఎన్నికలకు బూత్ ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వులివెందుల్లో 15 బూత్ లు మరియు ఒంటిమిట్టలో 30 బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వులివెందుల్లో ఎన్నికలు అనేవి ఎప్పుడూ ఏకగ్రీమేనని, అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి వులివెందుల జడ్.పి.టి.సి. స్థానానికి 11 నామినేషన్లు దాఖలు అవ్వడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరుగుచున్నాయని అంటానికి ఇదే నిదర్శనమని ఆమె తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు రెవిన్యూ, పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో ఎటు వంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ఉండేందుకై నేరప్రవృత్తి ఉన్నవారిని బైండ్ ఓవర్ చేయడం సాధారణమేనని, అయితే ఈ విషయాన్ని రాజకీయం చేస్తూ తమ ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి పై నిందలు మోపడం సరికాదని ఆమె హితవు పలికారు.




ఏపీ మద్యం కుంభకోణం...

# అదనపు చార్జిషీట్ దాఖలు చేసిన సిట్

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ అదనపు చార్జి షీట్ దాఖలు చేసింది. 200 పేజీలతో కూడిన చార్జిషీట్ ను విజయవాడలోని ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు సమర్పించారు. నిందితులు ధనుంజయ రెడ్డి (ఏ 31), కృష్ణమోహన్ రెడ్డి గోవిందప్ప బాలాజీ ప్రమేయం నగదు తరలింపు అంశాలను దీనిలో సిట్ పేర్కొన్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తో వీరికి గల సంబంధాలు, నగదును అంతిమ లబ్ధిదారులకు చేర్చిన విధానాన్ని చార్జిషీట్లో సిట్ పూర్తిస్థాయిలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణం కేసులో గత నెల 19న సిట్ అధికారులు ప్రాథమిక ఛార్జ్ షీట్లు దాఖలు చేశారు. అందులో ఉన్న తొమ్మిది సంస్థలు, ఏడుగురు వ్యక్తులపై అభియోగాలు మోపింది. ఇప్పుడు దానికి అనుబంధంగా మరో చార్జిషీట్లు సిట్ దాఖలు చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు 19 సంస్థలు, 29 మంది వ్యక్తులను నిందితులుగా సిట్ పేర్కొంది. ఇందులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి (ఏ 1), బానోత్ చాణక్య (ఏ 8), సజ్జల శ్రీధర్ రెడ్డి కే ధనుంజయ రెడ్డి పి కృష్ణమోహన్ రెడ్డి గోవిందప్ప బాలాజీ వెంకటేష్ నాయుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బాలాజీ కుమార్ యాదవ్ ఈ నవీన్ కృష్ణ సహా మొత్తం 12 మంది అరెస్టయ్యారు. కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని వారు వెల్లడించారు. అవి పూర్తయ్యాక ఇంకో అనుబంధ చార్జి షీట్లు సిట్ అధికారులు దాఖలు చేయనున్నారు.

# ఆగస్టు 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 700 సేవలు

● నియోజకవర్గాల్లో సమస్యలపైనా శాస్త్రీయ విశ్లేషణ జరగాలి ● నవంబరుకల్లా డేటా లేక్ పూర్తి ● డ్రోన్లను పెద్ద ఎత్తున వినియోగించుకోవాలి ● పురుగుమందులు, ఎరువుల వినియోగం తగ్గేలా టెక్నాలజీని ఉపయోగించుకోవాలి ● ఆర్టీజీఎస్‌పై సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 15వ తేదీ నుంచి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 700 రకాల ప్రభుత్వ సేవలను పౌరులకు అందించనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్ కేంద్రాన్ని) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించి, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ సేవలు పొందడంలో పౌరులకు ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖలన్నీ చూసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు వెళ్లాల్సిన అవసరం లేకుండా పౌరులు వాట్సాప్ ద్వారానే సేవలు పొందవచ్చని దీనిపై పౌరులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునేవారి శాతం మరింత పెరగాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్ లోని అవేర్ విభాగం రూపొందించిన అవేర్ 2.0 వెర్షన్ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్రంలో వర్షపాతాన్ని ముందుగానే ఈ విభాగంద్వారా అంచనా వేయొచ్చు అన్నారు. నదుల్లో పరివాహక ప్రాంతాల నుంచి ఏ సమయంలో ఎంత మాత్రం వర్షపు నీరు వస్తుంది, కురిసిన వర్షం భూమిలోకి ఎంతమేర ఇంకుతోంది, వర్షపు నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలనే దానిపైన రియల్ టైమ్ డేటా విశ్లేషణ చేసి సంబంధిత శాఖలను ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రస్తుత ఆధ్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల్లో చెరువుల పరిస్థితి కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునే సదుపాయం ఉంది కాబట్టి నీటి కరవు లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సీసీ కెమెరాలను ఉపయోగించుకుని రియల్ టైమ్లో విశ్లేషించుకుని శాంతిభద్రతల పర్యవేక్షణకు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. సీసీ కెమెరాలు కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలు, శాంతిభద్రతల పర్యవేక్షణకే కాకుండా వరదలు, తుపాను వంటి సమయంలో రోడ్లపై ఎక్కడెక్కడ వర్షపు నీరు, వరద నీరు నిలిచిపోయింది తదితర అంశాలు పరిశీలించి ఎప్పటికప్పుడు ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేలా చూడాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన పౌరులకు వాట్సాప్ ద్వారా వాళ్లు ఎలా ఉల్లంఘనలకు పాల్పడిందీ వీడియోలు పంపి తెలియజేసి తదుపరి అలాంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా చైతన్యవంతం చేయాలన్నారు.

**డ్రోన్ యూస్ కేసెస్ పెరగాలి**

రాష్ట్రంలో డ్రోన్ సేవలు విస్తృతంగా అందేలా డ్రోన్ కార్పొరేషన్ పనిచేయాలని సీఎం అన్నారు. ప్రస్తుతం డ్రోన్ల ద్వారా 45 యూస్ కేసెస్ సిద్ధంగా ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపైన సీఎం స్పందిస్తూ వ్యవసాయరంగంలో డ్రోన్ల వినియోగం పెరిగేలా చూడాలన్నారు. పురుగు మందుల వినియోగం గణనీయంగా తగ్గించడానికి రైతులు డ్రోన్లు ఉపయోగించుకునేలా చేయాలని చెప్పారు. అంటు వ్యాధుల నివారణకు, దోమల వ్యాప్తిని అరికట్టడానికి డ్రోన్లను విరివిగా వినియోగించుకోవాలన్నారు. డ్రోన్ సిటీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు.




**డేటా లేక్ తో సత్ఫలితాలు**

ఆర్టీజీఎస్ డేటా లేక్ పనులు నవంబరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ డేటాను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును ఎక్కువగా ఉపయోగించుకోవాలని చెప్పారు. మన వద్ద ఉన్న డేటాతో ఆయా శాఖలు ఏమేం కావాలని కోరుకుంటున్నాయో ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులతో చర్చించి ఆ దిశగా యూస్ కేసెస్ రూపొందించేలా ఆర్టీజీఎస్ పనిచేయాలన్నారు. ఈ-క్రాప్ డేటాను, ఆయా ప్రాంతాల్లో భూసార డేటాను అనుసంధానించుకుని విశ్లేషించి, ఆయా ప్రాంతాల్లో రైతులు తక్కువగా ఎరువులు వినియోగించుకునేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లోనూ, ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన పనుల గురించి కూడా ఒక శాస్త్రీయ విశ్లేషణ ఉండాలన్నారు. ఆర్టీజీఎస్ పనితీరు, ప్రగతి గురించి ఐటీ మరియు ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, డిప్యూటీ సీఈఓ ఎం మాధురి తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండల్లా శ్రీశైలం, సాగర్ జలాశయాలు



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : నాగార్జునసాగర్ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా పరీవాహక ప్రాజెక్టులు కళకళలాడుతున్నాయి. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా వరద నీరు పెరుగుతోంది. శ్రీశైలం ఇన్ఫ్లో 1,99,714 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 1,00,800 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,485 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881.20 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు గాను.. ప్రస్తుతం 194.30 టీఎంసీల నీరు ఉంది. 8 గేట్లు ఎత్తి నీటి విడుదల మరోవైపు నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. శ్రీశైలం నుంచి సాగర్కు వరద ప్రవాహం పెరిగింది. దీంతో 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 64,465 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్కు 65,800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. 1,10,483 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి, ప్రస్తుత నీటి మట్టాలు 590 అడుగులుగా ఉన్నాయి. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం అంతే స్థాయిలో నీరు నిల్వ ఉంది.

# నేడు పులివెందులలో పోలింగ్

● ఒంటి మిట్టలోనూ ఎన్నికకు భారీ ఏర్పాట్లు ● వైసీపీ, టీడీపీలకు ప్రతిష్ఠాత్మకంగా మారిన జడ్పీటీసీ ఉప ఎన్నికలు ● వెబ్ క్యాస్టింగ్‌తో పాటు ఆర్మ్డ్ ఫోర్స్‌తో పటిష్ఠ బందోబస్తు ● సమస్యాత్మకమైనవిగా పోలింగ్ కేంద్రాలన్నింటినీ గుర్తింపు ● పోలీసుల అదుపులో రెండు మండలాలు



కడపః నేడు జరగనున్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక పోలింగ్ కోసం అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు. పులివెందుల ఎన్నిక ప్రతిష్టాత్మకంగా జరుగుతుండటంతో పోలింగ్ కేంద్రాలన్నింటినీ సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. వెబ్ క్యాస్టింగ్తో పాటు ఆర్మ్డ్ ఫోర్స్తో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.పులివెందుల ఎన్నికల బరిలో 11 మంది అభ్యర్థులు ఉండగా..మొత్తం 15 పోలింగ్ బూత్ లకు 5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.. ఈ ఎన్నికల్లో 10,601 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.. ఇక, ఒంటిమిట్టలో ఎన్నికల బరిలో ఉన్న 11 మంది అభ్యర్థులు ఉండగా.. మొత్తం 30 పోలింగ్ బూత్ లకు గాను 17 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశారు.. ఒంటిమిట్టలో 24606 మంది ఓటర్లు ఉన్నారు.. ఇప్పటికే నిన్న సాయంత్రానికి పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది.. చేరుకుని ఏర్పాట్లను పరిశీలించుకున్నారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు 550 మంది పోలీసులు, 4 ప్లటూన్లు, ఏఆర్ పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయగా.. ఒంటిమిట్ట ఉప ఎన్నికల కు 650 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు..

**పోలింగ్కు కట్టుదిట్టంగా ఏర్పాట్లు**

పులివెందుల, ఒంటిమిట్ట సరిహద్దుల్లో 15 చెక్పోస్టులు ఏర్పాటు చేసారు. బ్యాలెట్ విధానంలో పోలింగ్ నిర్వహిస్తుండగా ఇప్పటికే రెండు మండలాల్లోని ఓటర్లకు స్లిప్పులు అందజేసే ప్రక్రియ 95 శాతం పూర్తయిందని కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. పులివెందుల ఎన్నికల ప్రచారంలో ఘర్షణలు తలెత్తడంతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు. రెండు ప్రాంతాల్లో సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించి వెబ్కాస్టింగ్, సీసీటీవీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.'గత ఎన్నికలలో జరిగినటువంటి అంశాలు అన్నీ, అలాగే అక్కడ ఉన్నటువంటి లా అండ్ ఆర్డర్ ఆధారంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. పులివెందుల, ఒంటిమిట్ట సరిహద్దుల్లో 15 చెక్పోస్టులు ఉన్నాయి. ఆ 15 చోట్ల వెబ్కాస్టింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుంది. అలాగే ఒంటిమిట్టలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడైతే వెబ్ క్యాస్టింగ్ ఇవ్వలేదో అక్కడ మైక్రో అబ్జర్వర్స్ను నియమించడం జరిగింది.' అని కలెక్టర్ శ్రీధర్ చెప్పారు. పులివెందుల మండలాన్ని పోలీసులు జల్లడపడుతున్నారు. నల్లపురెడ్డి పల్లెలో పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్నారు. పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో తనిఖీల నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల్లో పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. ప్రతిసారి గొడవలకు ఆస్కారం అవుతున్న పులివెందుల మండలాన్ని పోలీసు యంత్రాంగం దాదాపుగా తమ ఆధీనంలోకి తీసుకుంది. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులను మోహరించారు. మండలం చుట్టూ పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. పులివెందులకు వచ్చే ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మండలంలోకి కొత్త వ్యక్తుల రాకను నిషేదించారు. ఎవరైనా కొత్తవాళ్లు వస్తే పసిగట్టి వారిపై అనుమానం ఉంటే అదుపులోకి తీసుకుంటున్నారు. ఉపఎన్నికలు జరుగుతున్న రెండు ప్రాంతాల్లో ఎలాంటి అల్లర్లకు పాల్పడిన కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టుగా కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. ప్రస్తుతం రెండు మండలాల్లో 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందని... గుంపులుగా తిరిగితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎవరైనా అలర్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలింగ్ ముగిసేవరకు స్థానికేతరులెవరూ ఉండకూడదని హెచ్చరించారు. ఎన్నికల నేపథ్యంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ జిల్లాలోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.'ఒక ప్రాంతం నుంచి దాదాపు 5 లేదా 6 పోలింగ్ బూత్లను కలుపుతూ రూట్ మొబైల్స్గా డివైడ్ చేశాం. ఆ రూట్లో ఉన్నటువంటి అన్ని పోలింగ్ కేంద్రాలను కవర్ చేస్తూ టీమ్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశాం. పులివెందుల, ఒంటిమిట్ట రెండు మండలాలకు సంబంధించి పరిసర ప్రాంతాల్లో దాదాపు 15 వరకు చెక్పోస్టులను ఏర్పాటు చేసాం. ఓటు వేయ్యాలంటే కచ్చితంగా ఆ చెక్పోస్టులను దాటుకునే వెళ్లాలి.' అని ఎస్పీ అశోక్కుమార్ చెప్పారు.



**పోటా పోటీ ప్రచారం... విజేత ఎవరని ఉత్కంఠ**

పులివెందుల జడ్పీటీసీ స్థానంలో 10,601 ఓట్లు ఉన్నాయి. టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి భార్య మారెడ్డి లతా రెడ్డి పోటీ చేస్తున్నారు. వైసీపీ నుంచి దివంగత జడ్పీటీసీ మహేశ్వరరెడ్డి తనయుడు హేమంత్ రెడ్డి బరిలో నిలిచారు. వైసీపీ అధినేత జగన్ కుటుంబానికి పులివెందుల కంచుకోట కావడంతో... ఈ స్థానాన్ని నిలుపుకునేందుకు వైసీపీ నేతలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మరోవైపు పలివెందులలో టీడీపీ కూడా విస్తృత ప్రచారం చేసింది. పులివెందుల జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో టీడీపీ నేతలు ఉన్నారు. ఇక, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక విషయానికి వస్తే... ఇక్కడ మొత్తం 24,606 ఓట్లు ఉన్నాయి. టీడీపీ నుంచి అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి, వైసీపీ నుంచి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి బరిలో నిలిచారు. ఈ స్థానంలో కూడా టీడీపీ, వైసీపీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహించాయి. ఇదిలా ఉంటే, పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఓట్ల లెక్కింపు ఆగస్టు 14వ తేదీన కడపలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీలో జరగనుంది. దీంతో యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేశారు.

# భారీ వర్షాలతో జాగ్రత్త

● ఎక్కువ నష్టం జరిగే ప్రాంతాలను ముందే గుర్తించండి
● ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయండి
● విపత్తు నిర్వహణ అధికార్లు, కలెక్టర్లతో మంత్రి అనిత సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో 4 రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు, విపత్తు నిర్వహణ శాఖ అధికారులతో మాట్లాడి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువ నష్టం జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రమాద హాట్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. తాజా పరిస్థితులపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను మంత్రి అనిత కోరారు. ఉత్తర కోస్తా ప్రాంతాల్లో ఉపరితల ద్రోణి కొనసాగుతోందని, మరో వైపు దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల మీదుగా, వాయువ్య, పశ్చిమ దిశగా ఈదురు గాలులు వీస్తున్న నేపథ్యంలో వీటి ప్రభావం వల్ల బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది బలపడి తీవ్ర అల్పపీడనంగా మారే అకాశాలు ఉన్నాయి. వీటి ప్రభావం వల్ల ఏపీలోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో హెూం మంత్రి అనిత జిల్లా కలెక్టర్లు, విపత్తుల నిర్వహణ శాఖ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి అనిత ఆదేశించారు. బుధవారం నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, దీని ప్రభావం వల్ల వచ్చే ఆరు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అంతేకాకుండా దీని వల్ల గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. మరో వైపు ఈ నెల 18 వచ్చే సోమవారం బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఆగస్టు నెలాఖరు వరకు ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తోంది. ఇదిలా ఉంటే ఆదివారం రాయలసీమ ప్రాంతాలైన శ్రీసత్యసాయి జిల్లాతో పాటు కడప, తిరుపతి, చిత్తూరు, నంద్యా, అన్నమయ్య వంటి జిల్లాల్లో వర్షాలు పడ్డాయి. అన్ని జిల్లాల్లో కంటే శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం వీరాపురంలో 98 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదనట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో అప్రమత్తత, ముందస్తు జాగ్రతలు తీసుకోవడం కోసం మంత్రి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# కార్మికుల భద్రత, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

● పరిశ్రమల్లో భద్రతకు పెద్దపీట ● కార్మికుల ఆరోగ్య భద్రతపై దృష్టి ● ఈఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీల భర్తీకి అనుమతి ● ప్యాక్టరీల్లో జీరో ప్రమాదాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారింపు ● రాష్ట్రంలో త్వరలో 7వైద్యశాలలు, 96 డిస్పెన్సరీలు ఏర్పాటు ● రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య భీమా సేవల మంత్రి వాసంశెట్టి సుభాష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కార్మికుల భద్రత, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కార్మికుల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య భీమా సేవల శాఖామాత్యులు . వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈఎస్ఐ వైద్యశాల ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన 2 అంబులెన్స్ లను మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఈఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. అలాగే వైద్యశాలల్లో వైద్య పరికరాల కొనుగోలుకు అనుమతులు వచ్చాయన్నారు. ప్యాక్టరీల్లో జీరో ప్రమాదాల నివారణకు కూటమి ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే గతేడాది కర్మాగారాల్లో ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, వాటి నివారణకు పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్మికుల ఆరోగ్య భద్రపై దృష్టి సారించామని వారికి అవసరమైన సేవలను 24 గంటలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సేవలను మరింత విస్తృత పరచడంలో భాగంగా ఎస్ బి ఐ సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన అంబులెన్స్ లను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. కొద్ద రోజుల క్రితం యూనియన్ బ్యాంక్ సహకారంతో రూ. 43 లక్షల విలువైన అంబులెన్స్ ను ఈఎస్ఐ వైద్యశాలకు అందించడం జరిగిందన్నారు. ఈ అంబులెన్స్ లో వెంటిలేటర్, ఈసీజీ తదితర రోగికి అత్యవసర స్థితిని నుంచి రక్షించడానికి అవసరమైన అన్ని పరికరాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. కార్మికుల కోసం వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా రాష్ట్రంలో వైద్యశాలలు, 96 డిస్పెన్సరీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.
ప్రమాదకరమైన రసాయన కర్మాగారాల్లో రికార్డుల మూల్యాంకనం చేయడానికి పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్ షిప్ లు కల్పించడానికి, ప్యాక్టరీల్లో భద్రకు సంబంధించి విశ్వవిద్యాలయాల నుంచి సాంకేతిక సహకారం తీసుకునేందుకు జెఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీతో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎంఓయూ చేసుకోవడం జరిగింది. ఈ నెల 4 న శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, జేఎన్టీయూ–అనంతపురం, ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ తో కూడా ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ వివరించారు. ఈ ఒప్పందాల్లో భాగంగా పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్నషిప్ కు అవకాశం కల్పిస్తామన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రమాదకర పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయా కర్మాగారాల కార్మికులకు అవగాహన కల్పించనున్నామన్నారు. ప్రమాదం జరిగితే రూట్ కాజ్ ఎనాలసిస్ ద్వారా విశ్లేషించి, భవిష్యత్తులో మరో సారి ప్రమాదం జరగకుండ తీసుకోవాల్సిన చర్యలను యూనివర్సిటీ బృందాలు సూచిస్తాయన్నారు. అనంతరం ఎస్ బి ఐ అందించిన రెండు అంబులెన్స్ లను మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్మిక శాఖ కార్యదర్శి శేషగిరిబాబు, డైరక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ మోహనరావు, జెఎన్టీయూ–కాకినాడ రిజిస్ట్రార్ ఆర్. శ్రీనివాసరావు, ఎస్ బి ఐ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సీతాక్షి సింగ్, ఈఎస్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# తెలుగు సినిమాలకు మళ్లీ నంది అవార్డులు..



అమరావతిః రాష్ట్రంలో తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రభుత్వ ప్రోత్సాహక చర్యలపై చర్చించేందుకు సినీ నిర్మాతలు, ఛాంబర్ ప్రతినిధులు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్తో కీలక సమావేశం అయ్యారు. తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు పి. భరత్ భూషణ్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో నిర్మాతలు నారాయణ, నాగవంశీ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సినిమా నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు, షూటింగ్లకు అనువైన వాతావరణం, పన్ను సడలింపులు, చిత్ర పరిశ్రమకు ప్రత్యేక పథకాల రూపకల్పన వంటి అంశాలపై ఈ సందర్భంగా విస్తృత చర్చ జరిగింది.గతంలో వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసాం. కానీ అందరం కలిసి కలిసిన సందర్భం లేదు. త్వరలో సమూహంగా కలసి, ఆంధ్రప్రదేశ్లో సినీ పరిశ్రమ అభివృద్ధి, ప్రోత్సాహక చర్యలపై విపులంగా చర్చిస్తాం" అని నిర్మాతలు %ఖా% నారాయణ, నాగవంశీ లు టీవీ9 తో తెలిపారు. హైదరాబాదులో జరుగుతున్న సినీ కార్మికుల సమ్మెకు ఈ సమావేశానికి ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. సినీ నిర్మాతలతో భేటీ అనంతరం మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ.. నంది అవార్డులను ఈ ఏడాది నుంచే మళ్లీ ప్రారంభించాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉంది.
అవార్డులు ఎలా ఇవ్వాలి, ఏ విధానంలో కొనసాగించాలి అన్న విషయంపై పలు ప్రతిపాదనలు వచ్చాయి. రెండు తెలుగు రాష్ట్రాలు కలిపి ఇవ్వాలా, లేక విడిగా ఇవ్వాలా అన్నదానిపై కూడా చర్చించాం. ఒక రాష్ట్రంలో ఉత్తమ చిత్రం, మరో రాష్ట్రంలో కాకపోతే ఏర్పడే పరిస్థితులు కూడా పరిశీలనలో ఉన్నాయి" అని వివరించారు.మంత్రి దుర్గేష్ చెప్పినట్లుగా, సెప్టెంబర్లోనే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల సమక్షంలో తెలుగు చిత్ర పరిశ్రమ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం జరగనున్న అవకాశముంది. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్లో చిత్ర పరిశ్రమ విస్తరణ, కొత్త స్టూడియోలు, ఫిల్మ్ సిటీ, షూటింగ్ స్పాట్ల అభివృద్ధి వంటి అంశాలు ప్రధాన అజెండాగా ఉండనున్నాయి.

# పార్కింగ్ నిబంధనలు సడలింపు

● వ్యాపార వృద్ధి, పెట్టుబడులు పెంచడంలో రాష్ట్రానికి ముందడుగు ● మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వ్యాపారం నిర్వహణ సౌలభ్యాన్ని విపరీతంగా మెరుగుపరచడం, రాష్ట్రవ్యాప్తంగా పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా, ప్రభుత్వం నేడు కీలక విధాన మార్పును ప్రకటించింది. దూరదృష్టి నాయకత్వంలో, పట్టణాభివృద్ధి మరియు మున్సిపల్ పరిపాలన శాఖ పారిశ్రామిక ప్రాంతాల కోసం పార్కింగ్ నిబంధనలను సవరించి ఆదేశాలు జారీ చేసింది. ఇది అనవసరమైన ఖర్చులను తగ్గించనున్నది.ఈ వ్యూహాత్మక చర్య, ముఖ్యంగా సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు ఎదుర్కొన్న ఉత్పత్తి అవరోధాలను తొలగించడం, కార్యకలాప వ్యయాలను తగ్గించడం లక్ష్యంగా ఉంది. ఈ నిబంధనలను దశలవారీగా సడలించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాల కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతోంది అని మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ తెలిపారు.

**పారిశ్రామిక విస్తరణకు కీలక సంస్కరణలు:**

**పారిశ్రామిక యూనిట్లకు పార్కింగ్ అవసరాలు సగం తగ్గింపు:** పారిశ్రామిక ప్రాంతాలలో తప్పనిసరి పార్కింగ్ శాతాన్ని 20% నుండి సమర్థవంతమైన 10%కు ప్రభుత్వం తగ్గిస్తోంది. ఇది తెలంగాణాలోని స్వతంత్ర పారిశ్రామిక యూనిట్ల నిబంధనలకు సరిపోతూ, రాష్ట్రాన్ని మరింత పోటీదారుగా మారుస్తుంది.

**పంపిణీ పార్కింగ్ సదుపాయాలు:** ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆమోదించిన పారిశ్రామిక లేఅవుట్లలో, సామూహిక పార్కింగ్ సదుపాయాలు కేంద్రీకృతంగా నిర్వహించబడతాయి. ఈ విధానం వల్ల ప్రతి యూనిట్ ప్రత్యేకంగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉండదు, దీని వల్ల ప్రధాన ఉత్పత్తి కార్యకలాపాల కోసం భూమి వినియోగం గరిష్టం అవుతుంది.

**సమగ్ర నియంత్రణ సవరణ:** పారిశ్రామిక స్థలాలలో భూస్థల నష్టాన్ని తగ్గించేందుకు పక్క/వెనుక తగ్గించడం, కనీస స్థల పరిమాణ నియమాలను తొలగించడం, ఎత్తు పరిమితులను సవరించడం లేదా తొలగించడం వంటి చర్యలు చేపడుతున్నారు. దీని ద్వారా సమర్థవంతమైన భూమి వినియోగం సాధ్యమవుతుంది.ఈ ప్రగతిశీల విధానం, పలు రాష్ట్రాలలో అమలవుతున్న పార్కింగ్ నిబంధనల అధ్యయనం మరియు డీటీసీపీ నిర్వహించిన అభివృద్ధి నియంత్రణ నిబంధనల సమగ్ర విశ్లేషణ ఫలితంగా రూపొందించబడింది. ఇది "రాజధాని పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం పథకం లక్ష్యాలకు అనుగుణంగా ఉందని తెలిపారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక వృద్ధికి అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సురేష్ కుమార్ తెలిపారు.



సూర్య
విజయవాడ
మంగళవారం
12 ఆగస్టు 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# టాలీవుడ్ వేతన వివాదం!

టాలీవుడ్ సినిమా పరిశ్రమ అనేది తెలుగువారి సాంస్కృతిక భావనను ప్రతిబింబించే ముఖ్యమైన రంగం. సినీ రంగంలో కృషి చేసే నటీనటులు, సాంకేతిక నిపుణులు, కార్మికులు, ఇతర వృత్తి నిపుణులు తమ ప్రతిభ, సమయాన్ని అంకితం చేస్తూ ఇక్కడ పనిచేస్తున్నారు. అయితే,ఇంతకుముందు వచ్చిన అనేక సమస్యలు, ముఖ్యంగా వేతనాలకు సంబంధించి, ఇప్పటివరకు సరైన పరిష్కారాన్ని పొందలేకపోయాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టాలీవుడ్ లో వేతన పెంపుదల కోసం సమ్మెలు,ఆందోళనలు కొనసాగుతున్నాయి.చిరంజీవి, ప్రభాస్, అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోలు ఒక్క సినిమాకు 80 నుండి 120 కోట్ల రూపాయల వరకూ ఫీజు తీసుకుంటారు. ప్రముఖ దర్శకులు ఒక్క ప్రాజెక్టుకు 25 నుంచి 40 కోట్ల రూపాయల వరకు వసూలు చేస్తారు. టాప్ హీరోయిన్లు ఒక్క ఐటెంసాంగ్ కోసం సుమారు ఒక కోట్ల రూపా యల వేతనం పొందుతారు. అయితే, ఇదే పరిశ్రమలో పని చేసే సినిమా కార్మికుల రోజువారీ వేతనం కేవలం రూ.1,250 నుండి రూ.3,500 వరకు మాత్రమే ఉంటోంది.

ఈ వేతన విరుద్ధతల నేపథ్యంలో టాలీవుడ్ కార్మిక సంఘం 30% వేతన పెంపును డిమాండ్ చేస్తోంది. అంటే, రోజుకు రూ.1,250 వేతనం పొందేవారు రూ.1,625 కి, రూ.2,500 వేతనం పొందేవారు రూ.3,250 కి, ఇంకా రూ.3,500 వేతనం పొందేవారు రూ.4,550కి పెంపును కోరుతున్నారు. "మనం కార్మికుల బాధలను గౌరవిస్తాం మరియు చర్చలకు సిద్ధంగా ఉన్నాం. కానీ అధికంగా వేతనాలు పెంచడంలో మితమైన, సరైన దిశలో ముందుకెళ్లా లని ఆశిస్తున్నాం. ఉదాహరణకు, ఒక ట్రాన్స్పోర్ట్ ఉద్యోగి నెలకు సుమారు లక్ష రూపాయలు సంపాదిస్తున్నాడు," అని నిర్మాత సురేష్ బాబు పేర్కొన్నారు. "పెద్ద నిర్మాతలకు ఈ పెంపు సాధ్యమై ఉంటుంది, కానీ చిన్న నిర్మాతలు ఆర్థికంగా ఇబ్బంది పడొచ్చు. మరీ ముఖ్యంగా, పని లేకుండా వేతనం పొందుతున్న రోజు గడుపుదల విషయంపై కూడా సక్రమ నియంత్రణ ఉండాలి," అని చెప్పారు. ఇప్పటి వరకు ఈ వేతన వివాదం న్యాయస్థానానికి చేరుకుంది. నిర్మాత టీ.జీ. విశ్వప్రసాద్ కార్మిక సంఘం అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ, ట్రెజరర్లకు కోర్టు నోటీసులు పంపారు. ఆయన ఫిల్మ్ షూటింగ్స్ ఆగడంతో రోజుకు 1.5 కోట్ల రూపాయల నష్టం కలిగిందని పేర్కొన్నారు. ఈ వివాదం విషయంలో నిర్మాతలు సడలింపు ఇచ్చారు. రోజుకు రూ.2,000 కంటే తక్కువ వేతనం పొందేవారికి మొదట 15% పెంపు, తరువాత రెండవ, మూడవ సంవత్సరాల్లో 2.5% పెంపు అందించనున్నట్లు ప్రతిపాదించారు. రోజుకు రూ.1,000 కంటే తక్కువ వేతనం పొందేవారికి మొదటి సంవత్సరంలో 20% పెంపు, తర్వాతి సంవత్స రాల్లో 5% పెంపు ఇవ్వాలని కూడా సూచించారు. కానీ కార్మిక సంఘం సభ్యు లు ఈ ప్రతిపాదనను తక్షణమే తిరస్కరించారు. కొందరు దీన్ని సంఘాన్ని విభజించేందుకు తీసుకువచ్చిన వ్యూహంగా అభిప్రాయపడ్డారు.

"సంఘ డిమాండ్లలో 80% అంశాలను నిర్మాతలు అంగీకరించారు. కొంతమంది సభ్యులు చిన్న వేతనం పొందేవారికి మాత్రమే పెంపు ఇచ్చేందుకు సూచన తీసుకువచ్చినందుకు విభజన కలగొట్టేలా భావిస్తున్నారు. కానీ చర్చలు సానుకూలంగా సాగుతున్నాయి. తక్కువ వేతనం పొందేవారు కష్టాల్లో ఉన్నారు, కొంతమంది ఉన్నత వేతనం పొందేవారు సుఖంగా ఉన్నారు. మరికొన్ని చర్చల తర్వాత మంచి పరిష్కారం వస్తుందని ఆశిస్తున్నాము" అని కార్మిక సంఘ సమన్వయ కమిటీ చైర్మన్ వీరశంకర్ చెప్పారు,నిర్మాతలు కూడా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. "సూపర్ స్టార్ల వేతనాలు కార్మికుల వేతనాలతో పోల్చడం సరికాదు. ఈ స్టార్లు ఎంతో కష్టపడి ఎదిగారు. %జజూ% వేతనం, ఆఫీస్ బాయ్ వేతనం ఒకేలా ఉండకూడదు. మన వేతనాలు చెన్నై, కేరళ కన్నా ఎక్కువ," అని బి.వి.ఎస్ ఎన్ ప్రసాద్ అన్నారు. తక్కువ వేతనం పొందేవారికి పెంపు అవసరం ఉన్నా, చాలామంది యూనియన్లు బాగానే వేతనాలు పొందుతున్నట్లు చెప్పారు.అంతేకాక, పరిశ్రమ ఓటిటి హక్కుల తగ్గుదల, హిందీ డబ్బింగ్ ఫీజులు తగ్గడం, థియేటర్ ప్రేక్షకుల సంఖ్య తగ్గడం వంటి ఆర్థిక ఇబ్బందులతో కూడుకున్న పరిస్థితుల్లో ఉన్నది. "ఇప్పుడే పరిశ్రమ ఆందోళనలో ఉండగా 30% పెంపును డిమాండ్ చేయడం ఈ వ్యవహారాన్ని మరింత పొడిగించింది," అన్నారు.ఇలా, టాలీవుడ్ పరిశ్రమలో వేతన వివాదం లో రెండు పక్షాల మధ్య చర్చలు, వాదనలు కొనసాగుతున్నాయి. వేతన పెంపు ఉద్యోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి అవసరం అయినప్పటికీ, పరిశ్రమ ఆర్థిక పరిస్థితులు, వివిధ సంక్లిష్ట అంశాలను పరిగణలోకి తీసుకుని సమన్వయ దృష్టితో సమస్యలకు పరిష్కారం కనుగొనడం అత్యవసరం.తెలుగు సినిమా పరిశ్రమలో జరుగుతున్న వేతన వివాదం ఒక సమగ్రమైన, ఆత్మవిశ్లేషణ అవసరమైన సమస్యగా మారింది. స్టార్ హీరోలు, ప్రముఖ దర్శకులు భారీ వేతనాలు పొందుతున్నప్పటికీ, వారి వెనుక పనిచేస్తున్న వేలాది కార్మికులు, సాంకేతిక నిపుణులు తగిన వేతనం లేకపోవడం పరిశ్రమ యొక్క సామాజిక బాధ్యతను ప్రశ్నించనివ్వదు. వేతన సమానత్వం అనేది కేవలం ఆర్థిక అంశం మాత్రమే కాదు, అది ఉద్యోగుల జీవన ప్రమాణాలు, వారి కుటుంబాల సుఖసంతోషాలకు ప్రత్యక్ష ప్రభావం కలిగిస్తుంది. అందుకే, ఈ సమస్యకు శాశ్వత, సమగ్ర పరిష్కారం కనుగొనడం అత్యంత అవసరం.

ఈ సమ్మె ద్వారా కార్మికులు తమ హక్కుల కోసం నిలబడటం, పరిశ్రమలో పని చేసే ప్రతి ఒక్కరి గౌరవాన్ని, వారి కష్టాన్ని గుర్తించే ప్రయత్నమే. కానీ, అదే సమయంలో పరిశ్రమ ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాలను, నిర్మాతల ఆర్థిక భారం, మార్కెట్ పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. వేతన పెంపును కచ్చితంగా ఇచ్చేటప్పటికీ, అది పరిశ్రమ స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని మితమైన, దశలవారీగా ఇవ్వడం మంచి పరిష్కార మార్గంగా మారవచ్చు.సినిమా పరిశ్రమ ఒక కుటుంబంలా ఉండాలి. అందులోని ప్రతి ఒక్కరికి తగిన గౌరవం, సౌకర్యాలు ఉండాలి. నిర్మాతలు, కార్మికులు, యూనియన్లు కలిసి సమస్యలను సాంకేతికంగా, తార్కికంగా చర్చించి, పరస్పర అవగాహనతో ముందుకు పోవాలి. వేతన వివాదం ఒక పునర్విమర్శకు దారితీయాలి, తద్వారా తెలుగు సినిమా పరిశ్రమ మరింత శక్తివంతమైన, సుస్థిరమైన రంగంగా ఎదగగలుగుతుంది. ప్రస్తుతం ఉన్న సమస్యలు తాత్కాలికం గానే ఉన్నా, వాటి పరిష్కారం లేకపోతే పరిశ్రమకు దీర్ఘకాలిక నష్టాలు తప్పవు. అందువల్ల, సమస్యలకు సమగ్ర దృష్టితో, పారదర్శకతతో, సమన్వయంతో ఎదుర్కొనే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది. ఉద్యోగుల ఆర్థిక సంక్షేమం పరిశ్రమ అభివృద్ధికి బలం కల్పిస్తుందని గుర్తించాలి.ఈ క్రమంలో, వేతన పెంపు మాత్రమే కాదు, ఉద్యోగ స్థిరత్వం, పనితీరు మెరుగుదల, వృత్తి అభివృద్ధికి అనుకూలమైన పరిస్థితులు సృష్టించడం కూడా అంతేకాకుండా అవసరం. ఉద్యోగులు తమ పని పట్ల సంతోషంతో, ఉత్సాహంతో ఉండగలిగితే పరిశ్రమ అభివృద్ధి నిశ్చితం.

ఈ విధంగా, అన్ని వర్గాల మధ్య పరస్పర గౌరవం, సహకారం, భరోసా ఉండాలి. సమస్యలకు ఒకరిని తప్ప మరొకరిని టార్గెట్ చేయకుండా, సంయమనం పాటిస్తూ, చర్చలతోనే దీర్ఘకాలిక, స్థిరమైన పరిష్కారం సాధించాలి. అప్పుడు మాత్రమే టాలీవుడ్ పరిశ్రమ ఆర్థిక, సాంస్కృతికంగా మరింత ఉన్నతస్థాయికి చేరుకోగలదు.ఈ సమస్య పరిష్కారమే పరిశ్రమలో పని చేసే ప్రతి ఒక్కరి సంక్షేమానికి, తెలుగు సినిమాకు, అప్పుడు దేశీయంగానూ ప్రపంచంగానూ గర్వించదగ్గ చలనశీల రంగంగా నిలబడటానికి మూలస్తంభం అవుతుంది. అందువల్ల, ఈ వేతన వివాదం ఒక సామాజిక, ఆర్థిక, మానవీయ బాధ్యతగా భావించి, అందరి సమన్వయంతో ముందుకు సాగాల్సిన దారిగా కాబోతోంది.

# అమెరికా దెబ్బకు భయపడేదే లేదు!

**■ ప్రపంచ వాణిజ్య రంగం మరోసారి కుదిపేస్తున్న ట్రంప్ ■ 2018 లోనే డబ్ల్యు టి ఓ లో కేసులు వేసి, ప్రతీకార టారిఫ్లను అమలు చేసిన భారత్ ■ ఇప్పుడు పరిస్థితి మరింత క్లిష్టమైనా, భారత్ వద్ద పెద్ద వ్యూహం ■ 45.7 బిలియన్ డాలర్లకు చేరిన భారత్ సరుకుల వాణిజ్య లోటు ■ బ్రిక్స్ బ్లాక్ను అమెరికా డాలర్ ఆధిపత్యానికి సవాలు**

తేజస్విని
హైదరాబాద్

ప్రపంచ వాణిజ్య రంగం మరోసారి కుదిపేసే సంఘటనకు వేదికైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, 2025 ఆగస్టు 27 నుంచి అమలులోకి రానున్న కొత్త టారిఫ్ విధానం ద్వారా భారతదేశంపై 25% అదనపు సుంకం, అలాగే రష్యా నుంచి వచ్చే చమురు దిగుమతులపై మరో 25% శిక్షాత్మక సుంకం విధించనున్నట్లు ప్రకటించారు.ఈ చర్య, వాస్తవానికి, "భారత్ను ఒత్తిడికి గురిచేసి, రష్యా-భారత్ శక్తి సంబం ధాలను బలహీనపరచడం"అనే లక్ష్యంతో వచ్చినదే.ఇది కొత్త విషయం కాదు. గతంలో కూడా భారత్, అమెరికా వంటి మహాశక్తులతో వాణిజ్య విభే దాల్లో నిలబడి, తన ప్రయోజనాలను కాపాడుకుంది. 2018లో ట్రంప్ పరిపాలన స్టీల్, అల్యూమినియం టారిఫ్లువిధించినప్పుడు, భారత్ డబ్ల్యు టి ఓ లో కేసులు వేసి, ప్రతీకార టారిఫ్లను అమలు చేసింది. ఇప్పుడు పరిస్థితి మరింత క్లిష్టమైనా, భారత్ వద్ద వ్యూహం ఉంది, స్నేహిత దేశా లు ఉన్నాయి, మరియు భయపడని ఆత్మవిశ్వాసం ఉంది.



భారతదేశం ప్రస్తుతం ప్రపంచ ఆర్థికరంగంలో ఒక శక్తివంతమైన స్థానా న్ని సంపాదిస్తోంది. ట్రంప్ ప్రభుత్వము ప్రకటించిన టారిఫ్, వాణిజ్య నిబంధనలు భారత్పై సవాళుగా వచ్చినప్పటికీ, మన దేశం వాటిని ఒక పెద్ద అవరోధంగా కాకుండా, అభివృద్ధికి నూతన అవకాశంగా మార్చుకోవడంలో నిష్ణాతులైందని చెప్పాలి. ఈ టారిఫ్లు ప్రధానంగా అమెరికా మార్కెట్లో మన ఎగుమతులపై ప్రభావం చూపిస్తున్నప్పటికీ, భారత్ తమ ఆర్థిక వ్యూహాలను మరింత విస్తరించి, వివిధ రంగాల్లో స్వయం ఆధారిత వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోంది.

**టారిఫ్లు విధించడానికి కారణాలు:**

2024లో యూఎస్కు భారత్తో ఉన్న సరుకుల వాణిజ్య లోటు 45.7 బిలియన్ డాలర్లకు చేరింది, ఇది 2023తో పోల్చితే 5.4% పెరిగింది. ట్రంప్ ప్రభుత్వం ఈ లోటును భర్తీ చేయడానికి తీసుకున్న ఒక చర్యగా ఈ సుంకాలను చూడొచ్చు. యూఎస్ భారత్ వ్యవసాయ సబ్సిడీలు, ఆహార భద్రత కోసం పెట్టిన నియంత్రణలను తమకు వాణిజ్య ప్రమాదంగా చూస్తోంది. భారత్ అయితే ఈ నియంత్రణలు దేశీయ ఆహార భద్రతకు అవసరమని, వాటిని కాపాడాలని వాదిస్తోంది.

బ్రిక్స్ బ్లాక్ను అమెరికా అమెరికా డాలర్ ఆధిపత్యానికి సవాలు చేసే సమూహంగా పరిగణిస్తోంది ట్రంప్ ప్రభుత్వం. భారత్ బ్రిక్స్ ద్వారా డాలర్ ఆధారిత వ్యాపార విధానాలకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నందున, ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందనే భయం అమెరికాకు ఉంది. యూఎస్ భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 131.84 బిలియన్ డాలర్లుగా ఉంది. రెండు దేశాలు 2030 నాటికి దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రస్తుతం బహుముఖ రంగాలపై బహుళ విభాగం వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుకుంటున్నారు. **భారత్ ఎందుకు భయపడదు ?**

**ఆర్థిక బలం :** భారతదేశం ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక శక్తులలో ఒకటిగా నిలిచింది. 2025 నాటికి భారత్ జీడీపీ పెరుగుదల రేటులో రెండో స్థానంలో ఉంది. ఇది కేవలం గణాంకాలుగానే కాదు, వాస్తవికంగా దేశవ్యాప్తంగా పారిశ్రామిక, వ్యవసాయ, సాంకేతిక రంగాల్లో ఆధునీకరణకు దారితీస్తోంది.భారత్ పంటల ఉత్పత్తిలో, ఎగుమతులలో గణనీయమైన పెరుగుదల సాధించింది. ప్రపంచ ఆహార భద్రతలో భారత్ కీలక పాత్ర వహిస్తోంది.'మేకిన్ ఇండియా ' కార్యక్రమం ద్వారా దేశీయ ఉత్పత్తి పెరిగి, విదేశీ పెట్టుబడులు పుంజుకొస్తున్నాయి. ఇది దేశాన్ని అంతర్జాతీయ సరఫరా చెయిన్ లో ముఖ్య కేంద్రంగా తీర్చిదిద్దు తుంది. ఎంఎస్ఎంఈల విస్తరణతో యువతకు, రైతులకు ఉద్యోగాలు లభిస్తూ, దేశ ఆర్థిక సామర్థ్యం పెరుగుతోంది.ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్స్, జెమ్స్, టెక్స్టైల్ వంటి రంగాల్లో ప్రపంచంలో కీలకంగా ఉంది.

**రష్యా, చైనా సహకారం:**

ఐతే కొందరు రష్యాతో సంబంధాలు కొన్ని విధాల అభ్యంతరాలు కలిగించినా, భారత్తో రష్యా బహుళ సంవత్సరాల చరిత్ర ఉంది. ఎనర్జీ, ఆయుధ రంగాల్లో అటుపెట్టడం లేదు. చైనా కూడా సరిహద్దుల్లో కొన్ని ఉద్రిక్తతలున్నప్పటికీ, ఎస్ సి ఓ , బ్రిక్స్ వంటి వేదికల్లో భారత్ కీలక సభ్యత్వం కలిగి ఉంది. ఈ అంతర్జాతీయ వేదికల్లో భారత్ ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థలను చర్చిస్తూ, గ్లోబల్ డాలర్ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయం అన్వేషిస్తోంది. ఇది అమెరికా వ్యూహాలకు సవాలుగా మారుతోంది.యుఎస్తో వాణిజ్య ఒప్పందాలపై కొనసాగుతున్న చర్చలు సానుకూల సూచనలు ఇస్తున్నాయి. తక్కువ సమయంలోనే తేలికపరచేందుకు భారత్ వర్క్ చేస్తోంది.



**దేశీయ రంగాలకు మద్దతు:**

భారతదేశం ప్రస్తుతం ఉన్న ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో తన ప్రజల సంక్షేమం, వ్యవసాయ వేత్తల హక్కులు, ఎం ఎస్ ఎం ఈ లు (మైక్రో, స్మాల్ & మీడియం ఎంటర్ప్రైజెస్) మద్దతు మీద ప్రత్యేక దృష్టి పెట్టి, యూఎస్ టారిఫ్లను భయపడకుండా ఎదుర్కొనే ధైర్యాన్ని ప్రదర్శిస్తోంది.భారతదేశంలో వ్యవసాయం కేవలం ఒక రంగమో కాదు, ఇది సంపూర్ణ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే కీలక అంశం. దేశ జనాభాలో సగానికి పైగా వారు వ్యవసాయ సంబంధ పనుల్లో నిమగ్నంగా ఉంటారు.భారత ప్రభుత్వం తన రైతులకు సరిపడా సబ్సిడీలు, పంటలకు మద్దతు ధరలు అందించడం ద్వారా వ్యవసాయం యొక్క అస్తిత్వాన్ని రక్షిస్తోంది.ఈ చర్యలు రైతులను ఆర్థిక సంక్షోభాల నుండి కాపాడుతున్నాయి.

దేశీయ మార్కెట్లను సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక కృషి జరుగుతోంది. రైతులు నేరుగా మార్కెట్కి చేరే అవకాశాలను పెంపొందిస్తున్నారు.దీనివల్ల మధ్యవర్తుల ఆధారిత వ్యాపారాలు తగ్గి, రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉంది.సేంద్రియ వ్యవసాయం, డ్రిప్ ఇర్రిగేషన్, డిజిటల్ వ్యవసాయ సేవల ద్వారా సమర్థత పెంచుతూ, పెట్టుబడి తగ్గిస్తూ, దిగుబడులు పెంచుతున్నారు.

ఎం ఎస్ ఎం ఈ ల ఉనికి భారత ఆర్థిక వ్యవస్థలో కీలకం. ఇవి ఉపాధి కల్పనలో, ఆవిష్కరణలో, మరియు ఆర్థిక శక్తి పెంపులో పెద్ద పాత్ర వహిస్తున్నాయి.కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు వీటికి కి పలు రుణ ప్యాకేజీలను అందిస్తూ, ఆర్థిక సాయం అందిస్తున్నాయి.ఈ విధానం దేశీయ పరిశ్రమల ప్రగతికి గట్టి మద్దతుగా నిలుస్తోంది.ఇవి దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో చేరడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. డిజిటల్ మార్కెటింగ్, ఈ-కామర్స్ ప్లాట్ఫారాలు ఎం ఎస్ ఎం ఈ లకి అంతర్జాతీయ మార్కెట్లలో పోటీగా నిలవడానికి సహాయపడుతున్నాయి. సాంకేతిక శిక్షణలు, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా వీటి సామర్థ్యాన్ని పెంచుతున్నారు.

> **భారత్ -అమెరికా వాణిజ్య సంబంధాలు:**
> భారత్ యూఎస్కు సుమారు 87 బిలియన్ డాలర్ల ఎగుమతులు చేస్తోంది. ఈ ఎగుమతుల్లో ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, వస్త్రాలు, ఆభరణాలు ముఖ్యంగా ఉన్నాయి. అయితే 2024లో యూఎస్తో ఉన్న వాణిజ్య లోటు భారీగా ఉందని దృష్టిలో పెట్టుకోవాలి.యూఎస్ భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 131.84 బిలియన్ డాలర్లుగా ఉంది. రెండు దేశాలు 2030 నాటికి దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రస్తుతం బహుముఖ రంగాలపై బహుళ విభాగం వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుకుంటున్నారు.

**ఉత్పత్తి శక్తి పెంపు :** టారిఫ్ల పెంపు వల్ల విదేశీ వస్తువుల దిగుమతులు తగ్గినా, దేశీయంగా ఉత్పత్తి పెంచడంలో భారత కంపెనీలు మరింత ధైర్యంగా ముందుకు వస్తున్నాయి. మనం ఇప్పటికీ ప్రపంచంలో అతిపెద్ద ఉత్పత్తిదారుల జాబితాలో ఉన్నాము. వ్యవసాయం, తయారీ రంగాలు, సాంకేతిక రంగాల్లో దేశీయ పరిశ్రమలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయి.

**కొత్త మార్కెట్ల అన్వేషణ :** భారత్ తన వాణిజ్య విధానాలను విస్తృతపరిచేందుకు కొత్త అంతర్జాతీయ భాగస్వామ్యాలను ఏర్పరుస్తోంది. ఆసియా, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, యూరోప్ వంటి ప్రాంతాలలో మన దేశం వాణిజ్య సంబంధాలను మెరుగుపరచడం ద్వారా అమెరికా మార్కెట్పై ఆధారాన్ని తగ్గిస్తోంది. ఈ విధంగా ప్రపంచ వ్యాప్తంగా విభిన్న మార్కెట్లలో భారత వస్తువుల వినియోగం పెరుగుతోంది. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ మరింత స్థిరత్వం మరియు ప్రబలత్వం సాధిస్తుంది. అలాగే, మన దేశంలోని ఉత్పత్తులు, సేవలు ఇతర దేశాలతో పోటీ పడే విధంగా మార్పులు వస్తున్నాయి.

**సాంకేతికతలో స్వావలంబన :** సాంకేతికత రంగంలో భారత యువత, పరిశ్రమలు, స్టార్టప్స్ అధునాతన ఆవిష్కరణలను తెచ్చి మన దేశం గ్లోబల్ టెక్నాలజీ హబ్గా మారేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి రంగాల్లో భారతీయ కంపెనీలు విశేష పురోగతులు సాధిస్తున్నాయి. ఇది మన ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, వ్యయాలను తగ్గించి, ప్రపంచ పోటీతత్వంలో కీలక పాత్ర పోషిస్తుంది. ట్రంప్ టారిఫ్ల ప్రభావంతో వచ్చే వ్యయం పెరుగుదల తగ్గడంలో ఇది సహాయపడుతోంది.

భారతదేశం ఈ టారిఫ్లతో వచ్చిన సవాళ్లను ఎదుర్కొనేందుకు వివిధ రంగాల్లో విస్తృతమైన మార్పులు చేసుకుంటోంది. ముఖ్యంగా తయారీ రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. విదేశీ మార్కెట్లపై అధిక ఆధారాన్ని తగ్గించి, దేశీయంగా తయారుచేసే వస్తువుల నాణ్యతను పెంచి, వాటిని ప్రపంచ స్థాయిలో అంగీకరించించే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. గణనీయమైన పెట్టుబడులు తగిన మౌలిక సదుపాయాలకు, నూతన సాంకేతికతలకు, పరిశ్రమల్లో ఆటోమేషన్ అమలుకు కేటాయిస్తున్నారు. ఇది ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, తక్కువ ఖర్చుతో అధిక నాణ్యత ఉత్పత్తులను తయారుచేయడంలో దోహదపడుతోంది.

ఇక, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. వీరు తమ ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్లకు తగిన విధంగా తీర్చిదిద్దుకోవడానికి సాంకేతిక శిక్షణలు, మార్కెటింగ్ సహాయాలు అందుకుంటున్నారు. ప్రభుత్వం వీటికి నేరుగా రుణసౌకర్యాలు, సబ్సిడీలు ఇవ్వడం ద్వారా వారిని బలోపేతం చేస్తోంది. ఇది వాణిజ్య విస్తరణకు దారి తీస్తోంది, అలాగే నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలకంగా మారుతోంది.

వ్యవసాయ రంగంలో కూడా ఆధునిక పద్ధతులు, సాంకేతికత ప్రవేశపెట్టి, రైతులకు తగిన రుణాలు, సబ్సిడీలు ఇవ్వడం ద్వారా ఉత్పాదకత పెంచుతున్నారు. దేశీయ పంటల మార్కెటింగ్ వ్యవస్థలను మెరుగుపరచడం, సమర్థవంతమైన నిల్వ, రవాణా వ్యవస్థలను ఏర్పాటుచేసే పనులు జరుగుతున్నాయి. ఈ చర్యల వలన రైతుల ఆదాయం పెరిగి, వారు వాణిజ్యంలో మరింత బలంగా నిలబడుతున్నారు.

అంతేకాకుండా, భారత ప్రభుత్వం విదేశీ మార్కెట్లలో భాగస్వామ్యాలను విస్తరించడానికి ప్రయత్నిస్తుంది. ఆసియా, ఆఫ్రికా, యూరోప్, లాటిన్ అమెరికా వంటి ప్రాంతాల దేశాలతో సన్నిహిత వాణిజ్య సంబంధాలు పెంపొందించడం ద్వారా భారత ఉత్పత్తులకు మరింత అవకాసాలు సృష్టిస్తోంది. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ భిన్న మార్కెట్లలో స్థిరంగా నిలబడుతుంది.సాంకేతిక రంగంలో యువత, పరిశ్రమలు ఆవిష్కరణలను తెచ్చి దేశాన్ని ఆధునిక, పటిష్టమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి ముందున్నాయి. ఆటో మేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా శాస్త్రం వంటి రంగాలలో భారత యువత ప్రపంచ మైదానంలో ప్రతిభ చూపిస్తోంది. ఈ పరిణావాలు భారత ఉత్పత్తుల ఖర్చులను తగ్గించడమే కాక, నాణ్యతను మెరుగుపరుస్తున్నాయి.

ఇలా సమగ్ర దృష్టితో భారతదేశం ట్రంప్ టారిఫ్లను ఒక సవాలుగా కాకుండా, అభివృద్ధికి తోడ్పడే అవకాశంగా మార్చుకుంటూ, తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలంగా, స్వతంత్రంగా తీర్చిదిద్దుకుంటోంది. భవిష్యత్తులో ఈ విధానాల వల్ల దేశం అంతర్జాతీయ ఆర్థిక వేదికపై మరింత గౌరవనీయమైన స్థానాన్ని సంపాదిస్తుందని ఆశించవచ్చు. దేశీయ పరిశ్రమలు, రైతులు, సాంకేతిక రంగం, యువత, ప్రభుత్వం ఒక జట్టుగా కలిసి ముందడుగు వేస్తుండటం భారతదేశ అభివృద్ధికి ఒక నిర్ధారణ. ఈ ధైర్యం, సమగ్రతతోనే భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ముందంజ వేసి, స్వాతంత్ర్యానికి మరింత పరాకాష్ట స్థాయిని తీసుకువస్తుంది. ఇలాంటి సంక్షమత, పట్టుదలతో మన దేశం అంతర్జాతీయంగా అభివృద్ధి మార్గంలో అగ్రస్థానంలో నిలుస్తుందని చెప్పవచ్చు.

# "ఘోష్" రిపోర్టుతో సర్కార్ 'గోస'

**■ రెండు షీల్డ్ కవర్లలో అందిన 650 పేజీల నివేదిక ■ ప్రాజెక్టులలో తీవ్రమైన లోపాలు ఉన్నాయన్న కమిషన్ ■ గతంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్దని నివేదిక ఇచ్చిన నిపుణుల కమిటీ ■ ఉద్దేశపూర్వకంగానే ఆ నివేదికను కేసీఆర్ తొక్కిపెట్టారన్న ప్రభుత్వం ■ కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్లు అప్పు ■ రిపోర్టులో పెద్దగా కనిపించని కేంద్ర సర్కారు స్పందన**

పట్ల. హరి ప్రసాద్
8790843009

కొద్దికాలం నుంచి హాట్ టాపిక్ గా నడుస్తున్న కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. రెండు షీల్డ్ కవర్లలో 650 పేజీల నివేదికను కాళేశ్వరం కమిషన్ ప్రభుత్వానికి సమర్పించింది. నివేదికలో కమిషన్ కీలక విషయాలను ప్రస్థావించింది. ప్రాజెక్ట్ వైఫల్యానికి నాటి సీఎం కేసీఆర్, హరీష్రావును బాధ్యులుగా పేర్కొంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో డిజైన్, ప్లానింగ్, ఎగ్జిక్యూషన్, ఆపరేషన్, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని కమిషన్ స్పష్టం చేసింది.జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రి ఉత్తమ్ క్యాబినెట్ మీటింగ్ లో నివేదిక సారాంశాన్ని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్దని నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చిందని.. కేసీఆర్ ఉద్దేశపూర్వకంగానే ఆ నివేదికను తొక్కి పెట్టారని ఘోష్ రిపోర్ట్ తేల్చి చెప్పినట్టు మంత్రి ఉత్తమ్ వివరించారు.

జస్టిస్ ఘోష్ కమిషన్ రిపోర్టులో కీలమైన అంశాలతో 25 పేజీలను ప్రజల ముందు పెట్టింది ప్రభుత్వం. రాజకీయాలతో సంబంధం లేకుండా పీసీ ఘోష్ కమిషన్ వేశామని చెప్పింది. ఘోస్ట్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ పై తాము ఒక కమిటీ వేసినట్లు స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో లోపాలున్నాయని ఎన్డిఎస్ ఏ కూడా చెప్పిందని స్పష్టం చేసినట్లు తెలిపారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో నీళ్లు నింపితే కూలిపోతాయని నేషనల్ డ్యాం అథారిటీ రిపోర్ట్ ఇస్తే కెసిఆర్ పట్టించుకోలేదని వాదన. కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్లు అప్పు తెచ్చిందని తెలిపారు. అందులోనూ ఒక తవకలు చేసినట్లు స్పష్టం చేసింద్రు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాల్సిన ప్రాజెక్టును %ఎతీం% స్థలాన్ని మార్చిందని నిర్ధారించింద్రు. 2016లో కాళేశ్వరం అగ్రిమెంట్.. 2019లో పనులు ప్రారంభమయ్యాయి. 2023 అక్టోబర్లో మేడిగడ్డ కుంగిపోయింది.

కమిషన్ రిపోర్ట్ లో మాత్రం గత సీఎం కేసీఆర్ మంత్రి హరీష్ రావులు కలిసి చేసిన ఘనకార్యమే మేడిగడ్డ బ్యారేజీ కుంగిబాటకు కారణమని నొక్కి చెప్పింది. తుమ్మిడిహట్టి, మేడిగడ్డకు మార్చడం వెనక నిజాయితీ లేదనీ.. తుమ్మిడిహట్టిలో 205 టీఎంసీల నీటి లభ్యత ఉన్నట్లు హైడ్రాలజీ క్లియరెన్స్ ను కేంద్ర నీటి శాఖ మంత్రి ఉమాభారతి లేఖ రాశారు. సిడబ్ల్యూ సి ఇదే చెప్పింది. దీన్ని కూడా కెసిఆర్ పక్కన పెట్టేసినట్లు కమిషన్ స్పష్టం చేసింది. నీళ్లు లేవని సాకుతోనే ప్రాజెక్టును మార్చారని తెలి పారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారని కమిషన్ రిపోర్ట్ ఇచ్చింది.ఇప్పటివరకు విచారణ పేరుతో సాగిన కమిషన్ రిపోర్టు విమర్శలకు దగ్గరగానే ఉన్నాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతున్నాయి. ఓ పక్క స్థానిక ఎన్నికలు.. మరోపక్క బీసీ రిజర్వేషన్లు దృష్టిని మళ్లించేందుకు కమిషన్ రిపోర్ట్ ని తీసుకొస్తున్నట్లు కనబడుతోంది. లాస్ట్ మూమెంట్లో కేసీఆర్ రంగంలోకి దిగితే..ఆయన వ్యూహాలు అమలయ్యే ఛాన్స్ ఉం టుందని.. అలా వస్తే కెసిఆర్ కు ప్రస్తుతం ఉన్న ఇమేజ్ కంటే మరి కొంచెం ఎక్కువ పెరుగుతుందనే భావన ప్రభుత్వంలో కనిపిస్తోంది. అందుకే కేసీఆర్ ను ప్రజల్లోకి తీసుకొస్తే ఉన్న ప్రాధాన్యతను ఎంతో కొంత తగ్గించే ప్రయత్నం చేయగలుగుతామని ప్రభుత్వం ఆశ పడుతు న్నట్లుగా కనబడుతోంది. రిపోర్ట్ను అసెంబ్లీలో పెడుతామని సీఎం రేవం త్ ప్రకటన చేసింద్రు. అయితే కాళేశ్వరం విచారణ మొత్తం మాజీ సీఎం కేసీఆర్ చుట్టూనే తిరిగింది. కమిషన్ రిపోర్టు కూడా కేసీఆర్ను వేలెత్తి చూపేలా ఉంది. అసెంబ్లీలో రిపోర్టును పెడితే.. కెసిఆర్ తప్ప కుండా సభకు రావాల్సిందే.కాళేశ్వరంపై కేసీఆర్ ప్రజలకు సమాధా నం చెప్పాలన్న డిమాండు ప్రభుత్వం తరపున బలంగా ఉంది.

మరో పక్క రిపోర్టుపై మాజీ మంత్రి హరీష్ రావు బిఆర్ఎస్ వెర్షన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసింద్రు. కాళేశ్వరం సృష్టికర్త రూపకర్త కెసిఆర్ ఏ అని స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్ సర్కార్ దాన్ని ఆయుధంగా మలుచుకోవాలని చూస్తోంది. నివేదిక అంతా కాంగ్రెస్ అనుకూలమే, కాంగ్రెస్ కుట్ర రూపమే రిపోర్ట్ అని విమర్శించిన్రు. కెసిఆర్ టార్గెట్ చేయడం కోసమే రిపోర్టు తయారు చేసినట్లు కనబడుతోందని మండిపడ్డారు. రాజకీయ దురుద్దేశంతో చేసిన కమిటీల రిపోర్టులు కోర్టుల్లో నిలబడ లేదు. రిపోర్టును అసెంబ్లీలో పెడితే గట్టిగా సమాధానం చెబుతామని హరీష్ రావు స్పష్టం చేసింద్రు. కాళేశ్వరం విషయంలో కేసీఆర్ ఒక్కరే కాదు.. అప్పటి కేంద్రం కూడా జోక్యాన్ని జోడించాలని అన్నారు. కాళేశ్వరం రహస్యాలన్నీ డిపిఆర్ లో ఉన్నట్లు చెప్పింద్రు. కేంద్రమంత్రి ఉమా భారతి రాసిన లేఖలో కూడా నీటి లభ్యతపై విషయాన్ని దాసిపెట్టింద్రని చెప్పారు. నీతి లభ్యత కోసమే మేడిగడ్డకు మార్చినట్లు స్పష్టం చేసింద్రు. దీనికి ఏ ఇంజనీరింగ్ కమిటీ వ్యతిరేకించలేదు.. అసెంబ్లీ ఆమోదం కూడా పొందినట్లు తెలిపారు. అయితే హరీష్ రావుకు కౌంటర్ గా మంత్రి ఉత్తమ్ కుమార్ దీటుగా సమాధానం ఇచ్చింద్రు. బి.ఆర్.ఎస్ కు న్యాయం, న్యాయస్థానాల పైన నమ్మకం లేదు. జ్యుడీషియల్ రిపోర్టును తప్పు పట్టడం సరికాదన్నారు. జస్టిస్ ఘోష్ రిపోర్టును విమర్శించే దుర్మార్గులు అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం అవినీతి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు తప్పితే.. ప్రాధేయపడే అభిప్రాయం లేదని చెప్పారు. అందుకే ప్రజలు వాళ్లకు తగిన బుద్ధి చెప్పినట్లు గుర్తు చేసింద్రు.

ఇగ కమిషన్ రిపోర్ట్ ఒకవైపే ఉన్నట్లు కనబడుతోంది. ఇది కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాకుండా కాంగ్రెస్ కమిషన్ రిపోర్టులా ఉందంటూ రాజకీయ విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. రిపోర్టర్ అంతా కాంగ్రెస్ వైపే నిలబడినట్లుగా ఇచ్చినట్లు ఉంది. కెసిఆర్ ను పక్కనపెడితే.. కేంద్రం నుంచి వచ్చే స్పందనను రిపోర్టులో పెద్దగా చూపించలేదు. రిపోర్టును కోర్టుకెక్కిస్తే నిలబడుతుందా లేదా అనే ఉత్కంఠ ఉంది. కమిషన్ వెనుక కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలు పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాలేశ్వరం కోలడం పక్కన పెడితే కట్టిన వారే బాధ్యులు అంటూ వ్యాకకంతంతో చెబుతున్న కాంగ్రెస్... మళ్లీ ఆ కాలేశ్వరానికి పరిష్కారం కావాలంటే కెసిఆర్ అధికారంలోకి రావాలేమో అన్న అంశాన్ని ప్రజల్లో మెలిగేలా చేస్తున్నారు. కుంగిపోవడం, బాధ్యులను పక్కన పెడితే పరిష్కారం, మంచి పని ఎవరు చేసినా ప్రాధాన్యతే ఉంటుంది. ప్రజల్లో స్పెషల్ గా కనబడనవసరం లేదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## శ్రీజి షిప్పింగ్ గ్లోబల్ ఐపీఓ 19న ప్రారంభమవుతుంది

శ్రీజి షిప్పింగ్ గ్లోబల్ లిమిటెడ్ సంస్థ తన మొదటి పబ్లిక్ ఇష్యూను 2025 ఆగస్టు 19న ప్రారంభించనుంది మరియు 21వ తేదీన ముగుస్తుంది. ఒక్కో షేరు విలువ ₹10గా ఉండగా, ధర పరిధి ₹240 నుండి ₹252గా నిర్ణయించబడింది. కనీసం 58 ఈక్విటీ షేర్లకు బిడ్డింగ్ చేసుకోవచ్చు మరియు ఆ తరువాత 58 షేర్ల గుణితంలో బిడ్లు వేయవచ్చు. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ 18 ఆగస్టు వరకు జరగనుంది. ఈ ఐపీఓలో మొత్తం 1,62,98,000 తాజా ఈక్విటీ షేర్లు ఉంటాయి. దీనివల్ల సముద్ర నౌకలు కొనుగోలు, అప్పుల చెల్లింపు మరియు సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం నిధులు సమీకరించనున్నారు. శ్రీజి సంస్థ భారతదేశం మరియు శ్రీలంకలోని అనేక పోర్టులకు ఎండ్-టు-ఎండ్ లాజిస్టిక్స్ మరియు షిప్పింగ్ సేవలు అందిస్తుంది. ప్రస్తుతం సంస్థకు 80కి పైగా నౌకలు మరియు 370కి పైగా ఎర్త్‌మూవింగ్ సామాగ్రి ఉంది.

ఆర్థిక సంవత్సరం 2025లో సంస్థ రూ.607.61 కోట్ల ఆదాయం, రూ.200.68 కోట్ల ఈబీటీడా మరియు రూ.141.23 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.

ప్రధానంగా వెస్ట్ కోస్ట్ ప్రాంతంలో ఉన్న పోర్టులు మరియు జెట్టీలలో సేవలందించే ఈ సంస్థ, ఆయిల్ %c% గ్యాస్, ఎనర్జీ, ఎఫ్ఎంసీజీ, కోల్ మరియు మెటల్స్ రంగాలకు సేవలు అందిస్తోంది. సంస్థ ఇప్పటి వరకు కాండ్లా, నవలాఖీ, భవనగర్, శ్రీలంకలోని పుట్లాలం పోర్టు వంటి 20కి పైగా పోర్టులకు సేవలు అందించింది.

ఈ ఇష్యూ బుక్ బిల్డింగ్ ప్రక్రియ ద్వారా జరుగుతుంది. బిడ్డింగ్ ప్రక్రియలో క్యూఐబీ, నాన్-ఇన్‌స్టిట్యూషనల్, మరియు రిటైల్ ఇన్వెస్టర్లకు వాటా కేటాయించబడుతుంది. బిడ్డర్లు తప్పనిసరిగా ఏఎస్‌బీఏ విధానాన్ని ఉపయోగించి తమ ఖాతాల్లో డబ్బును బ్లాక్ చేయాలి. బీఈలైన్ మరియు ఎలారా క్యాపిటల్ సంస్థలు ప్రధాన లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఈ ఐపీఓని ఎన్ఎస్ఈ మరియు బిఎస్ఇ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో లిస్టింగ్ చేయాలని యోజిస్తున్నారు.



## భారత్‌లో 100 నగరాల్లో స్టీల్జ్ ఉత్సవం ప్రారంభం



భారతదేశంలో భౌతిక భద్రతా పరిష్కారాల్లో ప్రముఖ సంస్థ అయిన గన్నెబో వారి బ్రాండ్ స్టీల్జ్ ద్వారా "స్టీల్జ్ ఉత్సవం" పేరుతో కొత్త ప్రచార కార్యక్రమాన్ని ఆగస్టు 1 నుండి 14 వరకు ప్రారంభించింది. ఈ కార్యక్రమం 100కు పైగా నగరాల్లో నిర్వహించబడుతుండగా, బిఐఎస్ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులపై అవగాహన పెంచడమే ప్రధాన లక్ష్యం.

ఈ ప్రచారంలో భాగంగా, బిఐఎస్ సర్టిఫికేషన్ పొందిన భద్రతా ఉత్పత్తులు సేఫ్‌లు, వాల్టు, స్ట్రాంగ్ రూమ్ డోర్లు వాడాల్సిన అవసరాన్ని జువెల్లర్లు అర్థం చేసుకునేలా మార్గదర్శనం చేస్తోంది. జువెల్లరీ వ్యాపారాల్లో భద్రతను పెంపొందించేందుకు సరైన భద్రతా పరికరాలను ఎంచుకునే అంశంపై నిపుణుల చర్చలు, డెమో ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి.

విజయవాడలో ఈ కార్యక్రమం నిర్వహించబడగా, చానల్ పార్ట్నర్ మద్దతుతో జరిగిన ఈ ఈవెంట్లో బ్రాండ్ ప్రదర్శనలు, ఉత్పత్తుల వాహనాల ద్వారా ప్రదర్శనలు, మరియు ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఇది వ్యాపారవేత్తలలో భాగస్వామ్యాన్ని పెంపొందించడమే కాకుండా, బ్రాండ్ గుర్తింపులో నమ్మకాన్ని పెంచే దిశలో ముఖ్యపాత్ర పోషించింది.

ఈ సందర్భంగా గన్నెబో ఇండియా మార్కెటింగ్ %c% ఉత్పత్తుల విభాగాధిపతి అనిర్బన్ ముఖుతి మాట్లాడుతూ, "భారతదేశ వ్యాప్తంగా జువెల్లర్లను చేరుకోడం మరియు బిఐఎస్ ప్రమాణాలపై అవగాహన పెంచడమే మా లక్ష్యం. భౌతిక భద్రతా పరిశ్రమలో ఇంత విస్తృతంగా జరిగిన ప్రత్యక్ష ప్రచార కార్యక్రమం ఇదే మొదటిసారి" అని అన్నారు.

తదుపరి రోజుల్లో స్టీల్జ్ ఉత్సవం మరిన్ని ముఖ్య పట్టణాలకు చేరుకుంటూ, బిఐఎస్ ప్రమాణాలతో కూడిన భద్రతా పరిష్కారాలను దేశవ్యాప్తంగా వ్యాపార సముదాయాలకు చేరవేసే దిశగా ముందుకు సాగుతుంది.

## జయమ్ము నిశ్చయమ్మురా విత్ జగపతి గ్రాండ్ లాంచ్



హైదరాబాద్ :నిరంతరం తెలుగు ప్రేక్షకులను వినోదం పంచే తెలుగు సగర్వంగా సమర్పిస్తున్న సెలబ్రిటీ టాక్ షో జయమ్ము నిశ్చయమ్మురా విత్ జగపతి. మొట్టమొదటిసారిగా నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ కార్యక్రమం ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ సమర్పణలో స్వప్న దత్, ప్రియాంక దత్ నేతృత్వంలో రూపొందుతోంది.వారం వారం సినీ ప్రముఖుల గెస్ట్‌గా హాజరయ్యే ఈ కార్యక్రమం ఎన్నో జ్ఞాపకాలు, భావోద్వేగాల సమాహారంగా నిలువనుంది. టాలీవుడ్ కింగ్ నాగార్జున మొదటి గెస్ట్‌గా జయమ్ము నిశ్చయమ్మురా విత్ జగపతి, జీ తెలుగులో! ఆగస్టు 17 ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రారంభం, కానుంది.

బుల్లితెరపై మొదటిసారిగా నటుడుజగపతి బాబు జయమ్ము నిశ్చయమ్మురా విత్ జగపతి కార్యక్రమంతో వ్యాఖ్యాతగా మారి తనదైన స్టైల్, కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులకు వినోదం పంచనున్నారు. తెలుగు సినిమాల్లో మూడు దశాబ్దాలకు పైగా తన నటనా ప్రతిభతో ఆకట్టుకుంటున్న జగపతి బాబు జీ తెలుగు వేదికగా బుల్లితెర ప్రేక్షకులనూ అలరించేందుకు వచ్చేస్తున్నారు. జయమ్ము నిశ్చయమ్మురా విత్ జగపతి కేవలం ఒక టాక్ షో మాత్రమే కాదు, తమ నటనతో తెరపై ప్రేక్షకులకు వినోదం పంచే సినీ ప్రముఖుల జీవితాల్లోని ఒడిదొడుకులు, ఆనందాలు, కష్టసుఖాలు, జ్ఞాపకాలను పంచుకునే స్ఫూర్తిదాయకమైన వేదిక. కానుంది.

## హైదరాబాద్‌లో జెడ్ ఎస్ కొత్త కార్యాలయం



గ్లోబల్ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్, టెక్నాలజీ సంస్థ జెడ్ ఎస్ హైదరాబాద్‌లో తన నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్టు ప్రకటించింది. ఇది సుమారు 50,000 చ.అడుగుల విస్తీర్ణంలోని సదుపాయాలతో 550-600 మందికి వసతి కల్పిస్తుంది. ఇది వినియోగదారులకు ఎక్కువ సామర్థ్యాన్ని, ఎండ్-టు-ఎండ్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఆఫర్లను అందించేందుకు, తన నిబద్ధతలో భాగంగా విస్తృత వ్యూహంలో జెడ్ ఎస్ ప్రారంభించింది.

"గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ లు జోరీ కేంద్రాల నుంచి ఆవిష్కరణ, సాంకేతిక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. తాజాగా జెడ్ ఎస్ ఈ పరిణామ వ్యాప్తంగా మార్కుకు మద్దతు ఇవ్వడానికి సన్నిహితంలో ఉందని జెడ్ ఎస్ లో ప్రాంతీయ, ప్రధాన మేనేజింగ్ అధికారి మోహిత్ సూద్ తెలిపారు. దీర్ఘకాలిక, సంస్థల వ్యాప్తంగా ప్రభావం కోసం దృఢమైన పునాది, వృద్ధి చేసిన కార్యకలాపాలు, భవిష్యత్తుకు అవసరమైన నిరూపిత సామర్థ్యాలను నెలకొల్పేందుకు మేము గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ లతో భాగస్వామ్యం కలిగి ఉన్నాము. కొత్త కార్యాలయం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ వినియోగదారులకు జెడ్ ఎస్ ప్రత్యేక విలువ, ఆవిష్కరణ, ఎండ్-టు-ఎండ్ సేవా సమర్థతలను అందిస్తుంది. ఈ అంశాలన్నీ హైదరాబాద్‌లో మా ఉనికిని ఒక ఏదాది లోపే, మా వ్యూహాత్మక ప్రణాళికకు బాటలు వేయనున్నాయి. ఈ ప్రయత్నం బలమైన, దీర్ఘకాలిక క్లయింట్ భాగస్వామ్యాలను నిర్మించడం, స్థానిక ప్రతిభను ఉపయోగించడం, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ పర్యావరణ వ్యవస్థకు దోహదపడటంలో మా వృద్ధిని, నిబద్ధతను నొక్కి చెబుతుంది" అని వివరించారు.

## కోటక్ బ్యాంక్, జ్యోతి సిఎన్‌సి మధ్య కొత్త ఒప్పందం

kotak
Kotak Mahindra Bank

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, భారతదేశంలోని ప్రముఖ సిఎన్‌సి యంత్రాల తయారీదారైన జ్యోతి సిఎన్‌సితో కలిసి, యంత్రాల తయారీ రంగంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) ప్రత్యేకంగా అనుకూలీకరించిన పరికరాల రుణ పరిష్కారాలను అందించేందుకు ఒక వ్యూహాత్మక ఒప్పందాన్ని ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా రూ.3 కోట్ల వరకు పరికర రుణాలు డిజిటల్ రూపంలో వేగంగా అందుబాటులోకి వస్తాయి.

ఈ ఏర్పాటుతో, ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా ఎంఎస్ఎంఈలు ఆధునిక సిఎన్‌సి యంత్రాల్లో పెట్టుబడి పెట్టేందుకు మరింత సులభంగా నిధులు పొందగలుగుతారు. పెద్ద ఆటోమొబైల్ తయారీదారులకు సరఫరా చేసే ఓఈఎమ్ సంస్థలతో పాటు, చిన్న స్థాయిలో యంత్రాలతో పని చేసే జాబ్ వర్క్షర్లకు కూడా ఇది మద్దతుగా ఉంటుంది. వ్యాపార వృద్ధికి ఇది ఒక కీలక అడుగుగా నిలుస్తుందని కోటక్ బ్యాంక్ అధికారి రోహిత్ భాసిన్ పేర్కొన్నారు.

ఈ సహకారంతో, భారతదేశంలోని ఖచ్చితమైన తయారీ రంగం మరింత బలోపేతం అవుతుంది. జ్యోతి సిఎన్‌సి వ్యవస్థాపకులు మరియు చైర్మన్ పరాక్రమ్‌సింగ్ జడేజా ఈ ఒప్పందంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇది ఖాతాదారుల వ్యాపార అభివృద్ధికి, దేశ యంత్ర తయారీ రంగ అభివృద్ధికి సహాయపడుతుందని అన్నారు. ఎంఎస్ఎంఈలకు మద్దతుగా కోటక్ బ్యాంక్ తీసుకుంటున్న వ్యూహాత్మక దిశలో ఇది మరో ముందడుగుగా నిలుస్తుంది.

## భారీ లాభాల్లో సూచీలు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంకులు, ఆటో, రియల్టీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఎస్‌బీఐ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 750కి పైగా పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 200 పాయింట్ల లాభంతో మళ్లీ 24,550 ఎగువన ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 79,885.36 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,857.79) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో స్వల్ప లాభాల్లో కదలాడిన సూచీ.. క్రమంగా భారీ లాభాల్లోకి వెళ్లింది. ఇంట్రాడేలో 80,636.05 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ చివరికి 746.29 పాయింట్ల లాభంతో 80,604.08 వద్ద ముగిసింది. నిఫ్టీ 221.75 పాయింట్ల లాభంతో 24,585.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.66గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో టీతీఎల్, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లు లాభాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, ఎటర్నల్, ట్రెంట్, ఎస్‌బీఐ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,362.26 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## అమెజాన్ రూ.37 కోట్ల నీటి పునరుద్ధరణ దిశగా ముందడుగు



అమెజాన్ భారతదేశవ్యాప్తంగా నీటి పునరుద్ధరణ ప్రాజెక్టుల్లో రూ.37 కోట్లకుపైగా పెట్టుబడి పెట్టింది. దీని ద్వారా ప్రతి సంవత్సరం 3 బిలియన్ లీటర్ల నీటిని తిరిగి భర్తీ చేసే అవకాశముంది. ఈ ప్రాజెక్టులు బెంగళూరు, హైదరాబాద్, న్యూఢిల్లీ, ముంబైలలో విస్తరించి ఉండి, నీటి కొరతను ఎదుర్కొంటున్న కమ్యూనిటీలకు గుణనీయమైన మద్దతు ఇవ్వనుంది. ఈ ప్రాజెక్ట్ వర్షపు నీటి సేకరణ, భూగర్భజలాల పునరుజ్జీవనం, డ్రైనేజీ మెరుగుదలపై దృష్టి సారించింది. 2027 నాటికి ఉపయోగించిన నీటి కంటే ఎక్కువ నీటిని సమాజానికి తిరిగి ఇవ్వాలన్నది కంపెనీ లక్ష్యంగా ఉంది.

మహారాష్ట్రలో వైతర్ణ బేసిన్‌లో కొత్తగా ప్రారంభించిన రూ.10 కోట్ల ప్రాజెక్ట్ ఏటా 1.3 బిలియన్ లీటర్ల నీటిని భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది 1,500 హెక్టార్ల విస్తీర్ణంలో జరుగుతూ, 700 వ్యవసాయ కుటుంబాలకు హైదరాబాద్, బెంగళూరు, న్యూఢిల్లీ, ముంబైలలోని ఇతర ప్రాజెక్టులు కలిసి మరో 2 బిలియన్ లీటర్లకు పైగా నీటిని భర్తీ చేస్తాయని అంచనా. డీసిల్టింగ్, బండ్ మరమ్మతులు, పెర్కోలేషన్ పిట్‌లు వంటి పద్ధతులు వాడుతూ ఈ ప్రాజెక్టులు నగరాల నీటి భద్రతతో పాటు గ్రామీణ వ్యవసాయ స్థిరత్వానికి కూడా తోడ్పడుతున్నాయి.

వాటర్ఎయిడ్, వాటర్.ఆర్గ్, సెర్ఫ్ వంటి సంస్థల భాగస్వామ్యంతో ఎడ్యుకేషన్ కూడా దేశవ్యాప్తంగా నీటి ప్రాజెక్టులను అమలు చేస్తోంది. ఇవి గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు మెరుగైన నీటి లభ్యతను అందించడంతో పాటు, నగరాల మధ్యతరగతి మరియు పేద కుటుంబాలకు శుద్ధి చేసిన నీటిని అందుబాటులోకి తెస్తున్నాయి.

ఈ కార్యక్రమాల వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కూడా లభిస్తున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్ర ప్రాజెక్ట్, వ్యవసాయ ఆదాయాన్ని 80% పెంచే సామర్థ్యం కలిగి ఉంది. అమెజాన్ యొక్క "ది క్లైమెట్ ప్లెడ్జ్"లో భాగంగా, ఈ నీటి ప్రాజెక్టులు నికర-సున్నా కార్బన్ లక్ష్యానికి కూడా దోహదపడతాయి.

## హైదరాబాద్ కంపెనీకి గోల్డ్ స్టాండర్డ్ కార్బన్ క్రెడిట్ల ఘనత

SOW & REAP
AGRO PVT LTD

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న క్లైమేట్-టెక్ స్టార్టప్ సో అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ భారీ ఘనత సాధించింది. తెలంగాణలో నిర్వహించిన వరి సాగుపై ఆధారితంగా, సంస్థకు గోల్డ్ స్టాండర్డ్ సంస్థ ద్వారా మొదటిసారి భారతదేశంలో కార్బన్ క్రెడిట్లు మంజూరు అయ్యాయి. వారి ఎవర్ ప్రాజెక్టు ద్వారా సంస్థ 37,405 కార్బన్ క్రెడిట్లు సంపాదించింది. ఈ ప్రాజెక్టు కోఫర్ క్లైమేట్ తో భాగస్వామ్యంగా, పర్యావరణ హితమైన 'ఎడపెడ నీటి సరఫరా' విధానాన్ని ఉపయోగించింది.

సంస్థ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ శ్రీ సూరజ్ తేజ ఈ ప్రాజెక్టు విజయాన్ని రైతులు, భాగస్వాములు, మరియు తెలంగాణ వ్యవసాయశాఖ సహకారానికి ఫలితంగా పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, "నూతన వ్యవసాయ సాంకేతికత, బ్లాక్‌చైన్ ఆధారిత డీఎంఆర్వీ వ్యవస్థ ద్వారా మేము రైతులకు కొత్త ఆదాయ మార్గాలను కల్పిస్తున్నాం" అని తెలిపారు.

గత మూడేళ్లలో ఈ సంస్థ జగిత్యాల, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వనపర్తి జిల్లాల్లో 35,000 మంది రైతులతో కలిసి సుమారు లక్ష ఎకరాల్లో వరి సాగు చేసింది. ఈ విధానం ద్వారా నీటి వినియోగం తగ్గింది, ఎరువుల వినియోగం తగ్గి దిగుబడులు పెరిగాయి. ఫలితంగా, కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గాయి.

సంస్థ భవిష్యత్తులో రెండు సంవత్సరాల్లో ఒక మిలియన్‌కు పైగా కార్బన్ క్రెడిట్లు పొందాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు విజయానికి కేంద్ర బిందువుగా నిలిచిన డీఎంఆర్వీ (డిజిటల్ మేజర్‌మెంట్, రిపోర్టింగ్ అండ్ వెరిఫికేషన్) సాంకేతికత, బ్లాక్‌చైన్ ఆధారంగా పూర్తిస్థాయి పారదర్శకతను కల్పించింది. ప్రాజెక్టును గోల్డ్ స్టాండర్డ్ సంస్థ నమోదు చేసి, కార్బన్ చెక్ సంస్థ దానిని ధృవీకరించింది. 'ఎడపెడప నీటి సరఫరా' విధానం సాగులో నీటిని ఆదా చేయడంతో పాటు పర్యావరణానికీ, రైతులకూ ప్రయోజనం చేకూర్చింది.

ఇంటర్నేషనల్ ఎమిషన్స్ ట్రేడింగ్ అసోసియేషన్ (ఐఈటీఏ) సభ్యత్వం కలిగిన ఈ సంస్థ, కేవలం వ్యవసాయం రంగానికే కాకుండా, బయోఎనర్జీ, బయోచార్, అటవీ ప్రాజెక్టులవంటి అనేక పర్యావరణ లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగుతోంది. గ్రామీణ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ, వ్యవసాయాన్ని వాతావరణ స్థిరత్వానికి దోహదపడే మార్గంగా మార్చే లక్ష్యంతో సో అండ్ రీప్ పని చేస్తోంది.

## ఐసీఐసీఐ లాంబార్డ్ తో మహీంద్రా ఫైనాన్స్ భాగస్వామ్యం



ముంబై : ఐసిఐసిఐ లోంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ (ఐసిఐసిఐ లోంబార్డ్), భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటి, తన వినియోగదారులకు మోటారు బీమా ఉత్పత్తులను పంపిణీ చేయడానికి భారతదేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (మహీంద్రా ఫైనాన్స్) తో భాగస్వామ్యం ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా మహీంద్రా ఫైనాన్స్‌కు ఉన్న విస్తృత గ్రామీణ మరియు పాక్షిక-పట్టణ వ్యాప్తిని, ఐసిఐసిఐ లోంబార్డ్‌కు ఉన్న మోటార్ ఇన్సూరెన్స్ నైపుణ్యంతో కలిపి, మరింత సులభంగా అందుబాటులో ఉండే మరియు కస్టమర్ అవసరాలకు అనుగుణంగా ఉండే బీమా పరిష్కారాలను వినియోగదారులకు చేరవేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, మహీంద్రా ఫైనాన్స్ కస్టమర్లు ఇప్పుడు ఐసిఐసిఐ లోంబార్డ్ అందించే మోటార్ బీమా ప్రొడక్టుల విస్తృత పోర్ట్‌ఫోలియోను ప్రాప్తించి పొందడం ద్వారా, వారి పెద్ద ఆర్థిక ప్రయాణంలో రక్షణ సజావుగా పొందుపరచబడింది నిర్ధారిస్తుంది.

ఐసిఐసిఐ లోంబార్డ్ -మేనేజింగ్ డైరెక్టర్ %c% సిఈఓ, సంజీవ్ మంత్రి, మాట్లాడుతూ, "ఐసిఐసిఐ లోంబార్డ్ వద్ద, బీమా అనేది వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉండాలని విశ్వసిస్తాము %-% అది అందుబాటులో ఉండాలి, సంబంధితంగా ఉండాలి మరియు వారి రోజువారీ ఆర్థిక ప్రయాణంలో సజావుగా మిళితం కావాలి. మా బహుళ-ఉత్పత్తి, బహుళ-ఛానల్ వ్యూహం ఈ తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. మహీంద్రా ఫైనాన్స్‌తో ఈ భాగస్వామ్యం, పట్టణ వినియోగదారులకు మా సేవలను విస్తరించడమే కాకుండా, విశ్వసనీయమైన మరియు గౌరవనీయమైన ఆర్థిక భాగస్వామి ద్వారా పాక్షిక-పట్టణ మరియు గ్రామీణ భారతదేశంలో మరింత లోతుగా చేరువైన అవకాశాన్ని కల్పిస్తుంది. వ్యక్తులు మరియు వ్యాపారాలకు ఆరోగ్యం, మోటార్, ఆస్తులు, జీవనోపాధి వంటి రంగాలలో అవసరమైన రక్షణను వేగంగా మరియు సులభంగా చేరవేయడమే మా లక్ష్యం. ఆర్థిక చేరికను మరింత విస్తరించడంలో, భారతదేశ నిర్మాణ దిశగా ఇది మా భాగస్వామ్య నిబద్ధతలో మరో కీలకమైన ముందడుగు." అన్నారు.

మిస్టర్. రౌల్ రెబెల్లో, మేనేజింగ్ డైరెక్టర్ %c% సిఈఓ, మహీంద్రా ఫైనాన్స్ ఇలా అన్నారు, "మహీంద్రా ఫైనాన్స్‌లో, ఐసిఐసిఐ లోంబార్డ్ బీమా నైపుణ్యాన్ని మా విస్తృతమైన పరిధితో సమన్వయం చేసి, వినియోగదారులకు సులభంగా అందుబాటులో ఉండే, అర్థవంతమైన ఆర్థిక పరిష్కారాలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ భాగస్వామ్యం, ఆర్థిక భద్రతతో వినియోగదారులను శక్తివంతం చేసే మా ప్రయాణంలో మరో ముఖ్యమైన అడుగును సూచిస్తుంది కాక, అభివృద్ధి చెందుతున్న భారతదేశానికి విశ్వసనీయ మరియు బాధ్యతాయుత ఆర్థిక భాగస్వామిగా ఉండాలనే మా నిబద్ధతను మరింత బలపరుస్తుంది."

## తిరుపతిలో ఇన్‌స్టామార్ట్‌తో క్విక్ కామర్స్‌లో విప్లవం

instamart

ఇన్‌స్టామార్ట్ సెప్టెంబర్ 2024లో తిరుపతిలో ప్రారంభమైనప్పటి నుంచి నగరంలోని వినియోగదారుల మానసికతలో స్పష్టమైన మార్పును తీసుకువచ్చింది. 10 నిమిషాల డెలివరీ సేవ వల్ల కేవలం పాల ఉత్పత్తులకే కాకుండా, బొమ్మలు, బ్యూటీ, ఎలక్ట్రానిక్స్, మరియు పెంపుడు జంతువుల ఉత్పత్తుల వాడకంలోనూ గణనీయంగా వృద్ధి కనిపించింది. ఉదయం ఆర్డర్లు 97% పెరగడం తిరుపతిలోని ఆధ్యాత్మిక జీవనశైలిని ప్రతిబింబిస్తుండగా, అర్ధరాత్రి ఆర్డర్లు 70% పెరగడం నగర జీవనవిధానంలో క్విక్ కామర్స్ స్థిరమైన పాత్రను స్పష్టంగా చూపిస్తుంది.

తాజా పాల ఉత్పత్తులు హెరిటేజ్ మరియు దొడ్ల బ్రాండ్ల పెరుగు, పాలు ఐస్ క్రీమ్ మిల్క్, పెరుగు, లోకల్ మిల్క్‌లు తిరుపతి వినియోగదారుల ప్రత్యేక ప్రాధాన్యతగా ఉన్నాయి. స్థానిక కూరగాయలు, పండ్లు, నైవేద్యానికి అవసరమైన వస్తువుల ఎక్కువకొనుగోలు అధిక ఆర్డర్లలో ఉన్నాయి. పర్వకాలాలలో శుభ్రత ఉత్పత్తులు మరియు వేడి పానీయాల డిమాండ్ పెరగడం, పండుగలు మరియు వివాహ సీజన్ సమయంలో ప్రత్యేక అవసరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

బొమ్మలు 141%, బ్యూటీ ఉత్పత్తులు 94%, ఎలక్ట్రానిక్స్ 89% పెరగడం నగర వాసుల అభిరుచులలో మార్పును సూచిస్తోంది. పూజా సామాగ్రి, గృహోపకరణాలు మరియు మ్యాక్ వంటి వస్తువుల డిమాండ్ కూడా పెరిగింది. వినియోగదారుల నమ్మకాన్ని పొందిన ఇన్‌స్టామార్ట్, తిరుపతిలో ఒక విస్తృత మరియు విశ్వసనీయమైన సరఫరా మూలంగా మారింది.

2025లో గరిష్ఠంగా నమోదైన అత్యంత వేగవంతమైన డెలివరీ కేవలం 4.22 నిమిషాల్లో జరగడం గమనార్హం. 305 ఆర్డర్లతో అత్యధికంగా వినియోగించిన కస్టమర్, ₹38,999 విలువగల ఆర్డర్ పెట్టిన వినియోగదారుడు వంటి వివరాలు వినియోగదారుల నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయి. ఈ తిరుపతి నగర నివాసితులు ముఖ్యమైన కొనుగోళ్లకు కూడా ఈ ప్లాట్‌ఫారమ్‌ను విశ్వసిస్తున్నారని సూచిస్తోంది.

127కు పైగా నగరాల్లో విస్తరిస్తున్న ఇన్‌స్టామార్ట్, తన అభివృద్ధిని స్థానిక ప్రాధాన్యతలపై ఆధారపడి కొనసాగిస్తోంది. మ్యాక్స్‌సేవర్ వంటి కొత్త ఫీచర్ల ద్వారా వినియోగదారులకు విలువను పెంచడం ద్వారా, ఆధ్యాత్మికత మరియు ఆధునిక జీవనశైలికి మిళితంగా, తిరుపతిలో ఇన్‌స్టామార్ట్ ఒక కొత్త కొనుగోళ్ల సంస్కృతికి నాంది పలికింది.

## ఐటీసీ హోటల్స్ కొత్త దశలో అభివృద్ధి దిశగా ప్రయాణం



ఐటీసీ హోటల్స్ తొలి ఏజీఎం.ఐటీసీ హోటల్స్ లిమిటెడ్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో లిస్టింగ్ తర్వాత తమ మొదటి వార్షిక సమావేశాన్ని నిర్వహించింది. చైర్మన్ శ్రీ సంజీవ్ పూరి ప్రసంగిస్తూ సంస్థ విజయాన్ని మరియు భవిష్యత్తులో దిశానిర్దేశాన్ని పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ సంస్థ తన "రెస్పాన్సిబుల్ లగ్జరీ" సూత్రంతో కొనసాగుతూ, దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి దిశగా సాగిపోతుందని స్పష్టంచేశారు.

2024-25లో వివిధ రంగాల్లో రికార్డు ప్రదర్శన.ఆర్థిక సంవత్సరం మొత్తం ఆదాయం ₹3,300 కోట్లకు పైగా నమోదు కాగా, ఇబిటిడిఎ మార్జిన్ 36% గా ఉంది. 30 కొత్త హోటళ్లకు ఒప్పందాలు కుదిరాయి. ప్రస్తుతం 58 హోటళ్లతో కూడిన పథకం కొనసాగుతోంది, ఇందులో 5,300కి పైగా కీస్ ఉన్నాయి. సంస్థకు ప్రపంచ స్థాయి లీడ్ జీరో కార్బన్ %c% నీరు గుర్తింపులు లభించాయి, ఇది దాయాదులలోనే ప్రథమం.భారతీయ హాస్పిటాలిటీ రంగంలో విస్తరణ లక్ష్యం.2030 నాటికి 220 హోటళ్ళు, 20,000 కీస్ కలిగిన పోర్ట్‌ఫోలియోను ఏర్పరచాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయంగా అభివృద్ధి చెందుతున్న ట్రావెల్, టూరిజం అవసరాలను బట్టి సంస్థ ప్రత్యేకమైన కస్టమర్ అనుభవాల కల్పన, డిజిటల్ టెక్నాలజీ వినియోగం, రెండవ, మూడవ శ్రేణి నగరాల్లో విస్తరణపై దృష్టి పెట్టింది.

గ్లోబల్ ఆకర్షణకు భారతీయ స్వర్గం:బుఖారా, దమ్ పుఖ్త్, అవర్దన వంటి ప్రత్యేకమైన క్యూజీన్లు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతూ, %+%20 వంటి సమావేశాల్లో దేశ గౌరవాన్ని నిలబెట్టాయి. శ్రీలంకలో ఐటీసీ రత్నదీప ప్రారంభంతో పాటు నేపాల్‌లో కూడా సంస్థ తన అంతర్జాతీయ ఉనికిని ప్రారంభించింది. చివరగా, ఉద్యోగుల ప్రతిభపై గర్వపడ్డామని పేర్కొంటూ, పైన చెప్పిన మార్గదర్శకతతో సంస్థ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని శ్రీ పూరి విశ్వాసం వ్యక్తం చేశారు.

## సర్ఫ్ ఎక్సెల్ మ్యాటిక్ ఎక్స్‌ప్రెస్‌తో 15 నిమిషాల లాండ్రీ విప్లవం




నవీన డిటర్జెంట్ పరిచయం.హిందుస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్) తన కొత్త ఆవిష్కరణ సర్ఫ్ ఎక్సెల్ మ్యాటిక్ ఎక్స్‌ప్రెస్‌ని భారతీయ మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఈ డిటర్జెంట్ ప్రత్యేకంగా 15 నిమిషాల షార్ట్ వాష్ సైకిళ్లకు అనుకూలంగా రూపొందించబడింది. స్పీడ్, ఖచ్చితత్వం, శుభ్రతను ప్రతిబింబిస్తూ, భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా బ్రాండ్ అంబాసిడర్‌గా నటించిన టీవీ ప్రకటన కూడా విడుదలైంది.ఫ్రో-ఎస్ టెక్నాలజీతో శుభ్రత.ఈ డిటర్జెంట్‌లో ఉన్న ఫ్రో-ఎస్ టెక్నాలజీ ద్వారా మలురూర్, దుమ్ము మరకలు, ఫ్రెషెస్, ఫాబ్రిక్ కేర్ లాంటి ప్రధాన సమస్యలకు సమాధానం లభిస్తోంది. రెండు వేరియంట్లు అందుబాటులో ఉంటాయి %-% బ్లూ (2ఎక్స్ ఫ్రెషెస్) మరియు పింక్ (2ఎక్స్ కేర్ యాక్షన్). ఇది వాషింగ్ మెషిన్ తయారీదారులకు, వినియోగదారులకు సమర్థవంతమైన పరిష్కారంగా నిలుస్తుందని వర్ల్‌పూల్ మార్కెటింగ్ హెడ్ ప్రెసిడెంట్ నకుల్ తివారీ తెలిపారు.

పర్యావరణానికి మేలు %-% వినియోగదారులకు లాభం.ఈ కొత్త పరిష్కారం వలన చిన్న సైకిళ్లలో మినిమమ్ టైమ్‌తో గరిష్ఠ శుభ్రత సాధించవచ్చు. దీని ద్వారా నీటి వినియోగం, విద్యుత్ వినియోగం తగ్గుతుంది, దీర్ఘకాలికంగా పర్యావరణంపై మంచి ప్రభావం చూపుతుంది.

దక్షిణ భారతదేశంలో అనలేట్, మోడరన్ ట్రేడ్ అవుట్‌లెట్లలో అందుబాటులో ఉండగా, ఈ-కామర్స్, క్విక్-కామర్స్ ద్వారా దేశవ్యాప్తంగా లభించనుంది.

## వరంగల్‌లో ఇన్స్టామార్ట్ విజయకేతనం: 10 నిమిషాల్లో అవసరాలు



ఇన్స్టామార్ట్ వేగవంతమైన విజయయాత్ర.2024లో వరంగల్‌లో ప్రారంభమైన ఇన్స్టామార్ట్ త్వరిత డెలివరీ సేవలు స్థానికుల మనసు గెలుచుకున్నాయి. నిత్యావసరాలు మొదలుకుని పండుగల ప్రత్యేక సరుకుల వరకూ వినియోగదారులు 10 నిమిషాల్లో డెలివరీకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ముఖ్యంగా తినే నూనెలు, నెయ్యి విక్రయాలు 200% పెరిగాయి, ఇది మారుతున్న జీవనశైలిని ప్రతిబింబిస్తోంది.

ప్రాధాన్యత పొందిన ఉత్పత్తులు %c% వినియోగ శైలి.సాఫ్ట్ డ్రింక్స్, టొమాటోలు, పెరుగు, గాసాల, పచ్చిమిరప, ప్రమోస్టక్ వంటి తెలుగు వంటలకు అవసరమైన స్థానిక వ్యాపారాలు అధికంగా ఆర్డర్ అవుతున్నాయి. మధ్యాహ్నం వేళ అత్యధిక ఆర్డర్లు నమోదవుతున్నాయి, అయితే రాత్రివేళల ఆర్డర్లు కూడా పెరుగుతున్నాయి, ఇది వినియోగదారుల విశ్వాసాన్ని సూచిస్తున్నది.

విభిన్న సేవలతో వినియోగదారుల నమ్మకం.8.08 నిమిషాల సగటు డెలివరీ టైమ్‌తో అత్యంత వేగంగా సరుకులు అందిస్తున్న ఇన్స్టామార్ట్, ఒక వినియోగదారుడి నుంచి 292 ఆర్డర్లు మరియు అత్యధికంగా ₹54,999 విలువైన ఒక్క ఆర్డర్ పొందింది. వంటలు, పెళ్లిళ్ల సమయంలో స్థానిక కాయగూరలు, పూజా సామాగ్రి, బ్యూటీ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది.

ఇన్స్టామార్ట్ సిఇఓ. హరి కుమార్ గారు తెలిపారు: "వరంగల్ వేగవంతమైన డెలివరీని అంగీకరించినప్పటికీ, తమ పౌరాణికతను నిలుపుకోవడంలో ముందుంది. ఇది ప్రాంతీయ ఉత్పత్తులకు గౌరవాన్ని చూపడమే కాదు, నాణ్యత మరియు విశ్వాసానికి నిదర్శనమైంది."

ఇన్స్టామార్ట్ దేశవ్యాప్తంగా 127౦ నగరాల్లో విస్తరించి, 35,000౦ ఉత్పత్తులతో, మరింత వ్యాప్తి చెందుతోంది.

## సామ్‌సంగ్ గెలాక్సీ జీ ఫ్లిప్7 సిరీస్‌పై ఆఫర్లు ప్రారంభం




భారతదేశంలో సామ్‌సంగ్ కంపెనీ తాజా మడిచే స్మార్ట్‌ఫోన్లు అయిన గెలాక్సీ జీ ఫ్లిప్7 మరియు జీ ఫ్లిప్7ఎఫ్‌ఈ పై పరిమితకాల ఆఫర్లను ప్రకటించింది. ఈ ఆఫర్లలో భాగంగా ఫ్లిప్7 రూ.12,000 బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా అప్‌గ్రేడ్ బోనస్‌తో రూ.97,999కే లభించనుంది. ఫ్లిప్7ఎఫ్‌ఈ రూ.10,000 వరకు క్యాష్‌బ్యాక్‌తో రూ.85,999కే అందుబాటులో ఉంటుంది. ఇద్దరికీ 24 నెలల నో-కాస్ట్ ఈఎంఐ అవకాశం ఉంది.

ఫ్లిప్7 ఫోన్ 4.1 అంగుళాల ఫ్లెక్స్‌విండో, 6.9 అంగుళాల ప్రైమరీ అమోలెడ్ 2ఎక్స్ డిస్ప్లే, మరియు 4300ఎమ్ఏహెచ్ భారీ బ్యాటరీతో వస్తోంది. ఇది ఇప్పటి వరకు అత్యంత తక్కువ మందంతో (13.7మిమీ) మడిచే ఫోన్. వాయిస్ ఏఐ, సెల్ఫీ సామర్థ్యం, మరియు బలిష్ఠమైన బిల్డ్ క్వాలిటీతో ఇది ఆధునిక జీవితానికి తగ్గట్టుగా రూపొందించబడింది.

ఫ్లిప్7ఎఫ్‌ఈలో 6.7 అంగుళాల ప్రధాన డిస్ప్లే మరియు 50ఎంపీ ఫ్లెక్స్‌క్యామ్ ఉంది. హ్యాండ్స్‌ఫ్రీ సెల్ఫీలు, వీడియోలు తీయడానికి ఇది అనుకూలంగా ఉంటుంది. రంగుల విషయానికి వస్తే ఫ్లిప్7 మూడు రంగుల్లో, ఫ్లిప్7ఎఫ్‌ఈ రెండు రంగుల్లో లభ్యమవుతుంది. మొదటి 48 గంటల్లోనే 2.1 లక్షల ప్రీ-ఆర్డర్లు రావడం సామ్‌సంగ్ ఫోల్డబుల్స్‌కి భారత మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను స్పష్టంగా చూపుతోంది.

## సిగ్నేచర్ గ్లోబల్ షేర్‌కి బ్రోకరేజ్‌లు భారీ లాభ సూచన

SIGNATURE GLOBAL®
REALTY. RELIABILITY. RESPONSIBILITY.

సిగ్నేచర్ గ్లోబల్ (ఇండియా) లిమిటెడ్ శక్తివంతమైన ఆర్థిక సంవత్సరం త్రైమాసికం 26 ఫలితాల తర్వాత, ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు యాక్సిస్ క్యాపిటల్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, మరియు మోతీలాల్ ఓస్వాల్ ఈ కంపెనీ షేర్‌పై 'కొనుగోలు' రికమెండేషన్ ఇవ్వడం జరిగింది. కంపెనీ షేరు ఆగస్టు 11, 2025న రూ.1,147.80 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. అయితే, ఈ బ్రోకరేజ్‌లు షేరు ధర రూ.1,742%-%1,780 వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నాయి, ఇది దాదాపు 60% లాభం సూచిస్తోంది.కంపెనీ ఆదాయం గతేడాది అదే త్రైమాసికంతో పోల్చితే రెండు రెట్లు పెరిగి రూ. 870 కోట్లకు చేరింది. ఈ ఫలితాన్ని 1.4 మిలియన్ స్క్వేర్ ఫీటు డెలివరీ ద్వారా సాధించింది. నికర లాభం రూ. 34.4 కోట్లుగా నమోదై, ఐదు రెట్లు వృద్ధి చూపింది. ఆర్థిక సంవత్సరం 21%-%25లో కంపెనీ 57% సేల్స్ సీఏజీఆర్ సాధించింది, మధ్యతరగతి మరియు అర్ధజీతి హౌసింగ్ ప్రాజెక్టులపై దృష్టిపెట్టడం దీని బలంగా బ్రోకరేజ్‌లు పేర్కొన్నాయి.ఆర్థిక సంవత్సరం 26లో రూ. 12,500 కోట్ల సేల్స్ బుకింగ్స్ లక్ష్యం సాధించే పరిస్థితి ఉంది, కంపెనీ ఇది సాధిస్తే, తద్వారా 20% సీఏజీఆర్ కొనసాగించాలనుకుంటోంది. ఐసిఐసిఐ సెక్యూరిటీస్ వివరించిన విధంగా, కంపెనీ రూ. 45,000 కోట్ల విలువైన ప్రాజెక్ట్ పైప్లైన్ కలిగి ఉంది. గురుగ్రామ్‌కు బయట అభివృద్ధి అవకాశాలను పరిగణనలోకి తీసుకుంటున్న సిగ్నేచర్ గ్లోబల్, ఢిల్లీ/ఎన్సీఆర్ ప్రాంతాల్లో గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ కోసం పాలసీ మార్పులు ఆశిస్తోంది.ల్యాండ్ అగ్రిగేటర్‌గా కాకుండా, డెవలపర్‌పై దృష్టి సారించడం, లాభాలను తిరిగి పెట్టుబడిగా వినియోగించడం ఈ కంపెనీ వ్యాపార మోడల్ ప్రత్యేకత అని విశ్లేషకులు తెలిపారు.

## హ్యుండాయ్ యువత కోసం విద్య, క్రీడా, నైపుణ్య ప్రోత్సాహాదర

అంతర్జాతీయ యువత దినోత్సవాన్ని పురస్కరించుకుని, హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) తన సిఎస్ఆర్ విభాగమైన హ్యుండాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ (హెచ్ఎంఐఎఫ్) ద్వారా దేశ యువత శక్తిని ఎదిగించడంలో తీసుకుంటున్న అనేక దిశల యత్నాలను వివరించింది. ఆర్థిక సంవత్సరం 2024-25లో 20.1 లక్షల మంది లబ్ధిదారుల్లో 56% మంది (13-35 సంవత్సరాల మధ్య) యువత ఉండటం సంస్థ యువతపై నిబద్ధతను స్పష్టంగా చూపుతుంది.

విద్యా రంగంలో, "విద్యా వాహిని" ప్రాజెక్ట్ ద్వారా 14 జిల్లాల్లోని 1.6 లక్షల మంది విద్యార్థులకు మొబైల్ సైన్స్ ల్యాబ్‌లతో శాస్త్రీయ విద్యను అందించింది. "హ్యుండాయ్ హోప్ స్కాలర్‌షిప్" ద్వారా 783 మంది విద్యార్థులకు ₹3.38 కోట్లు అందజేయబడింది, ఇందులో సివిల్ సర్వీసెస్,క్లాట్ అభ్యర్థులు మరియు ఐఐటీల నుంచి ప్రాజెక్టుపై పనిచేసే విద్యార్థులు ఉన్నారు. ఆరోగ్య పరంగా, గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాల్లో "స్వర్ణ సంజీవని" టెలిమెడిసిన్ కేంద్రాలు 13%-%35 సంవత్సరాల వయసు ఉన్న యువతకు అవసరమైన ఆరోగ్య సేవలు అందిస్తున్నాయి. 9%-%19 ఏళ్ల మధ్య వయసున్న యువతికి హెచ్‌పివి వ్యాక్సినేషన్ నిర్వహించడం ద్వారా ముందస్తు క్యాన్సర్ నివారణకు మద్దతు ఇచ్చారు. నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల్లో, చెన్నై మానుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌లో వార్షికంగా 2,600 మంది అప్రెంటిస్‌లకు శిక్షణ ఇచ్చారు. 403 మంది ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించగా, 1,500 మంది మహిళల సహా యువతికి డ్రైవింగ్ శిక్షణ ఇచ్చారు. రోడ్ సేఫ్టీపై మొబైల్ సిమ్యులేటర్ ద్వారా 10,000 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్రీడలలో, పంజాబ్, హర్యానాలోని 60 పాఠశాలల్లో 7,500 మందికి క్రీడా శిక్షణ అందించి, 200 మెడల్స్ గెలుచుకున్నారు.





## ఎస్పీజీలో తొలి మహిళా ఆఫీసర్ అదాసో కపేసా

న్యూఢిల్లీ : దేశంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత పొందే ఏకైక వ్యక్తి ప్రధాని మోదీ. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ఆయన్ను అనుక్షణం కంటికిరెప్పలా కాపాడుతుంది. ఇటీవల మోదీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలైంది. ప్రధాని వెనుకాల ఉన్న మహిళా ఎవరనే విషయం ఆసక్తిగా మారింది. ఆమె పేరు అదాసో కపేసా . ఎస్పీజీలో తొలి మహిళా ఆఫీసర్గా ఘనత సాధించారు. ఆమె గురించి కొన్ని విశేషాలివీ..!

మేమే బాస్ అనుకునేవాళ్లకు భారత్ వృద్ధి నచ్చలేదు: రాజ్నాథ్ సింగ్

మణిపూర్ సేనాపతి జిల్లాలోని కైబీ గ్రామం అదాసో కపేసా స్వస్థలం. సశస్త్ర సీమా బల్ లో చేరిన ఆమె.. ఉత్తరాఖండ్ పిథోర్గఢ్లోని 55వ బెటాలియన్లో సేవలందించేవారు. ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిణి అయిన ఆమె ఎస్పీజీలో డిప్యుటేషన్పై విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులోకి ప్రవేశించడం ఆషామాషీ వ్యవహారం కాదు. యుద్ధ మెలకువలు, వ్యూహాత్మక నిఘా, హై సెక్యూరిటీ ప్రొటోకాల్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరు అంశాల్లో కచ్చితత్వం కనబర్చిన కపేసా ఇందులో అడుగుపెట్టారు. కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతాదళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్పీజీ బృందంలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం, చరిత్రాత్మకంగానూ భావిస్తున్నారు.

ముఖ్యంగా భద్రతా బలగాల్లో స్త్రీ, పురుష భేదం లేదని నిరూపించే ప్రయత్నం చేశారు. 1985లో ఎస్పీజీ ఏర్పాటైనప్పటి నుంచి ఓ మహిళా అధికారిణి ఇందులో విధులు నిర్వర్తించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రధాని బ్రిటన్ పర్యటనలో కపేసా విధుల్లో ఉండటంతో ఆమెపై సోషల్ మీడియాలో ప్రశంసలు కురిశాయి. ఆమె సరికొత్త ఘనత సాధించారని, శక్తికి ప్రతిరూపంగా, ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారంటూ నెటిజన్లు స్పందించారు.

# ఎంపీల ఇంటి బాధ తీరింది

● ఇక మీ కార్యక్రమాలపై దృష్టి పెట్టండి ● ఎంపీల కొత్త ఇళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ ● ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గంలో ఇళ్ల నిర్మాణం ● నాలుగు టవర్లకు క్రిష్ణ, గోదావరి, కోసి, హూగ్లీ నదుల పేర్లు ● నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన కూలీలతో ముచ్చటించిన ప్రధాని





న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ ఎంపీల కోసం కొత్తగా నిర్మించిన 184 ఇళ్లను సోమవారం ప్రారంభించారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గంలో వీటిని నిర్మించారు. మొత్తం నాలుగు టవర్లో ఈ ఇళ్ల నిర్మాణం జరిగింది. ఆ నాలుగు టవర్లకు క్రిష్ణ, గోదావరి, కోసి, హూగ్లీ నదుల పేర్లు పెట్టారు. ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ టవర్స్ పరిసర ప్రాంతంలో ఓ సిందూర మొక్కను నాటారు. ఇళ్ల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన కూలీలతో ఆయన ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. 'పార్లమెంట్లో నా సహచరులైన వారి కోసం నిర్మించిన నివాస సముదాయాన్ని ప్రారంభించే అదృష్టం ఈ రోజు నాకు లభించింది. ఈ నాలుగు టవర్లకు భారతదేశంలోని నాలుగు మహానదులు కృష్ణా, గోదావరి, కోసి, హూగ్లీ పేర్లు పెట్టారు. కొంతమందికి 'కోసి' అనే పేరు పెట్టడం ఇబ్బందిగా అనిపించవచ్చు. వాళ్లు దానిని ఒక నదిగా కాకుండా, బీహార్ ఎన్నికల కోణంలో చూసే అవకాశముంది. కొత్త ఇళ్లలో మన ఎంపీలకు ఎలాంటి సమస్య ఉండదు. వాళ్ల పని మీద ఎక్కువ ఫోకస్ చేసే అవకాశం ఉంటుంది. ఈ బహుళ అంతస్తుల సముదాయంలో 184 మంది ఎంపీలు కలిసి ఉండొచ్చు. నేను ముందుగానే చెప్పినట్లు.. కొన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు అద్దె భవనాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. వాటి అద్దెలకే ప్రతీ ఏటా ప్రభుత్వానికి 1500 కోట్లు ఖర్చు అవుతోంది. ఎంపీల ఇంటి అద్దెకు కూడా భారీగానే ఖర్చు అవుతోంది. 2014 నుంచి ఇప్పటి వరకు మేము 350 ఎంపీల ఇళ్లను నిర్మించాము' అని అన్నారు. కొన్ని రోజుల క్రితం, నేను కర్తవ్య పథ్లో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ను, అంటే కర్తవ్య భవన్ను ప్రారంభించాను మరియు ఈ రోజు, పార్లమెంటులో నా సహోద్యోగుల కోసం ఈ నివాస సముదాయాన్ని ప్రారంభించే అవకాశం నాకు లభించింది అన్నారు. నేడు దేశం కర్తవ్య పథ్ మరియు కర్తవ్య భవన్ను నిర్మించడమే కాకుండా, లక్షలాది మంది పౌరులకు పైపులైన్ల ద్వారా నీటిని అందించే విధిని కూడా నెరవేరుస్తుంది సౌరశక్తితో నడిచే మౌలిక సదుపాయాల నుండి సౌరశక్తిలో దేశం యొక్క కొత్త రికార్డుల వరకు, దేశం స్థిరమైన అభివృద్ధి దార్శనికతను నిరంతరం ముందుకు తీసుకువెళుతోంది అన్నారు. ఈ సముదాయంలోని నాలుగు టవర్లను – కృష్ణ, గోదావరి, కోసి మరియు హూగ్లీ – ఆయన హైలైట్ చేస్తూ, లక్షలాది మందికి జీవం పోసే ఈ నదులు ఇప్పుడు ప్రజా ప్రతినిధుల జీవితాల్లో కొత్త ఆనంద ప్రవాహాన్ని ప్రేరేపిస్తాయని అన్నారు. నదులకు పేరు పెట్టే సంప్రదాయం దేశాన్ని ఐక్యత దారంలో బంధిస్తుందని ఆయన అన్నారు. కొత్త సముదాయం ఢిల్లీలోని ఎంపీల జీవన సౌలభ్యాన్ని పెంచుతుందని శ్రీ మోదీ పేర్కొన్నారు. ఢిల్లీలో ఎంపీలకు ప్రభుత్వ గృహాల లభ్యత ఇప్పుడు పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యులందరికీ ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు మరియు ఫ్లాట్ల నిర్మాణంలో పాల్గొన్న ఇంజనీర్లు మరియు శ్రమజీవులను కూడా ప్రశంసించారు, ప్రాజెక్ట్ పూర్తి చేయడంలో వారి అంకితభావం మరియు కృషిని అభినందిస్తున్నారు. పార్లమెంటు సభ్యుల కోసం కొత్తగా నిర్మించిన నివాస సముదాయం నుండి ఒక నమూనా ఫ్లాట్ను సందర్శించే అవకాశం తనకు లభించిందని ప్రధానమంత్రి పంచుకున్నారు. పాత ఎంపీ నివాసాల పరిస్థితిని పరిశీలించే సందర్భాలు కూడా తనకు ఉన్నాయని ఆయన గుర్తు చేసుకున్నారు. పాత నివాసాలు తరచుగా నిర్లక్ష్యం మరియు శిథిలావస్థకు గురవుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు, గతంలో ఉన్న నివాసాల పరిస్థితి దారుణంగా ఉండటం వల్ల ఎంపీలు తరచుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ఎత్తిచూపారు. కొత్త గృహాలు ఎంపీలు తమ కొత్త ఇళ్లలోకి ప్రవేశించినప్పుడు అలాంటి సవాళ్ల నుండి విముక్తి పొందుతారని ఆయన పేర్కొన్నారు. ఎంపీలు వ్యక్తిగత గృహ సమస్యల నుండి విముక్తి పొందినప్పుడు, వారు తమ సమయాన్ని మరియు శక్తిని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి మరింత సమర్థవంతంగా కేటాయించగలరని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. ఢిల్లీలో గృహాలను పొందడంలో మొదటిసారి ఎన్నికైన ఎంపీలు ఎదుర్కొంటున్న సవాళ్లను అంగీకరిస్తూ, కొత్తగా నిర్మించిన భవనాలు ఈ ఇబ్బందులను తొలగించడంలో సహాయపడతాయని మోదీ పేర్కొన్నారు. ఈ



బహుళ అంతస్తుల భవనాల్లో 180 మందికి పైగా ఎంపీలు కలిసి నివసిస్తారని మరియు కొత్త గృహనిర్మాణ చొరవ యొక్క ముఖ్యమైన ఆర్థిక కోణాన్ని నొక్కిచెప్పారు. కర్తవ్య భవన్ ప్రారంభోత్సవాన్ని గుర్తుచేసుకుంటూ, అనేక మంత్రిత్వ శాఖలు అద్దె భవనాల నుండి పనిచేస్తున్నాయని, దాదాపు ?1,500 కోట్ల వార్షిక అద్దెను భరిస్తాయని, ఇది ప్రజా నిధుల ప్రత్యక్ష వృధాగా అభివర్ణించారు. అదేవిధంగా, తగినంత ఎంపీ గృహాలు లేకపోవడం కూడా ప్రభుత్వ వ్యయం పెరగడానికి దారితీసిందని ఆయన హైలైట్ చేశారు.

ఎంపీ నివాసాల కొరత ఉన్నప్పటికీ, 2004 మరియు 2014 మధ్య లోక్సభ ఎంపీల కోసం ఒక్క కొత్త గృహ యూనిట్ కూడా నిర్మించలేదని మోదీ ఎత్తి చూపారు. 2014 తర్వాత, మా ప్రభుత్వం ఈ పనిని ఒక లక్ష్యంలా చేపట్టిందని మరియు కొత్తగా ప్రారంభించబడిన ఫ్లాట్లతో సహా, 2014 నుండి సుమారు 350 ఎంపీ నివాసాలు నిర్మించబడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఈ నివాసాల నిర్మాణంతో, ప్రజా ధనం ఇప్పుడు ఆదా అవుతోందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. "21వ శతాబ్దపు భారతదేశం తన బాధ్యతలకు ఎంత సున్నితంగా ఉందో, అభివృద్ధి కోసం కూడా అంతే ఆసక్తిగా ఉంది" అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు, దేశం కర్తవ్య మార్గం మరియు కర్తవ్య భవన్లను నిర్మిస్తుండగా, లక్షలాది మంది పౌరులకు పైపుల ద్వారా నీటిని అందించే తన విధిని ఏకకాలంలో నెరవేరుస్తుందని ఆయన అన్నారు. దేశం తన ఎంపీల కోసం కొత్త గృహాలను పూర్తి చేస్తున్నప్పుడు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 4 కోట్ల పేద కుటుంబాలకు ఇంటి యాజమాన్యాన్ని కూడా సులభతరం చేస్తుందని ఆయన అన్నారు. దేశం కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మిస్తుండగా, వందలాది కొత్త వైద్య కళాశాలలను కూడా ఏర్పాటు చేస్తోందని మోదీ నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమాల ప్రయోజనాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరుతున్నాయని ఆయన ధృవీకరించారు. కొత్తగా నిర్మించిన ఎంపీ నివాసాలు స్థిరమైన అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను కలిగి ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈ చొరవ దేశం యొక్క పర్యావరణ అనుకూల మరియు భవిష్యత్తు–సురక్షిత విధానంతో సరిపోలుతుందని మోదీ పేర్కొన్నారు. గృహ సముదాయంలో సౌరశక్తితో కూడిన మౌలిక సదుపాయాలను చేర్చడాన్ని ప్రధానమంత్రి హైలైట్ చేశారు. భారతదేశం తన స్థిరమైన అభివృద్ధి దార్శనికతను స్థిరంగా ముందుకు తీసుకువెళుతోందని, ఇది సౌరశక్తిలో దాని విజయాలు మరియు కొత్త రికార్డులలో ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# దాదాగిరీ' చేసినోళ్లు ఆర్థికంగా స్ట్రాంగ్

● అందుకే ఆ బెదిరింపులు' సుంకాల బాదుడు ● ట్రంపుకు కేంద్రమంత్రి గడ్కరీ కౌంటర్



న్యూఢిల్లీ : ఆర్థిక స్వావలంబన సాధించడానికి భారత్ ఎగుమతులను పెంచడంతోపాటు సాంకేతికతలో ముందుకు సాగాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నొక్కి చెప్పారు. 'దాదాగిరీ' చేసినోళ్లు ఆర్థికంగా బలంగా ఉండి బెదిరిస్తున్నారని అన్నారు. మహారాష్ట్ర నాగపూర్లోని విశ్వేశ్వరయ్య నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ప్రసంగిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాదుడుతోపాటు బెదిరింపులకు కౌంటర్ ఇచ్చారు. "మన ఎగుమతి, ఆర్థిక వృద్ధి రేటు పెరిగితే ఎవరి దగ్గరకూ వెళ్లాల్సిన అవసరం లేదని నేను అనుకుంటున్నాను. 'దాదాగిరీ' చేస్తున్న వారు ఆర్థికంగా బలంగా ఉన్నారు. సాంకేతికత కలిగి ఉన్నారు కాబట్టి అలా చేస్తున్నారు. ఆర్థికంగా బలంగా మారినప్పటికీ, సంస్కృతి ద్వారా భారత్ మార్గనిర్దేశం ఉంటుంది" అని నితిన్ గడ్కరీ తెలిపారు. "నేడు మనం ఆర్థికంగా బలపడి, టెక్నాలజీలో కూడా ముందున్నా కూడా మనం ఎవరినీ బెదిరించం. ఎందుకంటే ఇది మన సంస్కృతిలో లేదు. ప్రపంచ సంక్షేమం అత్యంత ముఖ్యమైనదని మన సంస్కృతి మనకు బోధిస్తుంది" అని చెప్పారు. "నేడు ప్రపంచంలోని అన్ని సమస్యలకు పరిష్కారం సైన్స్, టెక్నాలజీ, జ్ఞానం. మనం ఈ మూడు విషయాలను ఉపయోగిస్తే, మనం ఎప్పటికీ ప్రపంచానికి తలవంచాల్సిన అవసరం ఉండదు. పరిశోధనా కేంద్రాలు, ఐఐటీలు ఇంజనీరింగ్ కళాశాలలు దేశ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరిశోధనలు నిర్వహించాలి. అన్ని జిల్లాలు, రాష్ట్రాలు, ప్రాంతాలలో విభిన్న విషయాలు ఉన్నాయి. మనం ప్రతి ఒక్కరినీ దృష్టిలో ఉంచుకుని పని చేయాలి. మనం అలాంటి పని నిరంతరం చేస్తే, మన దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు మూడు రెట్లు పెరుగుతుంది" అని అంచనా వేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం భారత్ దిగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై సంతకం చేసిన తర్వాత నితిన్ గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. జాతీయ భద్రత, విదేశాంగ విధానపరమైన ఆందోళనలు, ఇతర సంబంధిత వాణిజ్య చట్టాలను కూడా ట్రంప్ సుంకాల పెరుగుదలకు కారణమని పేర్కొన్నారు. భారత్ రష్యా చమురు దిగుమతులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అమెరికాకు అసాధారణమైన ముప్పు కలిగిస్తున్నాయని ఆరోపించారు. అయితే ట్రంప్ చర్యను అన్యాయం, అసమంజసమైనదని భారత్ తెలిపింది. ఎవరి ముందు తలవంచమని తేల్చిచెప్పింది.

# ఓట్ల చోరీ, సర్పై విపక్ష నేతల ర్యాలీ

● పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయం వరకు పాదయాత్ర ● రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన ఇండియా కూటమి నేతల నిరసన

● పోలీసులు అడ్డుకోవటంతో పార్లమెంట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

న్యూఢిల్లీ : బిహార్లో చేపట్టిన (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, ఇకనైనా ఓట్ల చోరీ జరగకుండా చూడాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. బిహార్లో చేసిన ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)ను నిరసిస్తూ చేపట్టిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, శరద్ పవార్ సహా ప్రతిపక్ష ఎంపీలు పాల్గొన్నారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద నిరసన ప్రారంభించే ముందు, వారంతా జాతీయ గీతాన్ని ఆలపించారు. అయితే ర్యాలీగా వెళ్తున్న వీళ్లను ట్రాన్స్పోర్ట్ భవన్ వద్ద పోలీసులు అడ్డగించారు. విపక్ష నేతల ర్యాలీకి ఎలాంటి అనుమతి లేదని దిల్లీ పోలీసులు చెప్పారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. 'ఎస్ఐఆర్', 'ఓట్ చోరీ' ప్లకార్డు, బ్యానర్లు పట్టుకొని విపక్ష నేతలు నినాదాలు చేశారు.

**పోలీసుల అదుపులో రాహుల్, ప్రియాంక గాంధీ :** నిరసన ర్యాలీకి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ, సంజయ్ రౌత్, సాగరికా ఘోస్ సహా పలువురు విపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. "వాస్తవం ఏమిటంటే వారు మాట్లాడరు. కానీ నిజం దేశం ముందు ఉంది. ఇది రాజకీయ పోరాటం కాదు. ఇది రాజ్యాంగాన్ని కాపాడడం కోసం చేస్తున్న పోరాటం. ఒక మనిషికి ఒక ఓటు కోసం చేస్తున్న పోరాటం. మాకు శుభ్రమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా కావాలి." అని కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. బారికేడ్లు ఎక్కి నిరసన ఈ ర్యాలీలో పాల్గొన్నవారిలో టీఆర్ బాలు(డీఎంకే), సంజయ్ రౌత్ (శివసేన–యూబీటీ), డెరెక్ ఓబ్రియాన్ (టీఎంసీ), కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, అఖిలేశ్ యాదవ్ (సమాజ్వాదీ) సహా ఆర్జేడీ, వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొన్నారు. టీఎంసీ ఎంపీలు మహువా మొయిత్రా, సుష్మితా సేన్, అఖిలేశ్ యాదవ్ బారికేడ్లను ఎక్కి ఎస్ఐఆర్ను వెనక్కు తీసుకోవాలని, ఓట్ల చోరీని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ, పోస్టర్లు పట్టుకుని నినాదాలు చేశారు. కొందరు ఎంపీలు "ఎస్ఐఆర్ ం ఓట్ల చోరీ = ప్రజాస్వామ్యం కూనీ" అనే బ్యానర్లు పట్టుకుని నిరసన తెలిపారు. ఈసీ, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంతో కలిసి ఓట్ల చోరీకి



పాల్పడిందంటూ ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ గతంలో ఇలాంటి ఆరోపణలు చేయగా, వాటిని ఈసీ తిరస్కరించిన విషయం తెలిసిందే. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి బిహార్ ఎస్ఐఆర్పై చర్చించాలని విపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి.

దీనితో రెండు సభలు తరచూ వాయిదా పడుతూనే వస్తున్నాయి. కేవలం ఆపరేషన్ సిందూర్పై కొంత మేర మాత్రమే చర్చ జరిగింది. మిగతా పార్లమెంట్ కార్యకలాపాలు అన్నీ స్తంభించి పోయాయి.

# మాజీ ఉపరాష్ట్రపతి ధనఖడ్ ఎక్కడ?

● ఆయన సేఫేనా? ఆచూ కీ తెలపండి ● లేకుంటే హెబియస్ కార్పస్ పిటిషన్ వేస్తా

● అమిత్షాకు శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్ లేఖ



న్యూఢిల్లీ : మాజీ రాష్ట్రపతి జగదీప్ ధన?డ్ ఎక్కడ ఉన్నారో తెలియజేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు, శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ లేఖ రాశారు. తాము ధన?డ్ను సంప్రదించడానికి చేసిన ప్రయత్నాలు అన్నీ విఫలమయ్యాయని, అందుకే ఈ లేఖ రాస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మొదలైన రోజే, జగదీప్ ధన?డ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య సమస్యలే ఇందుకు కారణమని రాష్ట్రపతికి అందించిన రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. ఈ పరిణామం చాలా మందికి ఆశ్చర్యాన్ని కలిగించింది. అయితే ఇది జరిగిన తర్వాత ధన?డ్ మళ్లీ ఎవరికీ కనిపించలేదు. "మాజీ ఉపాధ్యక్షుడు ఎక్కడ ఉన్నారో మాకు సమాచారం లేదు. ఆయన ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది? అనే విషయాలపై ఎలాంటి స్పష్టత లేదు. రాజ్యసభలోని కొంత మంది సభ్యులు ఆయనను సంప్రదించడానికి ప్రయత్నించారు. కానీ వీలుపడలేదు" అని సంజయ్ రౌత్ ఆగస్టు 10న అమిత్ షాకు లేఖ రాశారు. అంతేకాదు తాను రాసిన లేఖను తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. నేషన్ వాంట్స్ టూనో 'ప్రస్తుతం ధన?డ్ దిల్లీలోని తన నివాసానికే పరిమితమయ్యారని, ఆయన ఏమాత్రం సురక్షితంగా లేరని వదంతులు వ్యాపిస్తున్నాయి. ఆయనతో గానీ, ఆయన సిబ్బందితో కానీ ఎలాంటి సంప్రదింపులు జరపడానికి వీలుపడడం లేదు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశం. మన మాజీ ఉపరాష్ట్రపతికి నిజంగా ఏం జరిగింది? ఆయన ఎక్కడ ఉన్నారు? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది? నిజంగా ఆయన సురక్షితంగానే ఉన్నారా? ఈ ప్రశ్నల గురించి దేశం నిజం తెలుసుకోవాలి' అని సంజయ్ రౌత్ అన్నారు. గతవారం శివసేన యూబీటీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే కూడా ధన?డ్ ఆచూకీ గురించి ప్రశ్నలు లేవనెత్తారు. 'మాజీ ఉపరాష్ట్రపతి ఎక్కడ ఉన్నారు? ఈ అంశంపై చర్చించాల్సిందే' అని అన్నారు.

**హెబియస్ కార్పస్ రిట్ పిటిషన్ వేస్తా!** 'రాజ్యసభలో చాలా మంది మాజీ ఉపరాష్ట్రపతి ధన?డ్ గురించి నిజంగా ఆందోళ చెందుతున్నారు. సుప్రీం తలుపులు తట్టే ముందు, మీ (అమిత్ షా) నుంచి సరైన సమాచారాన్ని కోరడం మంచిదని భావించాను. మా భావాన్ని అర్థం చేసుకుని, ధన?డ్ ఆచూకీ, ఆరోగ్యం, భద్రతల గురించి నిజమైన సమాచారాన్ని అందిస్తారని నేను ఆశిస్తున్నాను' అని సంజయ్ రౌత్ పేర్కొన్నారు.

# పధాని మోడీని కలిసిన తెదేపా ఎంపీలు

దిల్లీ: లోక్సభ, రాజ్యసభలు సోమవారం ఉదయం వాయిదా పడిన అనంతరం కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు పీఎం ఛాంబర్కు వెళ్లి ప్రధాని మోదీని కలిశారు. ఈ సందర్భంగా మోదీ విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమానికి హాజరవడంతో అది విజయవంతమైందని గుర్తుచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కొనసాగించాలని, మరింత సహకారాన్ని అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు ఎంపీలు అభినందనలు తెలిపారు. ట్రంప్ సుంకాల వల్ల రాష్ట్రంపై పడుతున్న తీవ్ర ప్రభావాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంలో అగ్రరాజ్యంతో కేంద్రం చేస్తున్న పోరుకు అండగా ఉంటామన్నారు. రాష్ట్రం నుంచి ఎక్కువగా ఎగుమతి అయ్యే ఆక్వా, మత్స్య ఉత్పత్తులు, మిర్చి, ఇతర ఆహార ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తాము ప్రత్యామ్నాయ మార్గాలపైనా దృష్టిసారించామని చెప్పారు. పలు మంత్రిత్వశాఖల సంయుక్త కార్యదర్శులతో చేపట్టిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి ఎంపీలంతా ఒక్కో నియోజకవర్గంలో ఎలా విజయవంతం చేశారో తెలియజేసే పుస్తకాలను తెదేపా ఎంపీ లావు కృష్ణదేవరాయులు ప్రధానికి అందించారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు విజయనగరం ఎంపీ అప్పలనాయుడిని ప్రధాని మోదీకి పరిచయం చేశారు. అప్పలనాయుడు కొత్తకొత్త



విషయాలను అన్వేషిస్తారని, మంచి ఆసక్తి గల వ్యక్తి అని మోదీ కితాబిచ్చారు.

## సైన్యంలో పురుషుల పోస్టులను రిజర్వ్ చేయలేం : సుప్రీం



న్యూఢిల్లీ : సైన్యంలో పురుషుల పోస్టులను రిజర్వ్ చేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఏకపక్ష 'పురుష–స్త్ర' కోటాను తప్పుపట్టింది. సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం జరిగిన పరీక్షల్లో ఇద్దరు మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులను సాధించారు. అయినప్పటికీ వీరిని విధుల్లోకి తీసుకోకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇటీవల వాదనల సందర్భంగా సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ (లీగల్) బ్రాంచీ పోస్టుల్లో మహిళా అధికారులు తక్కువగా ఉండటంపై సుప్రీం అసహనం వ్యక్తం చేసింది. తాజాగా తీర్పును నేడు వెలువరించింది. భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ బ్రాంచి పోస్టుల్లో నియామకాల కోసం అనుసరిస్తున్న 2:1 రిజర్వేషన్ నిష్పత్తి విధానం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దాన్ని అమలు చేయకూడదని తేల్చి చెప్పింది. మహిళలపై పరిమితి పెట్టి ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయకూడదని సుప్రీం కోర్టు వెల్లడించింది. అర్షనూర్ కౌర్, ఆస్థ త్యాగీ అనే మహిళలు ఇద్దరు సుప్రీంను ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువ ఉన్నప్పటికీ, మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ వారిని ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో వీరి పిటిషన్పై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.

**ఆగ్రహం వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం :** ఆర్మీ ఉన్నతాధికారులపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పురుషులకు 6, మహిళలకు 3 పోస్టులు కేటాయించాలని నిష్పత్తి పెట్టడం ఏకపక్ష నిర్ణయం అని అభివర్ణించింది. లింగ తటస్థతకు నిజమైన అర్థం ఏంటంటే, స్త్రీ, పురుష భేదం లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులను ఎంపిక చేయడమే అని పేర్కొంది. అంతేగానీ ఇలా మహిళలకు సీట్లను పరిమితం చేయడం సమానత్వ హక్కును ఉల్లంఘించడమే అవుతుందని తెలిపింది. మహిళలపై పరిమితి పెట్టి, ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయడం సమంజసం కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి విధానాలను అనుసరిస్తే ఏ దేశం భద్రంగా ఉండదని ధర్మాసనం పేర్కొంది. ఇకపై సమానత్వ పద్ధతిలోనే నియమకాలు చేపట్టాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఎంపిక విధానంలో భాగంగా స్త్రీ, పురుష అభ్యర్థుల మెరిట్ జాబితాను బహిర్గతం చేయాలని సూచించింది.

## 'ఓటు చోరీ' పోర్టల్ను ప్రారంభించిన కాంగ్రెస్

### తన పోరాటానికి మద్దతు ఇవ్వాలన్న రాహుల్



న్యూఢిల్లీ: ఎన్నికలలో అవకతవకలకు వ్యతిరేకంగా పోరాడుతోన్నకాం గ్రెస్ నేత రాహుల్ గాంధీ మరో అడుగు ముందుకేశారు. పేరుతో కాంగ్రెస్పా ర్టీఓ వెబ్ పోర్టల్ను ప్రారంభించింది. పేరు, పుట్టిన తేదీ, వృత్తి, ఫోన్ నంబర్, ఈ మెయిల్ ఎంటర్ చేసి ఇందులోని లాగిన్ అయి ఎలక్షన్ కమిషన్ జవాబుదారితనాన్ని ప్రశ్నించవచ్చు. పక్కనే ఉన్న 'రిపోర్టు ఓట్ చోరీ' బటన్ ప్రెస్ చేసి.. పేరు, సెల్ నంబర్తో లాగిన్ అయి ..ఓటరు అభిప్రాయాన్ని షేర్ చేయవచ్చు. దీంతో పాటు ప్రతిపక్ష పార్టీ డిమాండ్కు మద్దతుగా ఫోన్ నంబర్ (9650003420)కు మిస్డ్ కాల్ ఇవ్వాలని రాహుల్ కోరారు.

**సర్టిఫికెట్ జారీ..** పోర్టల్లో పేరు నమోదు చేసుకున్న ప్రతిఒక్కరికి "నేను ఓటు చోరీ వ్యతిరేకం" అని రాసి ఉన్న సర్టిఫికెట్ లభిస్తుంది. ఈ సర్టిఫికెట్పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కోశాధికారి అజయ్ మాకెన్ సంతకాలు ఉంటాయి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బెంగళూరు సెంట్రల్ లోక్సభ నియోజకవర్గం పరిధిలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్లో జరిగిన అవకతవకలపై రాహుల్ గాంధీ ఇటీవల ఢిల్లీలోని కార్యాలయంలో ప్రెసెంటేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే.

## గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు..

### ఐదుగురు జర్నలిస్టులు మృతి..



గాజా : హమాస్ వేరివేతే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ సైన్యం భీకర దాడులు చేస్తోంది. తాజాగా.. తూర్పు గాజా నగరంలోని అల్–షిఫా ఆస్పత్రి సమీపంలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ప్రముఖ మీడియా సంస్థ అల్ జజీరాకు చెందిన ఐదుగురు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఆస్పత్రి మెయిన్ గేట్ బయట ఉన్న ప్రెస్ టెంట్ పై ఇజ్రాయెల్ దాడి చేసిందని అల్ జజీరా మీడియా సంస్థ తెలిపింది. ఈ ఘటనలో మొత్తం ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు అల్ జజీరా మీడియా సంస్థ జర్నలిస్టులు ఉన్నారు. మృతిచెందిన జర్నలిస్టుల్లో అల్ జజీరా కరస్పాండెంట్స్ అనాస్ అల్ షరీఫ్, మహమ్మద్ ఖ్రీకె, కెమెరామెన్లు ఇబ్రహీం జహీర్, మోమెన్ ఆలివా, మహ్మద్ నౌఫల్ ఉన్నారు. ఈ దాడులపై ఇజ్రాయెల్ మిలిటరీ ఓ ప్రకటన విడుదల చేసింది. దాడిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఐదుగురు జర్నలిస్టులు ఉన్నారు. వారిలో ఒకరు హమాస్ ఉగ్రవాది అని ఇజ్రాయెల్ మిలిటరీ పేర్కొంది. అనాస్ అల్ షరీఫ్ అనే వ్యక్తి ఆల్ జజీరా సంస్థలో చేరి జర్నలిస్టు ముసుగులో ఇజ్రాయెల్ పై దాడులకు కుట్రలు పన్నుతున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. గాజా నుంచి సేకరించిన పత్రాలు, ఉగ్రవాదుల శిక్షణ జాబితా, వేతన రికార్డులను పరిశీలించిన తరువాత అతడు హమాస్ ఉగ్రవాది అని నిర్ధరించినట్లు తెలిపింది. గాజాలో అత్యంత ధైర్యవంతులైన జర్నలిస్టుల్లో అనాస్ అల్ షరీఫ్ ఒకరని అల్ జజీరా పేర్కొంది. గాజా యుద్ధంపై ఫ్రంట్లైన్ రిపోర్టింగ్ చేసినందుకు అతన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ మిలిటరీ దాడులు చేసిందని, ఇజ్రాయెల్ చేసే వాదనకు ఆధారాలు లేవని హక్కుల న్యాయవాదులు తెలిపారు. ఈ దాడిని పాలస్తీనా జర్నలిస్టుల సంఘం తీవ్రంగా ఖండించింది.

## టర్కీలో భారీ భూకంపం

### కుప్పకూలిన భవనాలు.. ఇండ్ల నుంచి పరుగులు తీసిన ప్రజలు..



బలికెసిర్ ప్రావిన్సు : టర్కీలో భారీ భూకంపం సంభవించింది. టర్కీలోని బలికెసిర్ ప్రావిన్సులో 6.1 తీవ్రతతో ఈ భూకంపం సంభవించింది. దీనివల్ల 200 కిలోమీటర్లు దూరంలోని ఇస్తాంబుల్లోనూ భూమి కంపించింది. ప్రజలు ఇండ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. పలు ప్రాంతాల్లో ఇండ్ల పేకమేడల్లా కూలిపోయాయి. సిందిర్గి పట్టణంలో దాదాపు 16 భవనాలు కూలిపోయాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారు. వారిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టారు. అయితే, ఈ శిథిలాల కింద చిక్కుకొని ఒకరు మృతిచెందినట్లు సమాచారం. పూర్తిసమాచారం రావాల్సి ఉంది. మరోవైపు భూకంపం ధాటికి 29మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. శిథిలాలను తొలగించేందుకు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగారు. ఇవి రిక్టర్ స్కేలుపై అత్యధికంగా 4.6గా నమోదైనట్లు టర్కీ విపత్తు, అత్యవసర నిర్వహణ సంస్థ పేర్కొంది. దెబ్బతిన్న భవనాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించింది. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ తన 'ఎక్స్' ఖాతాలో స్పందించారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దేవుడు మన దేశాన్ని ఎలాంటి విపత్తు నుండి అయినా రక్షించుగాక అంటూ పేర్కొన్నారు. టర్కీలో తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. 2023లో 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా టర్కీలో 53,000 మందికి పైగా, ఉత్తర సిరియాలో 6,000 మందికి పైగా మరణించారు. గత నెల జులై మొదట్లో కూడా 5.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ సమయంలో ఒకరు మరణించగా, 69 మంది గాయపడ్డారు.

# 30 ఏళ్ల తర్వాత ఎన్నికలు

### సంచలనంగా మారిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక

కడప : పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తోంది. గడచిన మూడు దశాబ్ధాలుగా ఇక్కడ ఎన్నిక జరగకపోవడం, తొలిసారి ఎన్నికలు జరగనుండటంతో పులివెందుల నేడు హాట్ టాఫిక్గా మారింది. పులివెందుల అనగానే వైఎస్ ఫ్యామిలీ అడ్డా అనేది అందరికీ తెలిసిందే. దీంతో ఇక్కడ వారు ఎంత చెబితే అంతా అన్నట్లు జరుగుతుంది. ఈ క్రమంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరకు పులివెందులలో జడ్పీటీసీ ఎన్నికలు ఎప్పుడూ ఏకగ్రీవమే అయ్యాయి. 1995, 2001, 2006, 2021 ఇలా అన్ని ఎన్నికలు ఏకగ్రీవమే. అయితే 2016లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ అభ్యర్థిగా రమేష్ యాదవ్ నామినేషన్ దాఖలు చేసినప్పటికీ విత్డ్రా సమయంలో వైసీపీలో చేరడంతో ఎన్నిక నామమాత్రం అయింది. నాడు వైసీపీ అభ్యర్థి లింగమయ్య మొత్తం 8,500 ఓట్ల గాను 2,500 ఓట్ల మెజార్టీతో జడ్పీటీసీగా గెలుపొందారు. ఆ సమయంలో అభ్యర్థి బరిలో లేకున్నా 2016 పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ 2750 ఓట్లు సాధించింది. అంతకు ముందు1995, 2001, 2006 సంవత్సరాలలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇక్కడ జడ్పీటీసీలుగా ఏకగ్రీవంగా ఎన్నికవుతూ వస్తున్నారు. గత2021లో వైసీపీ అభ్యర్థి మహేశ్వరరెడ్డి సైతం ఏకగ్రీవంగా జడ్పీటీసీగా ఎన్నికయ్యారు.. అయితే మహేశ్వర్ రెడ్డి ఓ ప్రమాదంలో మృతిచెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది.. ఈ క్రమంలో ప్రస్తుతం ఏపీలో టీడీపీ అధికారంలో ఉండటంతో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో మొదటిసారిగా టీడీపీ తలపడుతోంది. జగన్ కంచుకోటను ఎలాగైన దక్కించుకోవాలనే పట్టుదలతో టీడీపీ పావులు కదుపుతుంది. ఈ ఎన్నికలు వైసీపీ, టీడీపీ ప్రతిష్టాత్మకంగా మారాయి.. ప్రస్తుతం పులివెందుల జడ్పీటీసీ పరిధిలో 10,601 ఓట్లు ఉన్నాయి అసెంబ్లీ ఎన్నికల్లో పులివెందుల జడ్పీటీసీ పరిధిలో టీడీపీకి 25 శాతం ఓటు బ్యాంకు నమోదైంది. 25 శాతం ఓటు బ్యాంకు ప్రకారం అంటే దాదాపు 2600 ఓట్లు మాత్రమే టీడీపీకి అనుకూలంగా ఉన్నాయి.. 2016 జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా టీడీపీకి 2600 ఓట్లు మాత్రమే వచ్చాయి.. అంటే ఎటు చూసినా పులివెందులలో టీడీపీకి పెద్దగా బలం లేదు. కానీ, అధికారం చేపట్టాక ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలే తమను గెలిపిస్తాయని తెలుగుదేశం నేతలు మాత్రం ధీమా వ్యక్తం చేస్తున్నారు.. వైసీపీ సిట్టింగ్ జడ్పీటీసీ స్థానాన్ని వదులుకునే ప్రసక్తే లేదని గట్టిగా ప్రయత్నాలు చేసింది. గన్ అడ్డాలో వైసీపీ అధినేతకు షాక్ ఇస్తుందా..? లేక ఓటమిని చవిచూస్తుందా..? అనేది ఈ నెల 14న తేలనుంది.

# పల్నాడు జిల్లాకు మంత్రివర్గంలో స్థానం దక్కేనా..!



- మంత్రిగా "యరపతినేని". ప్రయత్నాలు ఫలించేనా.. ● ఈసారి మంత్రి వర్గంలోకి మాస్ లీడర్..!
- పల్నాడు ప్రాంతానికి ఛాన్స్ దొరికే అవకాశం ● క్యాబినేట్‌లో "యరపతినేని" పేరు ప్రస్తావించిన అధిష్టానం..!

నేటిదినపత్రిక సూర్య, పల్నాడు/ గుంటూరు బ్యూరో: "మాస్ క్లాస్ కలగలిసిన లీడర్"గా పల్నాడు ప్రాంత ప్రజల అభిమానాన్ని చూరగొన్న పల్నాటి పులి.. అభిమానులు "మంచికల్లు శీను"గా గురజాల నియోజకవర్గ ప్రజలు "పెద్దన్న"గా పార్టీ నాయకులు "శీనన్న"గా అభిమానంతో పిలుచుకునే గురజాల శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావును మంత్రి వర్గ విస్తరణలో భాగంగా మంత్రి పదవి వరించబోతోందన్న ప్రచారం పల్నాడు ప్రాంతంలో ఇటీవల జోరుగా వినిపిస్తోంది. ఈ నెల 6వ తేదీన జరిగిన మంత్రివర్గ విస్తరణలో పలనాడు ప్రాంతం నుంచి యరపతినేని శ్రీనివాసరావుకు క్యాబినెట్లో బెర్త్ ఖాయమైందన్న వార్తలు వినవస్తున్నాయి. యరపతినేనికి మంత్రి పదవి ఖాయం అన్న వార్తల నేపథ్యంలో పల్నాడు వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు....1994వ సంవత్సరంలో ఊహించని విధంగా గురజాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన యరపతినేని శ్రీనివాసరావు ఆనాటి నుంచి ఈనాటి వరకు వెనుతిరిగి చూడలేదు. ఇప్పటి వరకు గురజాల నియోజక వర్గం నుంచి తెలుగుదేశం పార్టీ యరపతినేనిని మినహా మరో అభ్యర్థిని రంగంలోకి దించలేదంటే.. యరపతినేనిపై అధిష్టానానికి ఉన్న నమ్మకం స్పష్టం అవుతుంది. ఇప్పటికి ఏడు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగిన యరపతినేని, గురజాల నియోజక వర్గ ఓటర్ల మనసును గెలుచుకొని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఆయనను మంత్రి పదవి వరించాల్సి ఉండగా కుల సమీకరణల నేపథ్యంలో ఆయనకు అవకాశం దక్కలేదు. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రలో 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో పార్టీ సీనియర్ నేతగా ఆయనను పలనాడు ప్రాంతం నుంచి మంత్రి పదవి వరిస్తుందని ప్రతి ఒక్కరూ భావించినప్పటికీ.. అదే కుల సమీకరణ ఆయనకు అడ్డు తగిలిందని చెప్పవచ్చు. పల్నాడు ప్రాంతంలో ఇతర రాజకీయ పార్టీల నాయకుల వైఖరికి భిన్నంగా ప్రత్యేకమైన రాజకీయ శైలితో అభిమానులను చూరగొన్న యరపతినేనికి ఒక అభిమాన జన సైన్యం ఉందనే చెప్పవచ్చు. ఆపదలో అన్నా అంటే చాలు ఆదుకునే మనస్తత్వం.. మాట మీద నిలబడే నైజం.. పలనాడులో అత్యంత అవసరమైన దమ్ము, ధైర్యం మెండుగా ఉన్న యరపతినేనికి అభిమానులు సైతం అంతకు మించిన సంఖ్యలో ఉన్నారనేది నిర్వివాదాంశం.

మాచర్ల, గురజాల అసెంబ్లీ నియోజక వర్గాలు ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఈ ప్రాంత ఎమ్మెల్యేలకు మంత్రి వర్గంలో స్థానం దక్కలేదు. అయితే గతంలో గురజాల నుంచి యరపతినేనికి మంత్రి వర్గంలో స్థానం దక్కుతుందని పల్నాడు ప్రాంతవాసులు భావించారు. అయితే ఇప్పటి వరకు పల్నాటి ప్రాంత వాసుల ఆశలు నెరవేరలేదు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో వెన్ను చూపని నేత.. పార్టీకి కష్టకాలంలో అండగా నేనున్నానంటూ ముందుకు వచ్చిన నేత.. యరపతినేని శ్రీనివాసరావును మంత్రి వర్గంలోకి తీసుకోవాలని పల్నాటి ప్రాంత వాసులు కోరుతున్నారు. ఈ ప్రాంతానికి మంత్రి పదవి దక్కితే వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు, ఈ ప్రాంతానికి మంత్రి పదవిలో స్థానం కల్పించిన ఘనత మొట్ట మొదటగా తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నది అధిష్టానం ఆలోచించాలి అనేది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మనోగతంగా ఉంది. విజయానికి పొంగి పోకుండా.. అపజయానికి కృంగి పోకుండా.. నియోజక వర్గాన్ని వదిలి పోకుండా.. ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటూ, తెలుగుదేశం పార్టీ జెండా గురజాల నియోజక వర్గంతో పాటుగా.. పల్నాడు ప్రాంతంలో రెపరెపలాడేందుకు కృషి చేసిన గురజాల నియోజక వర్గ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావుకు అధిష్టానం మంత్రి వర్గంలో స్థానం కల్పించే విషయంలో ప్రతిసారి అన్యాయమే చేస్తుందన్న భావన కార్యకర్తలను తీవ్ర మనోవేదన గురి చేస్తుంది. ఈ దఫా ఎట్టి పరిస్థితుల్లో తమ నాయకుడు, పల్నాటి ముద్దుబిడ్డ యరపతినేనికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాల్సిందే అంటూ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బహిరంగంగా డిమాండ్ చేస్తున్నారు. అయితే మంత్రి వర్గ విస్తరణలో భాగంగా యరపతినేని శ్రీనివాసరావు పేరును పార్టీ అధిష్టానం పరిశీలిస్తుందని వార్తలు విన వస్తుండటంతో అభిమానులు హర్షాతిరేకలు వ్యక్తం చేస్తున్నారు. గురజాల, మాచర్ల అసెంబ్లీ నియోజక వర్గాల ఏర్పాటు అనంతరం మంత్రి వర్గ విస్తరణలో గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావుకు స్థానం దక్కితే.. పల్నాడు ప్రాంతం నుంచి తొలిసారి మంత్రిగా స్థానం దక్కించుకున్న రికార్డు ఆయనకే దక్కుతుంది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. కార్యకర్తలతో మమేకమవుతూ.. అటు పార్టీని ఇటు నాయకత్వాన్ని ముమ్మందుకు నడిపిస్తున్న యరపతినేనికి ఈ దఫా మంత్రి పదవి దక్కడం ఖాయమని ప్రతి ఒక్కరూ నమ్ముతున్నారు. అయితే పల్నాడు ప్రాంత తొలి మంత్రిగా "యరపతినేని" రికార్డులకు ఎక్కుతారా..? అనే విషయం తేలాలంటే మంత్రి వర్గ విస్తరణ వరకు వేచి చూడాల్సిందే.

# కుండ పోతగా వర్షం



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావం వల్ల గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్., కృష్ణాజిల్లాలో సోమవారం భారీ వర్షం కురిసింది. మరో నాలుగు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం అవకాశం ఉందని వాతావరణ శాఖ కేంద్రం వెల్లడిస్తోంది.ఆంధ్రప్రదేశ్లో రానున్న ఆరు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. బుధవారం (ఆగస్టు 13) నాటికి వాయువ్య బంగాళాఖాతం, దానికి అనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి భారీ వర్షాలు కురిసే అవకాశం సోమవారం, పల్నాడు గుంటూరు జిల్లాలో కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయంగా మారాయి ఈ వాయుగుండం. బలపడి తీవ్ర అల్పపీడనంగా మారే సూచనలు ఉన్నాయని తెలిపింది. ఈ ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని పేర్కొంది. గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.ఇదిలాఉంటే, దక్షిణకోస్తాంధ్ర మీదగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ ప్రభావంతో సోమ, మంగళవారాల్లో (ఆగస్టు 11,12) రాష్ట్రంలో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద,శిథిలావస్థలో ఉన్న భవనాలు,హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించింది. బుధవారం నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ ప్రభావంతో బుధ,గురువారల్లో దక్షిణ కోస్తాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.ఇక, ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం రోజున రాయలసీమలోని పలుచోట్ల, కోస్తాలోని కొన్ని చోట్ల వర్షాలు కురిశాయి. అయితే నేటి నుంచి కోస్తాంధ్రలో వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు. పశ్చిమ వాయువ్య గాలుల ప్రభావంతో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొన్నారు.

అల్పపీడనం ప్రభావంతో ఆగస్టు 12న కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆగస్టు 13న గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆగస్టు 14న ప్రకాశం, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం తెలిపింది. ఇక, ఈ నెల 13న ఏర్పడనున్న అల్పపీడనం తర్వాత ఇదే నెల మూడో వారంలో మరో అల్పపీడనం ఉత్తరాంధ్రకు సమీపంలో ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

# మండల కేంద్రాల్లో బార్‌లుగా మారిన మద్యం దుకాణాలు

- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ..! ● రాష్ట్రవ్యాప్తం వాడ వాడలా వెలుస్తున్న. బెల్ట్ షాపులు
- బెల్ట్ తీయాలంటే గడగడలాడుతున్న ఎక్సైజ్ శాఖ ● లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న వైనం

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : రాష్ట్రంలో మద్యం ఏరులైపాడుతోంది. పల్లె పట్టణం, అనే తేడా లేకుండా వాడవాడలా, వీధి వీధిలో బెల్ట్ షాపులు ఆవిర్భవిస్తున్నాయి. అధికార పార్టీ నేతల కను సన్నల్లోనే మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నాయి. దీంతో పాటు మండల కేంద్రాల్లో మద్యం షాపులు ఉన్నచోట డోర్లు తీసి ఎంచక్కా బార్లుగా మార్చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా మామూలుగా మరిగిన ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులను తొలగించటం లేదు. దీనికి కారణం బెల్ట్ షాపుల్లో తెదేపా ద్వితీయ శ్రేణి నాయకులు భాగస్వాములు కావటమేనని చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మద్యం షాపులు, బెల్ట్ షాపుల వెనుక అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధుల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. అందుగలడు.. ఇందు లేడని.. సందేహము వలదు సర్వచక్రూపగతిన్.. ఎందెందు వెతికి చూచిన.. అందందే గలడు దానవాగ్రణి వింటే.. ఈ పద్యం ఎక్కడో విన్నట్టు ఉంది కదూ.. భక్త . సినిమాలో హిరణ్యకశ్యపుడు తన కుమారుడైన భక్త ప్రహ్లాదుని ప్రశ్నించినప్పుడు నారాయణుని గురించి ప్రహ్లాదుడుచెప్పిన పద్యం ఇది.

ఇప్పుడు రాష్ట్రంలో మద్యం షాపుల పరిస్థితి కూడా ఇదేవిధంగా తయారయింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో మద్యం వ్యాపారం ద్వారా లక్షలు కోట్ల రూపాయలు గడించిన మద్యం వ్యాపారులు ఈసారి కూడా అదే లాభాలు సంపాదించవచ్చని సంబరపడ్డారు. బ్రాందీ షాపుల కోసంఎగబడి మరీ టెండర్లు వేశారు. ప్రభుత్వం విధించిన అధిక మొత్తాన్ని చెల్లించారు. షాపులు మంజూరైన ఒక్కరోజులోనే బ్రాందీ షాపులను ఏర్పాటు చేసుకున్నారు. తీరా చూస్తే.. తాము ఆశించిన కమిషన్ అందకఉక్కిరి బిక్కిరి అవుతూ పల్లెల్లో బెల్ట్ షాపులకు తెర లేపారు. పల్లెపల్లెకు మద్యం చేరుస్తున్నారు. మారుమూల పల్లెలను సైతం కిక్కెక్కేలా చేస్తున్నారు. ఈ విషయంలో లంచాలతో ఎక్సైజ్ శాఖ కళ్లకు గంతలు కట్టారు. వారి పని వారు కానిచ్చేస్తూ ప్రభుత్వ మద్యం పాలసీకి అటు ఎక్సైజ్ అధికారులు బ్రాందీ షాపుల యజమానులు తూట్లు పొడుస్తున్నారు. నేటి వరకు ఇసుక ద్వారా చెడ్డ పేరు మూటగట్టుకున్న కూటమి ప్రభుత్వం.. ఇప్పుడు ఊరూరా వెలిసిన బెల్ట్ షాపులతో గంపెడు చెడ్డ పేరును మూటగట్టుకునేలా చేస్తున్నారు.

**ఈ నేరం ఎవరిది?**

బ్రాందీ షాపులను పెట్టుకున్నాం నాలుగు రూపాయలు సంపాదించవచ్చునుకున్నాం. కానీ మా పరిస్థితి తలకిందులైంది. క్రింది స్థాయిలో ఉన్న అధికారి పార్టీ నేతనుంచి పై స్థాయిలో ఎమ్మెల్యేల వరకు మేం చెప్పినంత వాళ్ల చేతులు గడపాల్సిందే. ఆదాయం రావాలంటే బెల్ట్ షాపులు నడపక తప్పడం లేదు. ఒక బ్రాందీ షాపులను వార్లుగా మార్చుకోవడం తప్పేంది అని ప్రశ్నిస్తున్నారు. అందుకే మేం బతకడానికిమా పని మేము చేస్తున్నాం. ఈ నేరం మాది కాదు..వారిది. అంటూ మద్యం షాపు యజమానులు ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబడుతున్నారు. గతంలో టీడీపీ అవలంబించిన మద్యం పాలసీ ప్రకారం లిక్కర్ వ్యాపారం లాబదాయకంగా ఉంటుందని భావించామని తీరా ప్రభుత్వం కమిషన్ తగ్గించడంతో తాము ఈ పరిస్థితికి అలవాటు పడాల్సి వచ్చిందని.. ఈ తప్పు మాది కాదు ప్రభుత్వానిదేనని ఎక్సైజ్ శాఖ కూడా ప్రభుత్వంలో భాగమేనని కొంతమంది లిక్కర్ వ్యాపారులు చెప్పకనే చెబుతున్నారు. బ్రాందీ షాపుల మంజూరులో ఒక్కొక్క షాపుకు దరఖాస్తు రుసుము రూ.2 లక్షలను కూడా లెక్కచేయకుండా కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు పెట్టారు. లాటరీ పద్ధతిలో ఎంపిక చేయబడిన సంఖ్య ప్రకారమే బ్రాందీ షాపులు మంజూరయ్యాయి. అంతే.. ఇక లాభాలు కుమ్మేయవచ్చని బ్రాందీ షాపుల యజమానులు ఒకే ఒక్క రోజులోనే హడావుడిగా షాపులను తెరిచేశారు. రోజువారి జరిగిన వ్యాపారంలో 20 శాతం లాభాలను సంపాదించి అనతి కాలంలోనే లక్షల రూపాయలు పోగేయవచ్చని ఆశపడ్డారు. ఈ క్రమంలో ఏడాదికి ఒక్కో షాపుకు రూ.50 లక్షలు చెల్లించాలని ప్రభుత్వం నిబంధన విధించింది. అయినా సరే.. దానిని మించి లాభం సంపాదించవచ్చని ఆశించిన మద్యం వ్యాపారులు ఆ తర్వాత తమకు వచ్చే కమిషన్ను చూసి కంగుతిన్నారు. ప్రభుత్వం కేవలం 9 శాతమే కమిషన్ ఇస్తున్నట్టు తెలిసి లబోదిబోమంటూ తలలు బాదుకున్నారు. ఈ ప్రకారం అయితే రోజుకు ప్రతి షాపుకురూ.2 లక్షల వ్యాపారం జరిగినా వచ్చే లాభం రోజుకు 18 వేల రూపాయలు. నెల అంతా కలిపితే సరాసరిన ఐదు లక్షల 40 వేల రూపాయల లాభం ఉంటుంది. ఏడాదికి ఒక బ్రాందీ షాపు గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వానికి 50 లక్షల రూపాయలు చెల్లించాలి. ఈ ప్రకారం ఏడాదికి వచ్చే లాభం సుమారు ఇంచుమించుగా 65 లక్షల రూపాయలు ఉంటుంది. ఇందులో 50 లక్షలు ప్రభుత్వానికి చెల్లిస్తే మిగిలేది కేవలం 15 లక్షల రూపాయలు మాత్రమే. గాంధీ షాప్ దరఖాస్తులు రెండు లక్షల రూపాయల చెల్లించలేని కొందరు ఓ బ్రాందీ షాపుకు పదిమంది భాగస్వాములై దరఖాస్తులు వేశారు. ఈ ప్రకారం వాళ్ళ లాభం చూస్తే ఏడాది అంతా కలిపితే ఒక్కొక్కరికి ఒకటిన్నర లక్షల రూపాయలు మాత్రమే వస్తుంది. ఈ లెక్కలు రోజుకు రెండు లక్షల రూపాయల వ్యాపారం జరిగే షాపులకు మాత్రమే వర్తిస్తుంది. కానీ పట్టణాల్లో కాకుండా గ్రామీణ ప్రాంతాలైన మండల కేంద్రాల్లో ప్రస్తుతం ఒక్కొక్క షాపు 50 వేల నుంచి ఒకటిన్నర లక్ష రూపాయలకు మాత్రమే వ్యాపారం జరుగుతున్నట్టు మద్యం వ్యాపార వర్గాల సమాచారం. అంటే నూటికి 90% బ్రాందీ షాపులు రోజుకు 1.50 లక్షల రూపాయల వ్యాపారం జరిగేలా ఉన్నాయనితెలుపుతున్నారు. దీంతో తమకు నష్టాలు వాటిల్లుతాయని ఆందోళన చెందిన బ్రాందీ షాపుల యజమానులు రెండు నెలల తర్వాత తాము నష్టాల నుంచి గట్టెక్కే మార్గాలను ఎంచుకున్నారు. ఇంకేముంది బెల్ట్ షాపులు పెడితే తప్పపాము నష్టాల నుండి గట్టెక్కలేమని నిర్ణయించుకున్నారు. అంతే.. ఎక్సైజ్ శాఖ అధికారులను అమ్యమ్యాలతో వశపరచుకున్నారు.ఇక పల్లెలపై ప్రయాణం చేశారు. ప్రతి పల్లెలోనూ బెల్ట్ షాపులు ఉండేలాఏర్పాట్లు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా తమకు అందే మామూళ్ళతో కళ్ళు మూసేసుకున్నారు. ఇంకేముంది..ప్రతి పల్లెలోనూ బెల్ట్ షాపులు అవతరించాయి.

**ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ శాఖ..!?**

రాష్ట్రవ్యాప్తంగా మద్యం వ్యాపారంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మద్యం పాలసీని కాపాడాలనే ఆదేశాలు ఎక్సైజ్ శాఖకు పుష్కలంగా ఉన్నా.. బ్రాందీ షాపుల నుంచి అదనంగా వస్తున్న ఆదాయంతో ప్రభుత్వ మద్యం పాలసీకి అడుగడుగునా తూట్లు పడటానికి అధికారులే కారణమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి.





తెలిసో తెలియకో.. మద్యం వ్యాపారంలో దిగిన కొంతమంది కొత్త వ్యాపారులను గట్టెక్కించడానికి ఎక్సైజ్ శాఖ కూడా కొంత సహకరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో పనిచేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులకు అందే జీతాలు కన్నా.. లిక్కర్ షాపుల నుంచి వచ్చే మామూళ్ళ ఆదాయం రెట్టింపుగా ఉండడంతో కాస్త కళ్ళు మూసుకుంటే ఏమవుతుందిలే.. అని వారు రాజీ పడుతున్నారని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి అధిక లాభాలు ఆశించిన మద్యం వ్యాపారులు ప్రస్తుతం అందుతున్న కమీషన్లు తమనెక్కడ నష్టాల్లో తోచివేస్తాయానే ఆందోళన పడి బెల్టు షాపులకు తెరలేపడంతో బ్రాందీ షాపుల వ్యాపారాలు మూడు పూలు ఆరు కాయలుగా సాగుతున్నాయి.

**మద్యం దుకాణాలా..? బార్ లా..?**

ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పలు మద్యం దుకాణాల నిర్వాహకులు వైన్ షాపుల వద్ద అనధికారిక పర్మిట్ రూములను ఏర్పాటు చేశారు. ఆయా దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసిన వ్యక్తులు దుకాణ నిర్వాహకులు ఏర్పాటు చేసిన రూములలో మద్యం సేవిస్తున్నారు. ఇది అందరికీ కనిపిస్తున్న బహిరంగ రహస్యం. అయితే ఎక్సైజ్ అధికారులకు మాత్రం ఇదంతా కనిపించడం లేదు. మద్యం దుకాణాల నిర్వాహకులు అందించే మామూళ్ల మత్తులో ఉండడంతోనే ఆ అధికారులకు సిట్టింగ్ రూములు కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇవి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎక్సైజ్ మద్యం దుకాణాలా..? లేక బార్లా..? అని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా, రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అనేక దుకాణాల వద్ద సిట్టింగ్ రూములు ఏర్పాటు చేశారు. దీంతో కొన్ని చోట్ల గొడవలు కూడా జరుగుతున్నాయి.

**లైసెన్స్ షాపులు గోరంత్..బెల్ట్ షాపులు కొండంత్..**

అన్ని జిల్లాల్లో ఎటు చూసినా వ్యాప్తంగా లైసెన్స్ షాపులు గోరంతా ఉంటే.. బెల్ట్ షాపులు కొండంత ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. జిల్లా అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఈ పరిస్థితి దాపురించిందని మేధావులు భావిస్తున్నారు. సాక్షాత్తు సిఎం చంద్రబాబు బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తాం అని చేసిన వ్యాఖ్యలు ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఎక్సైజ్ అధికారులు

**వ్యవహరిస్తున్న తీరు**

ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయని చెప్పక తప్పదు. కూటమి ప్రభుత్వం సరైన రీతుల వ్యవహరించి ఎక్సైజ్ ను దారిలో పెట్టకపోతే భవిష్యత్తులో ప్రభుత్వంపై మరింత తీవ్రస్థాయిలో ఈ మచ్చ అనే అవకాశం ఉందటంలో ఎలాంటి సందేహం లేదు.

## డిజిటల్ పంటల సర్వే

# ఈ పంటలో నాణ్యమైన సమాచారం నమోదు చేయాలి

### వ్యవసాయ సంచాల కులు డిల్లీ రావు వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : భూకమతాలను పంట సాగు ఉన్నా లేకపోయినా తప్పనిసరిగా సర్వేలో నమోదు చేయాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు చెప్పారు.డౌన్ లోడ్ చేసుకున్న వెబ్లాండ్ డేటాను పాలనా పరంగా ,సాంకేతికంగా పెండింగ్ లో ఉన్న గ్రామస్థాయి రైతు సేవా కేంద్ర సిబ్బందికి త్వరగా కేటాయించి అనుసంధానించాలాన్నారుఅన్ని రకాల సాగుపంటలకు నీటి నిర్వహణ పద్ధతి మరియు నీటి సరఫరా పద్ధతులను నమోదు చేయాలి ఈ –కేవైసి ద్వారా వేలి ముద్రలు ప్రస్తుతం తప్పనిసరి కాదన్నారు సోమవారం రాష్ట్రములోని అన్ని జిల్లాల లోని గ్రామ స్థాయి రైతు సేవా కేంద్రాల సహాయకుల వరకు ఉన్న వ్యవసాయ అధికారులు,ఉద్యాన అధికారులు ,పట్టు శాఖ అధికారులతో ఈ పంట వ్యవసాయ డిజిటల్ అప్లికేషన్.పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . తిరుత ఆయన మాట్లాడుతూ రాష్ట్రములోని వెబ్లాండ్ లో ఉన్న భూ కమతాల మొత్తం దేవాలయ భూముల వివరాలు) కాకుండా మిగిలిన సమాచారం అంతా డౌన్ లోడ్ చేసుకోవటం జరిగిందని తెలిపారు.లిడిజిటల్ పంటల సర్వే ఈ పంటలో నమోదు అయ్యే పంటల సాగు సమాచారం ,నీటి నిర్వహణ ,భూ కమతాల సాగు పరిస్థితి స్థాయి తదితర విషయాలు అత్యంత కీలకం అని తెలిపారు. రైతుకు ప్రత్యక్షముగా ,పరోక్షంగా పలువిధాల మేలు చేసే రాష్ట్ర ,కేంద్ర వ్యవసాయ ప్రభుత్వ పథకాలకు లిఈ పంటలి డేటా సమాచారం అతి ముఖ్యమైన అంశము కాబట్టి క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత అప్రమత్తతో నాణ్యమైన రైతుల సమాచార డేటాను సేకరించి ప్రభుత్వానికి అందించాలని తెలిపారు .బహువార్షిక ఉద్యాన పంటలను తప్పనిసరి చేయాలన్నారు ఈ సంవత్సరము నమోదు చెయ్యాలని . సూచించారు ఉద్యాన పంటలలో అంతర పంటలను నమోదు చేసినప్పుడు భూ విస్తీర్ణం తిరిగి నమోదు అవ్వకుండా జాగ్రత్త వహించాలని కోరారు .గట్ల మీద,చేనులో ఉన్న పండ్ల మొక్కలను కూడా నమోదు చెయ్యాలని తెలిపారు లి ఉద్యాన పంటల నమోదు విషయములో ఆ పంటల రకాలను కూడా నమోదు చేయాలని డైరెక్టర్ ఉద్యాన శాఖ శ్రీనివాసులు తెలిపారు .చిత్తూరు జిల్లాలో మామిడి తోతాపురి రకము విక్రయం లో సరైన సమాచారం లేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు .డిల్లీ రావు మాట్లాడుతూ అన్ని రకాల సాగుపంటలకు ఇప్పటివరకు 165,843 రైతులతో 4,41,627 ఎకరాల విస్తీర్ణంలో లిఈ పంటలి నమోదు చేయడం జరిగింది అని, వీటిని వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ పంట సాగు వివరాల నమోదులో దిగువున ఉన్న జిల్లాలను ,డివిజన్ లను ,మండలాలను ,రైతు సేవా కేంద్రం స్థాయి వరకు సమీక్ష జరిపారు . వివిధ డిజిటల్ అప్లికేషన్ల పై సూక్ష్మ స్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పురుగుల నిఘాయాప్ ను ప్రస్తావిస్తూ జిల్లాలలోని అన్ని తరగతుల వ్యవసాయ అధికారులు వారం లో ఒకరోజు తప్పనిసరిగా పురుగుల/తెగుళ్ల ఉధృతి ఎక్కువ వున్న ప్రాంతాలలో పర్యటించి ,వాటి పూర్తి వివరాలను సంబంధిత యాప్ లో నమోదు చెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపువ్యవసాయ సంచాలకులు విజయ లక్ష్మి,ఉద్యాన అదనపు సంచాలకులు వెంకటేశ్వర రావు,హరనాథ్ రెడ్డి ,సూపరిండెంట్ ఇంజనీర్ బాలసుబ్రమణ్యం, నిక్ అధికారిని శ్రీమతి స్వాతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు .

# ప్రతీ రాష్ట్రం నుంచి ప్రత్యేక నివేదిక రావాలి

- చీఫ్ సెక్రటరీలతో వీడియో సమావేశం
- కేంద్ర కేబినెట్ కార్యదర్శి టివి.సోమనాధన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆగష్టు:త్వరలో జరగనున్న 5వ జాతీయ చీఫ్ సెక్రటరీల సమావేశం ఏర్పాట్లు మరియు వివిధ చట్టాల డీ రెగ్యులేషన్ తదితర అంశాలపై సోమవారం ఢిల్లీ నుండి కేబినెట్ కార్యదర్శి టివి.సోమనాధన్ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు,కేంద్ర పాలిత ప్రాంతాల అడ్మినిస్ట్రేటర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కేబినెట్ కార్యదర్శి సోమనాధన్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న 5వ జాతీయ చీఫ్ సెక్రటరీల సమావేశానికి సంబంధించి ఏర్పాట్లలో భాగంగా గత సమావేశానికి చెందిన ఫీడ్ బ్యాక్ నివేదికలను కంపైల్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు.అలాగే రానున్న సమావేశానికి ప్రతి రాష్ట్రం నుండి స్టేట్ స్పెసిఫిక్ అంశాలకు సంబంధించి 5 స్టేట్ స్పెసిఫిక్ నివేదికలను సమర్పించాలని అన్నారు. వివిధ నివేదికలను కంపైల్ చేసి అప్లోడ్ చేసేందుకు వీలుగా ఇంకా కొన్ని రాష్ట్రాలు నోడలు అధికారిని నియమించలేదని వెంటనే నియమించాలని కేబినెట్ కార్యదర్శి సోమనాధన్ ఆదేశించారు.

అనంతరం దేశవ్యాప్తంగా వివిధ చట్టాల డీరెగ్యులేషన్ పర్యవేక్షణకు నియమించబడిన కేబినెట్ డీరెగ్యులేషన్ సెల్ ద్వారా ఇప్పటి వరకు చేపట్టిన చట్టాల సరళీకరణ ప్రక్రియను కేబినెట్ కార్యదర్శి సోమనాధన్ సిఎస్ లతో సమీక్షించారు.ఈసమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఇప్పటికే 21 అంశాలకు సంబంధించి నివేదికలను సమర్పించామని తెలిపారు.ఈసమావేశంలో హెూం,ఎంఎయుడి శాఖల ముఖ్య కార్యదర్శులు కుమార్ విశ్వజిత్, ఎస్.సురేశ్ కుమార్,ఐఅండ్ఐ కార్యదర్శి .ఎన్.యువరాజ్,ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్, లేబర్ కమీషనర్ శేశగిరి బాబు,న్యాయశాఖ అదనపు కార్యదర్శి సునీత తదితర అధికారులు పాల్గొన్నారు.

# తుంగ భద్ర వారియర్స్‌పై అమరావతి రాయల్స్ అద్భుత విజయం



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : తుంగభద్ర వారియర్స్ పై అమరావతి రాయల్స్ ఐదు వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది మొదట బ్యాటింగ్ చేసిన తుంగభద్ర వారియర్స్ నిర్ణత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేయగా 189 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో జరిగిన అమరావతి రాయల్స్ 19.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 193 పరుగులు సాధించి లక్ష్యాన్ని చేదించి 5 వికెట్ ల తేడా తో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ -4 లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్ -6 లో కాపిటల్స్ అమరావతి రాయల్స్ తుంగభద్ర వారియర్స్ తోలపడ్డాయి. ఈ మ్యాచ్ లో టాస్ ఓడిపోయి తొలిత బ్యాటింగ్ చేసిన తుంగభద్ర వారియర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 188 పరుగులు సాధించింది తుంగభద్ర వారియర్ జట్టులో ప్రశాంత్ 39 బంతులలో 3 సిక్సులు 3 ఫోర్ ల సహాయంతో 59 పరుగులు సాధించగా , కెవి శశి కాంత్ 16 బంతులలో 3 సిక్సులు 1ఫోర్ సహాయంతో 36 పరుగులు, కే. ఆనంద్ 17 బంతుల్లో 3 సిక్స్ ల సహాయంతో 32 పరుగులు , జట్టు కెప్టెన్ మనుదీప్ 29 బంతుల్లో 2 ఫోర్ లతో 28 పరుగులుయ్ సాధించి జట్టు గౌరవప్రదమైన స్కోర్ సాధించడం లో కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా క్యాపిటల్ అమరావతి రాయల్స్ జట్టు బౌలర్లు జి.మల్లికార్జున 2 రెండు, కార్తీక్ రామన్ 2 రెండు వికెట్లు పడగొట్టగా బండారు అయ్యప్ప , బి.వినయ్ కుమార్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు.అనంతరం 189 పరుగుల విజయలక్ష్యం తో బరిలో దిగిన అమరావతి రాయల్స్ ఆరంభంలో త్వర త్వరగా వికెట్లు కోల్పోయి 35 పరుగులకు 3 వికెట్లు నష్టపోగా 4వ వికెట్ కు శ్రీరామ్ వెంకట రాహుల్ , ఎర్ర సందీప్ లు 56 బంతుల్లో 76 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని అందించారు. వీరితో పాటు మ్యాచ్ చివర్లో ఎస్ డి ఎన్ వి ప్రసాద్, పెన్మత్స పాండురంగరాజు 23 బంతులలో 73 పరుగులతో భాగస్వామ్యం నమోదు చేసి జట్టు విజయాన్ని ఖరారు చేశారు. 35 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో ఉన్న కాపిటల్స్ అమరావతి రాయల్స్ ను శ్రీరామ్ వెంకట రాహుల్ 37 బంతులలో 6 సిక్స్ లు 2 ఫోర్ లతో 61 పరుగులు, ఎర్ర సందీప్ 31 బంతులలో 1 సిక్స్ 3 ఫోర్ లతో 33 పరుగులు ఎస్ డి ఎన్ వి ప్రసాద్ 19 బంతులలో 4 సిక్సులు , 2 ఫోరులతో 42 పరుగులు సాధించగా చివరిలో బ్యాటింగ్ దిగిన పెన్మాత్స పాండురంగరాజు కేవలం 12 బంతుల్లో 4 సిక్స్ లు, 2 ఫోర్ ల సహాయంతో 39 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడి మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే కాపిటల్స్ అమరావతి రాయల్స్ ను విజయతీరాలకు చేర్చాడు.

తుంగభద్ర వారియర్స్ బౌలర్లలో కె.వి.శికాంత్ 2 వికెట్లు సౌరబ్ కుమార్, తోషిత్ యాదవ్, చీపురుపల్లి స్టీఫెన్ ఒక్కొక్క వికెట్లు తీసుకున్నారు. అత్యధిక వేగంగా 12 బంతులలో 39 పరుగులు చేసిన పెన్మత్స పాండురంగరాజుకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.పెన్మత్స పాండురంగరాజుకు మెడల్, పదివేల రూపాయల చెక్కును ఎసీఏ కౌన్సిలర్ విష్ణు దంతు అందించారు. పవర్ ఫుల్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్నపెన్మత్స పాండురంగరాజుకు కు కంకటాల గ్రూప్ ఎమ్.డి కంకటాల మల్లిక్ పదివేల రూపాయల చెక్కును అందించారు. బెస్ట్ ఎకానమీ అవార్డ్ అందుకున్న సి.సిద్దార్థ కు పదివేల రూపాయల చెక్కు ఎపీఎల్ గవర్నింగ్ సభ్యులు అస్కార్ వినోద్ అందించారు. క్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న మహీప్ కుమార్ కు పదివేల రూపాయల చెక్కు అమరావతి రాయల్స్ సి.ఈ.వో సాయి యశ్వంత్ అందించారు .

**తుంగభద్ర వారియర్స్ స్కోర్ వివరాలు :**

ఎమ్.శ్రీ. సామన్యు దత్తు 2 (6 బంతులు), సి.ఆర్.జ్ఞానేశ్వర్ 8 (7బంతులు 1ఐ4), కె.మహీప్ కుమార్ (కెప్టెన్ ) 28 (29 బంతులు 1ఐ4) , డి.బి. ప్రశాంత్ 59 (39 బంతులు 3ఐ6 3ఐ4), గుత్తా రోహిత్ 10 (5 బంతులు 1ఐ6), కంచెర్ల ఆనంద్ జోశయ్య 32 (17 బంతులు 3ఐ4 ), కె.వి. శశికాంత్ 36 (16 బంతులు 3ఐ6 1ఐ4) నాటౌట్ , చెన్ను సిద్ధార్థ 7 (2 బంతులు 1ఐ6)

**ఎక్స్ట్రాలు :** వైడ్స్ -4 , నో బాల్స్ -1, లెగ్ బైస్ -1

క్యాపిటల్ అమరావతి రాయల్స్ బౌలింగ్ వివరాలు

జి.మల్లికార్జున 4-32-2

బండారు అయ్యప్ప 4-37-1

బి సంతోష్ కుమార్ 4-33-0

బి.ఎస్.వినయ్ కుమార్ 4-35-1

ఐ కార్తీక్ రమణ్ 4-50-2

**క్యాపిటల్ అమరావతి రాయల్స్ బ్యాటింగ్ వివరాలు :**

హనుమ విహారి 9 (10 బంతులు 1ఐ4 ), కె.కరణ్ షిండే 6 (4 బంతులు), ఎమ్. ప్రశాంత్ 2 (2 బంతులు), ఎస్.వి.రాహుల్ 61 (37 బంతులు 6ఐ6 2ఐ4 ), వై సందీప్ 33 (31 బంతులు 1ఐ6 3ఐ4 ), ఎస్.డి.ఎన్.వి ప్రసాద్ (వికెట్ కీపర్) 42 (19 బంతులు 4ఐ6 2ఐ4) నాటౌట్ , పి పాండురంగరాజు 39 (12 బంతులు 4ఐ6 2ఐ4) నాటౌట్

**తుంగభద్ర వారియర్స్ బౌలింగ్ వివరాలు**

సి.హెచ్. స్టీఫెన్ 4-47-1

ఎమ్.తోషిత్ యాదవ్ 4-45-1

కె.వి.శశికాంత్ 4-39-2

చెన్ను సిద్ధార్థ 4-20-0

సౌరబ్ కుమార్ 3-36-1

# మెగా డిఎస్‌సి ఫలితాలు విడుదల





అమరావతి : ఏపీ మెగా ఎస్ సిఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలను https://apdsc.apcfss.inలో తెలుసుకోవచ్చు. 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎస్ సి నిర్వహించిన సంగతి తెలిసిందే.

ఈ ఫలితాలు విడుదలైన వెంటన ఏం చేయ్యాలంటే..?అభ్యర్థులు ఫలితాల కోసం అధికారిక వెబ్ సైట్ https://apdsc.apcfss.inను సందర్శించాలి.హెూమ్ పేజీలో కనిపించే 'AP DSC Results 2025" లింక్పై క్లిక్ చేయాలి.మీ రూల్ నెంబర్ లేదా రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ తదితర వివరాలను నమోదు చేయాలి.వివరాలను సబ్మిట్ చేసిన తర్వాత.. మీ ఫలితాలు స్క్రీన్పై కనిపిస్తాయి.భవిష్యత్తు అవసరాల కోసం ఫలితాలను డౌన్లోడ్ చేసుకుని, ప్రింట్ తీసుకోవడం మంచిది.

# స్వతంత్రపోరులో తెగువలు

## వీర పోరాట మగువలు



**భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో రక్తం మరిగే అంశాలు, రోమాలు నిక్కబొడుచుకునే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. స్వేచ్ఛా భారతావని కోసం అశువులుబాసిన ఎంతో మంది త్యాగధనుల చరిత్ర ఇప్పటి తరాల యువతకు ఎంతో ఉద్వేగభరితంగా, మరెంతో ఉద్విగ్నంగా పరిణమిస్తుంటుంది. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కారణజన్ములనే భావనతో పాటు చరిత్రకారులనే భావన జనించకమానదు. స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటంలో కేవలం పురుషులే కాకుండా మహిళలు చూపిన తెగింపు కూడా అసాధారణమైనదిగా చెప్పుకోవచ్చు. స్వాతంత్ర్య పోరాటంలో స్త్రీలు కాదు సివంగులనిపించుకున్న మహిళలు ఎవరు.? వారు చూపించిన ధైర్యసాహసాల గురించి తెలుసుకుందాం.!**



*స్వాతంత్ర్య పోరాటం.. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది పోరాటం చేశారు. దాస్య శృంఖలాలను తెంచుకునేందుకు పోరాట పటిమను, తెగువను చూపించారు. ఒకానొక సందర్భంలో భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారు. ఎంతో మంది మహానుభావులు ప్రాణత్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొస్తే, వారితో సరి సమానంగా కొంతమంది మహిళలు కూడా తెగించి స్వేచ్ఛా భారతదేశం కోసా పోరాడారు. సాంప్రదాయాలకు, కట్టుబాట్లకు పెద్దయెత్తున ప్రాముఖ్యత ఇచ్చే రోజుల్లో మహిళలు స్వతంత్ర పోరాటంలో పాల్గొని భారతదేశ పౌరుషాన్ని చాటారు. మహిళలు అయినప్పటికీ తెగించి బ్రిటీషర్లతో పోరాడారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యారు. . తమ పోరాట పటిమను, తెగువను చూపించారు. భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించారు. ప్రాణత్యాగం చేశారు. ఎందరో మహానుభావులు.. వాళ్ల ప్రాణత్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొస్తే.. ఇప్పుడు మనం హాయిగా బతుకుతున్నాం. మీకు ఎంతరో స్వాతంత్ర్య సమరయోధులు తెలిసి ఉండొచ్చు. కానీ.. ఈ భారత మహిళలు కూడా స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న వాళ్ల పోరాట పటిమ తెలుసా? మహిళలు అయినప్పటికీ తెగించి బ్రిటీషర్లతో పోరాడారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యారు.*

### దుర్గాబాయి దేశ్ముఖ్



భారత స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, న్యాయవాది, సామాజిక కార్యకర్త . చెన్నై, హైదరాబాదులలో ఉన్న ఆంధ్ర మహిళా సభలను స్థాపించి మహిళా చైతన్యానికి మారుపేరుగా నిలిచారు. మహిళా సాధికారత కోసం ఎంతగానో కృషి చేశారు. భారతదేశం రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలు. భారతదేశంలో సామాజిక సర్వీస్ మదర్ గా దుర్గాభాయిని పిలిచేవారు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్మన్ గా వ్యవహరించింది. దుర్గాభాయి దేశ్ ముఖ్ దేశం కోసం మహిళల కోసం చేసిన సేవల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.

### 'భికాజీ రుస్తుం కామా'



భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్సీ వనిత. ఈమె స్వాతంత్ర్య సమరయోధులు మాత్రమే కాదు, లింగ అసమానతలను నిర్మూలించడానికి తన జీవితకాలమంతా పోరాడిన యోధురాలు కూడా. 1906 లో, జర్మనీలోని స్టుట్గార్ట్లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ సమావేశంలో ఆమె భారత జెండాను ఎగురవేసిన ధీశాలి భాకాజీ కామా. 1896లో బొంబాయిలో ప్లేగు వ్యాధి వ్యాపించింది. రోగగ్రస్తులకు సేవలు చేస్తున్న ఆమెకు కూడా ప్లేగు వ్యాధి సోకింది. 1901 చికిత్స కోసం ఇంగ్లండ్ కు వెళ్లారామె. అక్కడున్న భారత స్వాతంత్ర్యోద్యమ కర్త శాంయజీ కృష్ణవర్మ చేత ప్రభావితమై, 1905 లో దాదాభాయ్ నౌరోజీ కి సహాయకురాలిగా ఇండియన్ హెూం రూల్ సొసైటీని స్థాపించింది. బ్రిటన్ వ్యతిరేక చర్యలు చేయనని హామీ ఇస్తే గాని, ఇండియాకు వెళ్ళనీయనంది బ్రీటీష్ ప్రభుత్వం. దీంతో భికాజీ ఇంగ్లండ్ వదలి పారిస్ నగరంలో నివాసం ఏర్పరచుకుంది. 1907 ఆగష్టులో జర్మనీలోని స్టుట్ గార్ నగరంలో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ కాన్ఫరెన్స్ కు వెళ్ళి మనదేశ స్వాతంత్ర్యం కోసం వారి మద్దతు కోరింది. మనదేశానికొక పతాకం ఉండాలని, దామోదర్ వినాయక్ సావర్కర్ తో కలసి ఒక త్రివర్ణ పతాకాన్ని తయారుచేసి ఆ సమావేశంలో ప్రదర్శించింది. ప్రస్తుత మన జాతీయ పతాకానికి ప్రథమ రూపం భికాజీ కృషే. మొదటి ప్రపంచ యుద్ధంలో మిత్రులైన బ్రిటిష్ ప్రభుత్వం యొక్క బలవంతాన, భికాజీ ఫ్రాన్స్ లో నిర్బంధించబడింది. యుద్ధానంతరం ఫ్రాన్స్ లోనే యుండి, మన స్వాతంత్ర్యం కోసం వ్యాసాలు వ్రాస్తూ, ప్రసంగాలు చేస్తుండేది. 1935 తీవ్రమైన అస్వస్థతకు గురై, భారతదేశం తిరిగివచ్చి 1936లో మరణించింది. తన యావదాస్తిని ఆవాబాయి పెటిట్ అనాథ శరణాలయానికి దానం చేసిన మహెూన్నతురాలు భికాజీ కామా. ఇంతటి గొప్ప దేశ భక్తురాలి గుర్తుగా ఆమె జన్మ శతాబ్ది సందర్భంగా 1962 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఒక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 1997 సంవత్సరంలో మన కోస్ట్ గార్డ్ లోని అతివేగపు గస్తీ నౌకను ఆమె పేరు పెట్టారు.

### ఝాన్సీ రాణీ లక్ష్మీబాయి



ఝాన్సీ రాణి లక్ష్మీబాయి.. ఈమె అసలు పేరు మణికర్ణిక. ఝాన్సీ రాజు బాజీరావు పీష్వా ను వివాహం చేసుకుంది. అతని మరణం తరువాత ఝాన్సీ రాజ్యానికి రాణి అయిన ఆమె పలు యుద్ధాల్లో ఆరితేరింది. దీంతో ఆమెను ఝాన్సీరాణిగా పేరొందింది. ఈమె ధైర్యానికి మారు పేరు. ఆమె కత్తి పట్టి కథనరంగంలోకి దూకిందంటే శతృవుల వెన్ను వణకాల్సిందే. ఉత్తర భారతదేశంలోని ఝాన్సీ రాజ్యానికి రాణి. 1857లో జరిగిన భారతదేశ తిరుగుబాటులో ఆమె ప్రముఖ పాత్ర పోషించారు. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామం అది. ఆ తర్వాత అనేక సార్లు బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాడి ఝాన్సీ రాణి చరిత్రకెక్కారు. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించి అత్యంత ధైర్యసాహసాలు కలిగిన వీర వనితగా చరిత్రలో నిలిచిపోయారు.

### అనిబిసెంట్



బ్రిటిష్ సామ్యవాది, బ్రహ్మ జ్ఞానవాది, మహిళాహక్కుల ఉద్యమవాది, రచయిత. ఆమె వాక్పటిమ కలిగిన స్త్రీ అనిబిసెంట్. అనీ వుడ్ బిసెంట్ ఐరిష్ జాతి మహిళ. లండను లోని క్లఫామ్ లో, 1847 అక్టోబరు 1 న జన్మించింది. 1933 సెప్టెంబరు 20 న తమిళనాడు లోని అడయారులో మరణించింది. ఈమె దివ్యజ్ఞాన తత్వజ్ఞి, మహిళల హక్కుల ఉద్యమకారిణి, రచయిత్రి, మంచి వక్త. ఈమె ఐర్లాండ్, భారతదేశాల స్వాతంత్ర్యం, స్వయంపాలన కొరకు పోరాడి స్వయం పాలన ఉద్యమం స్థాపించిన మహెూన్నత త్యాగశీలి. 1867 డిసెంబరులో తన 19 వ ఏట, తల్లి కోరికమేరకు ఫాదర్ ఫ్రాంక్ బిసెంట్ ని అనిబిసెంట్ పెళ్ళి చేసుకుంది. అంతవరకూ అనీగా పిలవబడిన ఆమె వివాహంతో అనీ బిసెంట్ గా మారింది. ఈమె 1874 లో ఇంగ్లాడులోని నేషనల్ సెక్యులర్ సొసైటీ అనే సంస్థలో చేరింది. లా అండ్ రిపబ్లిక్ లీగ్ ని స్థాపించి పోలీసు అత్యాచారాలకు బలైన కుటుంబాలకు సేవచేసింది. వారికోసం పోరాడింది. అనిబిసెంట్ ఐరిష్ మహిళ, థియోసాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు నాయకురాలు. ఆమె భారత జాతీయ కాంగ్రెస్ మొదటి మహిళ అధ్యక్షురాలిగా పనిచేశారు. 1906లో ఇండియన్ హెూమ్ రూల్ లీగ్ ను ఆమె స్థాపించారు. ఆ సమయంలోనే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆమె చేసిన సేవల గురించి..ఆమె ప్రతిభాపాటవాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.

### సరోజినీ నాయుడు



భారత కోకిలగా పేరొందిన సరోజినీ నాయుడుకు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహా సభలకు తొలి మహిళా అధ్యక్షురాలు, స్వతంత్ర భారత తొలి మహిళా గవర్నర్ కూడా. 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్ లో బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో ఆమె జన్మించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆమె పాత్ర మరువలేనిది. క్విట్ ఇండియా ఉద్యమంలోనూ ఆమె పాత్ర చాలా కీలకం.

### సుచేతా కృపలానీ



స్వాతంత్ర్య సమరయోధురాలు, మహిళా రాజకీయవేత్త, ఉత్తర ప్రదేశ్ కు మొదటి మహిళా ముఖ్యమంత్రి. సుచేతా కృపలానీ హర్యానాలోని అంబాలాలో ఓ బెంగాలీ కుటుంబంలో జన్మించారు. భారత జాతీయ కాంగ్రెస్ కార్యకలాపాల్లో సుచేతా చురుకుగా పాల్గొనేవారు. క్విట్ ఉద్యమంలోనూ సుచేతా కృపలానీ చురుకుగా పాల్గొన్నారు. ఆ తర్వాత మహాత్మా గాంధీతో కలిసి పనిచేశారు.

### అరుణ అసఫ్ అలీ



అరుణ అసఫ్ అలీ భారత స్వాతంత్ర్య ఉద్యమ పోరాట యోధుడు మరియు సామాజిక కార్యకర్త కూడా. 1942లో గాంధీజీ జైలుకెళ్ళినపుడు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన మహిళ. క్విట్ ఇండియా ఉద్యమకాలంలో బొంబాయిలోని గవాలియా టాంకు మైదానంలో భారత జాతీయపతాకాన్ని ఎగురవేసిన మహిళగా చిరస్మరణీయురాలు. ఢిల్లీ నగరానికి మెట్టమొదటి మేయర్. ఈమెకు మరణానంతరం భారతరత్న అవార్డు లభించింది. అరుణా గంగూలీ, హర్యానాలోని కాల్కాలో ఒక బెంగాలీ బ్రహ్మసమాజ కుటుంబంలో జన్మించింది. ఈమె విద్యాభ్యాసం లాహెూరు, నైనీతాల్ లలో జరిగింది. చదువు పూర్తయిన తర్వాత ఉపాధ్యాయురాలిగా పనిచేయటమంటే దేశంలోని ఆనాటి పరిస్థితుల్లో ఒక మహిళకు గొప్ప ఘనతే. అరుణకు భారత జాతీయ కాంగ్రెసు నాయకుడైన అసఫ్ అలీతో అలహాబాదులో పరిచయమేర్పడి ఆ పరిచయం పెళ్ళికి దారితీసింది. వారి మతాల వేరు కావటంత వారి పెళ్లికి అరుణ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. (అరుణ హిందూవు అసఫ్ అలీ ముస్లిం), అంతేకాదు ఇద్దరికీ వయసులో 20 ఏళ్ళకి పైనే తేడా ఉంది. వీటన్నించి పట్టించుకోని అరుణ 1928లో అసఫ్ అలీని వివాహమాడింది.

ఇలా స్వాతంత్ర్య సమరభేరిలో సమయోచితంగా పోరాడిన మహిళా మణులుఎందరో ఎందరెందరో ఉన్నారు. కమలాదేవి ఛటర్జీ, అవిరాణి వాస్తవ, కమలానెహ్రూ. 'గాంధీబురి'గా పేరు గాంచిన మాతంగిని హజ్రా. ఒరిస్సాకు చెందిన మధర్ థెరిస్సాగా పేరొందిన ప్రభిత గిరి,1857 నాట గొప్ప తిరుగుబాటుదారులలో ముఖ్య పాత్ర వహించిన ముస్లిం మహిళ 'బేగం హజ్రత్ మహల్.

1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో గర్వంగా జాతీయ జెండాను మోసినందుకు కాల్చి చంపేసి అస్సాంకు తొలి మహిళా అమరవీరులు కనక్లతా బారువా, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రసంగాలకు ప్రభావితురాలై స్వాతంత్ర్యోద్యమంలో 'ఆజాద్ హింద్ ఫౌజ్ ' మహిళాదళాల్లో చేరి..క్యాప్టెన్ హెూదా పొందిన కాన్పూర్ వాసి లక్ష్మీసెహగల్.

దేశం కోసం అన్నీ వదులుకుని 1921 లో గాంధీ స్ఫూర్తితో జంకీదేవి బజాజ్ ఇంటి లోపల.. వెలుపల వాడుతున్న విదేశీ దుస్తులను తగలబెట్టిన ధీశాలి జానకీదేవి బజాజ్. 16 ఏళ్ల వయస్సులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ధైర్యశాలి బీహార్ కు చెందిన తార్కేశ్వరి సిన్హా, అక్షరాలనే ఆయుధాలుగా కవితలతో స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాట పటిమను రాజేసిన అక్షరశిల్పి కుంతల కుమారి సబత్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని జైలుజీవితాలన్ని అనుభవించిన అన్నపూర్ణ మహారాణా ఇలా ఎంతోమంది వీరవనితలు దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడారు.

చరిత్రలో నిలిచిపోయారు. అంతేకాదు చరిత్రలోకి రాని ఎంతో మంది మహిళా మణులు తమ ప్రాణాలను దేశం కోసం అర్పించారు. ఆడవాళ్లు గడపదాటి బైటకు రాకూడదనే ఆంక్షలున్నా ఆరోజుల్లో దేశం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహామహెూన్నత మూర్తులుగా చరిత్రలో నిలిచిపోయారు. అంతే కాకుండా రాష్ట్రాలకు అధికారం కట్టబెట్టే క్రమంలో స్థానిక సంస్థానాలనుండి ఎదురైన సవాళ్లను కూడా మహిళలు సమర్ధవంతంగా ఎదుర్కొన్నారు. తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది మహిళలు పోరాటం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీర నారీమణులందరికి పాదాభివందనం

**బివి రమణ 94407 40015**





# ఫిట్నెస్ సాధిస్తే సూర్యనే కెప్టెన్?

- శుభ్మాన్ గిల్ రీఎంట్రీ!
- సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు ఆసియా కప్
- ఆగస్టు మూడో వారంలో భారత జట్టు ప్రకటన

ఆసియా కప్ 2025 త్వరలో ఆరంభం కానుంది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు టోర్నీ జరగనుంది. ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నా.. గతంలో పాకిస్తాన్తో ఒప్పందం కారణంగా యూఏఈలో మ్యాచ్లు జరగనున్నాయి. ఆసియా కప్ కోసం ఆగస్టు మూడో వారంలో భారత జట్టును బీసీసీఐ ప్రకటించే అవకాశం ఉంది. జట్టు ప్రకటనకు మరో వారమే ఉండడంతో.. బీసీసీఐ సన్నాహాలను మొదలు పెట్టింది. దాదాపు 25 మంది ప్లేయర్లు జట్టులో చోటు దక్కించుకునేందుకు పోటీలో ఉన్నారు. దాంతో ఇప్పుడు భారత జట్టుపై ఆసక్తి నెలకొంది. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్నెస్పై ఎలాంటి స్పష్టత లేదు. రెండు నెలల కింద సూరీడు హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు.

కొన్ని రోజులు విశ్రాంతి తీసుకున్న సూర్యను ఎన్సీఏ వైద్య బృందం పరీక్షించింది. సూరీడు ప్రస్తుతం ఫుల్ ఫిట్గా లేడని సమాచారం. అతడు మరో వారం రోజుల పాటు ఎన్సీఏలోనే ఉండనున్నాడట. ఫిజియోలు, వైద్య బృందం పర్యవేక్షణలో ఫిట్నెస్పై దృష్టి పెట్టాడట. ఫిట్నెస్ సాధిస్తే సూర్యనే ఆసియా కప్ 2025లో కెప్టెన్గా ఉంటాడు. వైస్ కెప్టెన్గా శుభ్మన్ గిల్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం డిప్యూటీగా అక్షర్ పటేల్ ఉన్నాడు. భవిష్యత్తులో అన్ని ఫార్మాట్లకు గిల్నే కెప్టెన్గా ఉంచాలని మేనేజ్మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. టీ20 ప్రపంచకప్ 2026 అనంతరం సూర్య స్థానంలో గిల్ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ఫిట్నెస్ టెస్టు కోసం స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా ఎన్సీఏలో ఉన్నాడు. రెండు రోజులుఅక్కడే ఉండి ఫిట్నెస్ టెస్టులను పూర్తి చేయనున్నాడు. ఫస్ట్ ఛాయిస్ కీపర్ సంజు సాంశన్ అంటూ వార్తలు వస్తున్నాయి. గాయం కారణంగా పంత్ ఆసియా కప్లో పాల్గొనేది డౌటే. రెండో వికెట్ కీపర్ రేసులో జితేశ్ శర్మ, ఇషాన్ కిషన్, ధ్రువ్ జురెల్, కేఎల్ రాహుల్ పోటీలో ఉన్నారు. గత రెండేళ్లుగా అంతర్జాతీయ టీ20లు ఆడని రాహుల్కు నిరాశ తప్పదు.

యశస్వి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. సాయి సుదర్శన్ కూడా ఆసియా కప్ 2025కు ఎంపికయ్యే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025లో రాణించిన ఆల్రౌండర్ కృనాల్ పాండ్యా పేరును కూడా బీసీసీఐ సెలెక్టర్లు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బుమ్రా, సిరాజ్ ఫిట్నెస్ టెస్టులు పాసవ్వాల్సి ఉంది. జట్టుకు ఎవరు ఎంపికవుతారా? అని ఇప్పుడు ఆసక్తిగా ఉంది. ఆసియా కప్ కోసం జట్టును ప్రకటించడం సెలెక్టర్లకు కత్తిమీద సాము అనే చెప్పాలి.

# ప్రపంచ కప్ 2027 లోనూ రోహిత్ శర్మే ?

2026లో భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్లో ఆతిథ్య ఇంగ్లాండ్తో టీమ్ఇండియా 5 టీ20 మ్యాచ్లు, 3 వన్డేలు ఆడాల్సి ఉంది. ఈ పర్యటన వచ్చే ఏడాది జులై 1 ప్రారంభం కానుంది. అదే నెల 19న మూడో వన్డేతో భారత్, ఇంగ్లాండ్ పర్యటన ముగుస్తుంది. ఈ ద్వైపాక్షిక సిరీస్ షెడ్యూల్ను కన్ఫార్మ్ చేస్తూ ఐసీసీ (అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్) తాజాగా ఓ పోస్టర్ రిలీజ్ చేసింది. అది ప్రస్తుతం వైరల్గా మారింది. టీమ్ఇండియా సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ ఇప్పటికే టీ20లు, టెస్టు ఫార్మాట్కు గుడ్ బై చెప్పేశాడు. ప్రస్తుతం రోహిత్ కేవలం వన్డే ఫార్మాట్లోనే కొనసాగుతున్నాడు. 2027 వరల్డ్కప్ ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్న రోహిత్, మిగతా ఫార్మాట్లను వదిలేశాడు. అయితే వన్డే వరల్డ్కప్కు ఇంకా రెండేళ్ల సమయం ఉండడంతో రోహిత్ అప్పటిదాకా జట్టులో ఉండడం కష్టమేనని పలువురు అభిప్రాయపడ్డారు. ఆలోపే వన్డే నుంచి కూడా రిటైర్ అయ్యే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఐసీసీ లేటెస్టు పోస్టు ఆసక్తి రేపుతోంది.



**ఐసీసీ పోస్టర్ :** ఇంగ్లాండ్ పర్యటనను ఖరారు చేస్తూ ఐసీసీ షెడ్యూల్తో ఉన్న ఓ పోస్టర్ను రిలీజ్ చేసింది. ఇందులో ఇంగ్లాండ్ నుంచి తమ కెప్టెన్ హ్యారీ బ్రూక్ ఉండగా, భారత్ నుంచి రోహిత్ శర్మ ఫొటోను ఐసీసీ తమ పోస్టర్లో మెన్షన్ చేసింది. అంటే ఈ పోస్టర్లో రోహిత్ టీమ్ఇండియాను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో రోహిత్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఒకవేళ వచ్చే ఏడాది వైట్ బాల్ సిరీస్ కోసం రోహిత్ ఇంగ్లాండ్ వెళ్తే, ఆ తర్వాత వరల్డ్కప్ కూడా ఆడే ఛాన్సు ఉంటాయని అంటున్నారు. 2027 వరల్డ్కప్ ఆ ఏడాది అక్టోబర్- నవంబర్ మధ్యలోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన వచ్చే ఏడాది ఇంగ్లాండ్ సిరీస్లో రోహిత్ ఆడితే, ఆ తర్వాత ఇంకో ఏడాది ఫిట్నెస్ కాపాడుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. అలాగే ఆ సిరీస్తోపాటు తదుపరి సిరీస్లోనూ రాణిస్తే, రోహిత్ వచ్చే మెగా టోర్నీలో ఆడడం పక్కా అని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

**గంభీర్ ఏం చెప్పాడు?**

వచ్చే వన్డే వరల్డ్కప్కు గంభీర్ ఇప్పటికే ఓ ప్లాణాళిక అనుకున్నట్లు తెలుస్తోంది. వన్డే వరల్డ్కప్ కంటే ముందు టీ20 ప్రపంచకప్ ఉందని, ముందు తమ దృష్టి దానిపైనే ఉంటుందని గంభీర్ ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనకు ముందు అన్నాడు. వన్డే వరల్డ్కప్కు ఇంకా రెండేళ్లు టైమ్ ఉందని, ఎవరైనా సరే బాగా ఆడితే వయసు అడ్డంకి కాదని కూడా చెప్పాడు. ఈ లెక్కన రోహిత్ ఇప్పుడున్న ఫామ్లోనే ఉంటే మెగాటోర్నీలో చూడొచ్చు!

**కాలమే నిర్ణయించేది!**

అప్పటిదాకా రోహిత్ జట్టులో ఉంటాడో, ఫామ్ కోల్పోయి వెళ్లిపోతాడో తెలిదు. కానీ, ఐసీసీ తాజా పోస్టర్తో మాత్రం ఫ్యాన్స్లో కొత్త ఆశలు పుట్టించింది. 2027 వరకు రోహిత్ వన్డే జట్టును నడిపిస్తాడా లేదా అనేది కాలమే నిర్ణయిస్తుంది!

# నా మోకాలి నొప్పి ఎవరు భరిస్తారు?

**ఐపీఎల్ 2026లో ఆడే విషయంపై ధోనీ కామెంట్స్**



భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్కు దూరమై ఐదేళ్లైనా సరే అతడి క్రేజ్ మాత్రం తగ్గడం లేదు. ఇప్పటికీ అతడిని మైదానంలో చూడాలనేది అభిమానుల కోరిక. చెన్నై సూపర్ కింగ్స్కు ఐదు టైటిల్స్ అందించిన ధోనీ ఇప్పుడు కేవలం ఐపీఎల్లో రెండు నెలలు మాత్రమే ఆడుతున్నాడు. గత రెండేళ్ల నుంచి ఇదే చివరి సీజన్ అంటూ వార్తలు వచ్చినా వాటిని కాదని బరిలోకి దిగడం చూశాం. ఐపీఎల్ 2026 సీజన్కు ఇంకా చాలా సమయం ఉంది. అయినా ధోనీ ఏ కార్యక్రమంలో పాల్గొన్న 'మీరు ఆడాలి' అని విజ్ఞప్తులు వస్తున్నాయి. తాజాగా ఓ ఈవెంట్లో పాల్గొన్న ధోనీకి మళ్లీ క్రికెట్ ఆడాలని కోరారు. దానికి అతడు ఇచ్చిన సమాధానం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. "నేను ఆడతానో లేదో తెలీదు. దానికి ఇంకా సమయం ఉంది. సరైన నిర్ణయం తీసుకోవడానికి డిసెంబర్ చివరి వరకూ ఎదురుచూస్తా. కాబట్టి నిర్ణయం ఇప్పుడే చెప్పడం సరియైంది కాదు. తప్పకుండా మంచి నిర్ణయమే తీసుకుంటా" అని ధోనీ అన్నారు. తర్వాత వెంటనే ధోనీ అభిమాని ఒకరు లేచి మీరు తప్పకుండా ఆడాలి సర్! అనగానే దాని సమాధానంగా ధోనీ, 'నాకు మోకాలి నొప్పి ఉంది. దాన్ని ఎవరు బరిస్తారు' అని చెప్పారు. దీంతో కొద్దిసేపు ఆ ప్రాంగణం అంతా నవ్వులతో విరిసింది. ఐపీఎల్ 2026 సీజన్ మార్చి- మే మధ్య జరగనుంది.

**సీఎస్కేలోకి సంజు శాంసన్ ఎంట్రీ ఇస్తాడా?**

గత సీజన్లో రుతురాజ్కు గాయం కావడం వల్ల ఎంఎస్ ధోనీ తాత్కాలికంగా సారథ్యం చేపట్టాడు. ఇప్పుడు 2026 సీజన్ కోసం నూతన నాయకత్వం వైపు సీఎస్కే చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అందుకోసం సంజు శాంసన్ను తీసుకోవాలనే పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై సంజు మాత్రం ఇంకా అధికారికంగా స్పందించలేదు. రాజస్థాన్ జట్టే తనకు ప్రపంచమని ఇటీవల సంజు శాంసన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

# 712 రోజులలో ఒక్క సెంచరీ చేయని బాబర్

**కేవలం రెండు అంకెల స్కోర్, సింగిల్ డిజిట్కే పరిమితం**

పాకిస్తాన్ జట్టు స్టార్ ప్లేయర్, మాజీ కెప్టెన్ బాబర్ ఆజంను క్రికెట్ అభిమానులు సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రస్తుతం పాకిస్థాన్ జట్టు వెస్టిండీస్లో పర్యటిస్తూ వన్డే సిరీస్ ఆడుతోంది. దీనిలో భాగంగా ట్రినిడాడ్లోని బ్రయాన్ లారా స్టేడియంలో రెండో వన్డే మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు కాస్త తడబడింది. పాకిస్థాన్ జట్టులోని కీలక ఆటగాడు బాబర్ ఆజం 9వ ఓవర్లో యువ పేసర్ జేడెన్ సీల్స్ బౌలింగ్లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 3 బంతులు ఎదుర్కొని ఒక్క పరుగు కూడా చేయకుండానే పెవిలియన్ చేరాడు. ఈ షాక్ నుంచి కోలుకోని పాకిస్థాన్ జట్టు వర్షం కారణంగా ప్రభావితమైన ఈ మ్యాచ్లో చివరికి ఓటమిపాలైంది. దీంతో వెస్టిండీస్ జట్టు సిరీస్ను 1-1తో సమం చేసింది.

**బాబర్ తేజమ్మే డకౌట్..**

దీంతో బాబర్ పై క్రికెట్ అభిమానులు కాస్త ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తోంది. 712 రోజుల నుంచి ఒక్క సెంచరీ కూడా చేయలేదు. దీంతో డకౌట్ కావడం.. కేవలం రెండు అంకెల స్కోర్, కొన్ని మ్యాచ్ ల్లో సింగిల్ డిజిట్ కే పరిమితం కావడంతో అతని పై ట్రోలింగ్స్ చేస్తున్నారు. స్టార్ క్రికెటర్ బాబర్ ఆజం ఈ పేలవమైన ఆటతీరు అభిమానులను తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. సోషల్ మీడియాలో అతడినీ "ఓవర్ రేటెడ్" అని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా బాబర్ ఆజం జింబాబ్వే, నేపాల్ వంటి చిన్న జట్లపై మాత్రమే పరుగులు చేస్తాడని.. బలమైన జట్లపై విఫలం చెందుతాడని విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. " నో నేపాల్, నో పార్టీ ఫర్ స్టాట్ ప్యాడర్" అనే హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ చేసి అభిమానులు అతడిని ఎగతాళి చేస్తున్నారు. బాబర్ ఆజం చివరిసారిగా 2023లో ఆసియా కప్ లో నేపాల్ జట్టుపైనే సెంచరీ చేశాడని.. ఆ తరువాత ఒక్కసారి కూడా సెంచరీ చేయలేదని అభిమానులు గణాంకాలతో సహా విమర్శిస్తున్నారు.

**బాబర్ పై ట్రోలింగ్స్..**

మరోవైపు కొందరూ అభిమానులు బాబర్ ఆజామ్ కేవలం 100 పరుగులతోనే సెంచరీ మిస్ చేసుకున్నాడని వ్యంగ్యంగా పోస్ట్ చేస్తున్నారు. వెస్టిండీస్ తో జరిగిన తొలి వన్డేలో 47 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించినప్పటికీ.. రెండో మ్యాచ్ లో డకౌట్ అవ్వడం.. జట్టు ఓటమికి ఒక కారణం అనే చెప్పవచ్చు. దీంతో బాబర్ ఆజమ్ పై మరింత ఒత్తిడి పెరిగింది. ట్రినిడాడ్ వేదికగా పాకిస్తాన్ తో జరిగిన రెండో వన్డేలో వెస్టిండీస్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా 37 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్ లో పాకిస్తాన్ తొలుత బ్యాటింగ్ చేసి 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. హుస్సై తలాత్ 31, నవాజ్ 36 నాటౌట్, సైమ్ అయూబ్



23, అబ్దుల్లా షఫీ 26, మొహమ్మద్ రిజ్వాన్ 16, సల్మాన్ అఘా 09, మొహమ్మద్ నవాజ్, షాహీన్ అఫ్రిది 11 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్ మాత్రం డకౌట్ అయ్యాడు. అనంతరం బరిలోకి దిగిన వెస్టిండీస్ జట్టు 33.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ గెలుపుతో 1-1తో సిరీస్ సమం అయింది. తొలి వన్డేలో పాక్, రెండో వన్డేలో వెస్టిండీస్ విజయం సాధించాయి. మూడో వన్డే ఆగస్టు 12న జరుగనుంది. ఈ మ్యాచ్ లో ఎవ్వరూ విజయం సాధిస్తే.. వారికే సిరీస్ కైవసం అవుతుంది.

# 5 టీ20లు, 3 వన్డేలు

**భారత్-ఇంగ్లాండ్ 2026 టూర్ షెడ్యూల్ ఖరారు**



ఇటీవలే ఇంగ్లండ్తో ఉత్కంఠభరితమైన టెస్ట్ సిరీస్ను ముగించుకున్న టీమిండియా, మరోసారి ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టనుంది. అయితే, ఈసారి వైట్బాల్ క్రికెట్ కోసం. లో జరగబోయే భారత పర్యటనకు సంబంధించిన తేదీలను అధికారికంగా ప్రకటించింది. భారత క్రికెట్ జట్టు ఇటీవల ఇంగ్లాండ్ పర్యటన టెస్ట్ సిరీస్తో ముగిసినప్పటికీ, టీమిండియా త్వరలో మళ్లీ ఇంగ్లాండ్ గడ్డపైకి వెళ్లనుంది. ఈసారి వైట్-బాల్ క్రికెట్ (లిమిటెడ్ ఓవర్ల క్రికెట్) కోసం. ఇటీవల జరిగిన ఐదు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ 2-2తో సమంగా ముగిసింది. ఈ సిరీస్ తర్వాత భారత ఆటగాళ్లు ఇంటికి తిరిగి వచ్చి రాఖీ పండుగను జరుపుకున్నారు. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్ 2026లో జరగబోయే భారత పర్యటనకు సంబంధించిన తేదీలను అధికారికంగా ప్రకటించింది. ఈ పర్యటనలో ఇంగ్లండ్, భారత్ మధ్య ఐదు టీ20 మ్యాచ్లు, మూడు వన్డే మ్యాచ్లు జరగనున్నాయి. ఇప్పుడు ఇంగ్లాండ్, వేల్స్ క్రికెట్ బోర్డు భారత్ రాబోయే పర్యటన తేదీలను ఖరారు చేసింది. టీ20 సిరీస్: ఈ లిమిటెడ్ ఓవర్ల పోరు జూలై 1న చెస్టర్-లే-స్ట్రీట్లో తొలి టీ20తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత మ్యాచ్లు మాంచెస్టర్ (జూలై 4), నాటింగ్హామ్ (జూలై 7), బ్రిస్టల్ (జూలై 9), సౌతాంప్టన్ (జూలై 11)లలో జరుగుతాయి. వన్డే సిరీస్: టీ20 సిరీస్ ముగిసిన తర్వాత, రెండు జట్లు వన్డే మ్యాచ్లకు సిద్ధమవుతాయి. తొలి వన్డే బర్మింగ్హామ్లో జూలై 14న, రెండోది కార్డిఫ్లో జూలై 16న, మరియు చివరిది చారిత్రాత్మక లార్డ్స్ మైదానంలో జూలై 19న జరుగుతుంది.



# టోక్యో బాక్సింగ్ ఈవెంట్లో జపాన్ బాక్సర్ల మృతి

టోక్యోలోని (జపాన్) కొరాకుఎన్ హాల్లో జరిగిన బాక్సింగ్ ఈవెంట్ తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఈవెంట్లో జరిగిన రెండు వేర్వేరు బౌట్లలో (మ్యాచ్లు) ఇద్దరు జపనీస్ బాక్సర్లు మృతి చెందారు. వీరిద్దరికి ఒకే రకమైన గాయాలు (బ్రెయిన్ ఇంజ్యూరీ) కావడం వల్ల ప్రాణాలు కోల్పోయారు. మృతుల పేర్లు షిగెటోషి కొటారి, హిరోమాసా ఉరకావా. వీరిద్దరి వయసు కూడా 28 కావడం గమనార్హం. రోజు వ్యవధిలోనే ఇద్దరు ప్రాణాలు వదిలారు. ఈ విషాద ఘటన బాక్సింగ్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. యువ బాక్సర్లు, ఒకే వయసు వాళ్లు, ఒకే ఈవెంట్లో, రోజు వ్యవధిలో ప్రాణాలు కోల్పోవడం క్రీడా ప్రపంచాన్ని శోకసంద్రంలో ముంచేసింది. జపాన్ బాక్సింగ్ చరిత్రలో ఒకే ఈవెంట్లో పాల్గొన్న ఇద్దరు బాక్సర్లకు స్కల్ ఓపెన్ సర్జరీ (పుర్రెని ఓపెన్ చేసి మెదడుకు సర్జరీ) జరగడం ఇదే మొదటిసారి. ఇద్దరు యువ బాక్సర్లు ప్రాణాలు నిలబెట్టుకునేందుకు బాక్సింగ్ రింగ్ తరహాలోనే వీరోచితంగా పోరాడారు. అయితే చివరికి మరణమే వారిపై విజయం సాధించింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. టోక్యోలోని కొరాకుఎన్ హాల్లో జరిగిన బాక్సింగ్ ఈవెంట్లో సూపర్ ఫెథర్ వెయిట్ విభాగంలో కొటారి, లైట్ హెవి వెయిట్ విభాగంలో హిరోమాసా పోటీ పడ్డారు. ఆగస్ట్ 2న జరిగిన బౌట్లో కొటారి జపాన్కే చెందిన యమోటా హటాతో 12 రౌండ్ల పాటు పోరాడి బౌట్ను డ్రా చేసుకున్నాడు. అయితే పోటీ ముగిసిన వెంటనే కొటారి స్పృహ కోల్పోయాడు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా.. కొటారి తలకు తీవ్ర గాయాలైనట్లు (మెదడులో రక్తం గడ్డ కట్టింది) డాక్టర్లు గుర్తించారు. వెంటనే బ్రెయిన్ సర్జరీ చేయగా.. కొటారి మృత్యువుతో పోరాడి ఆగస్ట్ 8న తది శ్వాస విడిచాడు. ఈ విషాద ఘటన నుంచి తేరుకోకముందే ఇదే ఈవెంట్లో పాల్గొన్న హిరోమాసా ఆగస్ట్ 9న ప్రాణాలు కోల్పోయాడు. ఆగస్ట్ 2నే జరిగిన పోటీలో హిరోమాసా యోజీ సైటోతో 8 రౌండ్ల పాటు పోరాడి ఓడాడు. పోటీ సందర్భంగా తలకు తీవ్ర గాయాలు కావడంతో హిరోమాసాను ఆసుపత్రికి తరలించారు. కొటారి మృతికి గత కారణాలే (మెదడులో రక్తం గడ్డ కట్టడం) హిరోమాసా మరణానికి కూడా కారణమయ్యాయి. కొటారి తుది శ్వాస విడిచిన మరుసటి రోజే హిరోమాసా కూడా ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద మరణాలు బాక్సింగ్ ప్రపంచాన్ని కుదిపేశాయి.

# ఆసియా అండర్-19 బాక్సింగ్లో భారత్కు మూడు స్వర్ణాలు



బ్యాంకాక్: ఆసియా అండర్-19 బాక్సింగ్ ఛాంపియన్షిప్లో భారత బాక్సర్లు అదరగొట్టారు. మహిళల విభాగంలో నిషా, ముస్కాన్.. పురుషుల విభాగంలో రాహుల్ కుందు పసిడి పతకాలు సాధించారు. భారత్ ఏడు రజతాలు, నాలుగు కాంస్య పతకాలు కూడా గెలుచుకుంది. మహిళల విభాగంలో భారత్ నుంచి మొత్తం పది మంది అమ్మాయిలు పోటీపడగా, తొమ్మిది మంది పతకాలు గెలవడం విశేషం. 54 కిలోల విభాగంలో నిషా, 57 కిలోల విభాగంలో ముస్కాన్ పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. ఫైనల్స్లో నిషా 4-1తో సిరుయ్ (చైనా)పై నెగ్గగా.. ముస్కాన్ 3-2తో అయజాన్ ఎర్మెక్ (కజకిస్థాన్)ను ఓడించింది. ఆర్తి కుమారి (75కేజీ), కృతిక వాసన్ (80కేజీ), ప్రాచి తోకాస్ (80oకేజీ), వినీ (60కేజీ), నిషా (65కేజీ) ఫైనల్స్ ఓడిపోయి రజతాలతో సరిపెట్టుకున్నారు. యశ్నిక (51కేజీ), ఆకాంక్ష (70కేజీ) కాంస్యాలు చేజిక్కించుకున్నారు. పురుషుల 75కేజీ విభాగం ఫైనల్లో రాహుల్ 4-1తో ఉజ్బెకిస్థాన్కు చెందిన యాకుబ్బొవెక్ పై విజయం సాధించాడు. మౌసమ్ సుహాగ్ (65కేజీ), హేమంత్ సంగ్వాన్ రజతాలు, శివమ్ (55కేజీ), గౌరవ్ (85కేజీ) కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. మరోవైపు అండర్-22లో భారత్కు ఇప్పటికే 13 పతకాలు ఖాయమయ్యాయి. అయిదుగురు బాక్సర్లు స్వర్ణాల కోసం పోటీపడనున్నారు. అండర్-19, అండర్-22లో కలిసి భారత్ 40 మంది బాక్సర్లను బరిలోకి దించింది.

# 2006 తర్వాత ఘనత: ఆసియా కప్ అండర్-20కు అర్హత సాధించిన భారత మహిళల జట్టు

యాంగాన్ (మయన్మార్): భారత సీనియర్ మహిళల ఫుట్బాల్ జట్టుతో స్ఫూర్తి పొందిన భారత జూనియర్ మహిళల జట్టు అద్భుతం చేసింది. 2006 తర్వాత ఆసియా కప్ అండర్%-20 మహిళల టోర్నీకి అర్హత సాధించింది. ఆదివారం ముగిసిన క్వాలిఫయింగ్ టోర్నీలో భారత జట్టు అజేయంగా నిలిచి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. నాలుగు జట్లు పోటీపడ్డ గ్రూప్ 'డి'లో టీమిండియా రెండు విజయాలు, ఒక 'డ్రా'తో ఏడు పాయింట్లు సాధించి టాపర్గా నిలిచి ఆసియా కప్ బెర్తు సంపాదించింది. 2026 ఆసియా కప్ అండర్-20 టోర్నీ థాయ్లాండ్లో ఏప్రిల్ 1 నుంచి 18వ తేదీ వరకు జరుగుతుంది. గ్రూప్ 'డి'లో భాగంగా మయన్మార్ జట్టుతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్లో భారత్ 1-0 గోల్ తేడాతో గెలిచింది. ఆట 27వ నిమిషంలో పూజ చేసిన గోల్తో ఖాతా తెరిచిన టీమిండియా నిర్ణీత సమయం పూర్తయ్యే వరకు ఈ ఆధిక్యాన్ని నిలబెట్టుకొని విజయాన్ని అందుకుంది. తొలి అర్ధభాగంలో భారత్ ఆధిపత్యం చలాయించగా... రెండో అర్ధభాగంలో మయన్మార్ ఆకట్టుకుంది. నేహా, షిబాని దేవి సమన్వయంతో ముందుకు దూసుకెళ్లడంతో ఆట మూడో నిమిషంలో భారత్ గోల్ చేసినంత పని చేసింది. మరోవైపు మయన్మార్ ఫార్వర్డ్ సు సు ఖిన్ తొమ్మిదో నిమిషంలో ఎదురుదాడికి దిగినా ఫినిషింగ్ లోపంతో గోల్ చేయలేకపోయింది. 27వ నిమిషంలో కుడి వైపు నుంచి మయన్మార్ గోల్ పోస్ట్ వైపునకు దూసుకెళ్లిన పూజ బంతిని లక్ష్యానికి చేర్చడంతో భారత్ బోణీ కొట్టింది. రెండో అర్ధభాగంలో మాత్రం సొంత ప్రేక్షకులు ఉత్సాహపరుస్తుండగా మయన్మార్ తమ దాడుల్లో పదును పెంచింది. పలుమార్లు భారత గోల్పోస్ట్ వైపు దూసుకొచ్చింది. కానీ టీమిండియా గోల్కీపర్ మోనాలీసా దేవి సదా అప్రమత్తంగా ఉంటూ మయన్మార్ జట్టు ఆశలను వమ్ము చేసింది. ఈ మ్యాచ్కంటే ముందు భారత్... ఇండోనేసియాతో మ్యాచ్ను 0-0తో 'డ్రా' చేసుకొని ... తుర్క్మెనిస్తాన్ జట్టుపై 7-0తో గెలిచింది. చివరిసారి భారత జట్టు 2006లో జరిగిన ఆసియా కప్ అండర్-20 టోర్నీలో పోటీపడి ఒక్క మ్యాచ్లోనూ నెగ్గకుండానే లీగ్ దశలోనే వెనుదిరిగింది.

**25 వేల డాలర్ల నజరానా**

రెండు దశాబ్దాల తర్వాత ఆసియా కప్ టోర్నీకి అర్హత సాధించిన భారత మహిళల జట్టుకు అఖిల భారత ఫుట్బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) నజరానా ప్రకటించింది. జట్టు మొత్తానికి 25 వేల డాలర్లు (రూ. 21 లక్షల 88 వేలు) అందజేస్తామని తెలిపింది.



## పూజా కార్యక్రమాలతో గోల్డెన్ ప్రొడక్షన్స్, ప్రొడక్షన్ నెం1



గగన్ బాబు, కశికా కపూర్ హీరో హీరోయిన్స్ గా సత్యం రాజేష్, సాయి రోనక్ కీలక పాత్రలలో ఎ కె జంపన్న దర్శకత్వంలో గోల్డెన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం1 గా తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్న కొత్త చిత్రం ఈ రోజు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైయింది. ముహూర్తపు సన్నివేశానికి సాహు గారపాటి క్లాప్ కొట్టారు. వివేక్ కూచిభట్ల కెమరా స్విచాన్ చేశారు. నిర్మాత తోట లక్ష్మీ కోటేశ్వరరావు, దర్శకుడు ఎ కె జంపన్న కి స్క్రిప్ట్ అందచేశారు. ఫస్ట్ షాట్ కు వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ చిత్రంలో పృధ్వీ, మణిచందన, మహేష్ విట్టా, రంగస్థలం మహేష్ , నాగ మహేష్, ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. డీవోపీ వి.కె. రామరాజు. జె.కె. మూర్తి ఆర్ట్ డైరెక్టర్. మూవీ లాంచింగ్ ఈవెంట్‌లో డైరెక్టర్ జంపన్న మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సాహు గారికి, వివేక్ గారికి, శంకర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సినిమా కథని నిర్మాత కోటేశ్వరరావు గారితో చెప్పినప్పుడు సినిమా ఖచ్చితంగా తానే చేయాలని గోల్డెన్ ప్రొడక్షన్ అనే బ్యానర్ పెట్టి ఆయనే ప్రొడ్యూస్ చేస్తున్నారు. అన్ని రకాలుగా ముందుండి నడిపిస్తున్నారు. సినిమాని బ్లెస్ చేయడానికి వచ్చిన మీడియా మిత్రులు అందరికీ ధన్యవాదాలు. ఇదొక ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్. చాలా లేయర్స్ ఉంటాయి. అందరూ మాట్లాడుకునే విధంగా ఉంటుంది. త్వరలోనే షూటింగ్ మొదలు పెడతాం. అందరికీ ధన్యవాదాలు. నిర్మాత తోట లక్ష్మీ కోటేశ్వరరావు మాట్లాడుతూ... డైరెక్టర్ ఈ కథ చెప్పగానే నేనే ఒక బ్యానర్ ని స్టార్ట్ చేసి ఈ సినిమాని తీయాలనుకున్నాను. గోల్డెన్ ప్రొడక్షన్స్ లో వస్తున్న ఫస్ట్ ఫిల్మ్ ఇది. మా సినిమాకి మ్యూజిక్ ఇస్తున్న అనూప్ రూబెన్స్ గారికి థాంక్యూ సో మచ్. అలాగే ఇందులో నటించిన ప్రముఖ నటీనటులందరూ కథ నచ్చి తప్పకుండా చేస్తానని చెప్పారు. వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అద్భుతమైన స్టోరీ ఇది. దేశం అంతా మాట్లాడుకునే విధంగా వుంటుంది.

## పూజా కార్యక్రమాలతో 'సుప్రీమ్ వారియర్స్'



డా. మురళీ మోహన్ ప్రధాన పాత్రలో ఆది అక్షర ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ 2గా తెరకెక్కిస్తున్న చిత్రం 'సుప్రీమ్ వారియర్స్'. ఈ చిత్రానికి పెదపూడి బాబూ రావు నిర్మాతగా, హరి చందన్ దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీ ఆగస్ట్ 11 నాడు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి దవళ సత్యం, బెల్లంకొండ సురేష్, దర్శకుడు వీర శంకర్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, శివ రాజ్ పాటిల్, మార్కాపురం శివ కుమార్, శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి సంగా రెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. దవళ సత్యం, డా. మురళీ మోహన్ గారు గౌరవ దర్శకత్వం వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం.. డా. మురళీ మోహన్ మాట్లాడుతూలి .. 'ఆది అక్షర ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ 2గా 'సుప్రీమ్ వారియర్స్' సోమవారం నాడు రామా నాయుడు స్టూడియోలో ప్రారంభమైంది. ఈ మూవీ కథను డైరెక్టర్ హరి చందన్ చెప్పినప్పుడే నాకు ఎంతో నచ్చింది. ఈ మూవీలో నటిస్తుండటం ఆనందంగా ఉంది. ఇక నిర్మాత పెదపూడి బాబూ రావు నిర్మాతగా, నటుడిగా ఈ చిత్రంలో అందరినీ ఆకట్టుకోబోతోన్నారు. ఎన్నారై అయిన బాబూ రావు సినిమాల మీద ప్యాషన్ మీద ఇండస్ట్రీలోకి వచ్చారు. ఆయన మరెన్నో విజయవంతమైన చిత్రాల్ని అందించాలని కోరుకుంటున్నాను. ఈ 'సుప్రీమ్ వారి యర్స్' పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. ప్రముఖ దర్శక, నిర్మాత దవళ సత్యం మాట్లాడుతూ... 'బాబూ రావుకి ఈ సారి పెద్ద హిట్ రావాలి. ఇక మళ్లీ అమెరికా వెళ్లకుండా ఇక్కడే వరుసగా చిత్రాలు నిర్మించాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ హరి చందన్ చెప్పిన కథ నాకు ఎంతో నచ్చింది. పూర్తి స్క్రిప్ట్ రెడీ అయ్యాకే షూటింగ్‌కు వచ్చారు. డైరెక్టర్‌కి ఎంతో డెడికేషన్ ఉంది. మంచి ఆలోచనలతో, కష్టపడి సినిమా తీస్తే తప్పకుండా విజయం దక్కుతుంది. ఈ 'సుప్రీమ్ వారియర్స్' చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

## ఫెడరేషన్ నిబంధనలు, సినీ కార్మికుల డిమాండ్స్ చిన్న నిర్మాతలకు పెనుభారంగా మారుతున్నాయి- చిన్న నిర్మాతలు

టాలీవుడ్‌లో ప్రస్తుతం నెలకొన్న సమ్మె పరిస్థితుల నేపథ్యంలో రైజింగ్ ప్రొడ్యూసర్స్ చిత్ర నిర్మాణంలో తాము ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన ఈ ప్రెస్ మీట్ లో నిర్మాతలు ఎస్ కేఎన్, ధీరజ్, రాజేశ్ దండా, ప్రైమ్ షో చైతన్య, ఛాయ్ బిస్కట్ శరత్, అనురాగ్, మధుర శ్రీధర్, మహేశ్వర్ రెడ్డి, రాకేశ్ వర్రె, తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రెస్ మీట్ లో నిర్మాత



రాజేశ్ దండా మాట్లాడుతూ – చిన్న నిర్మాతలు బాగుంటేనే ఇండస్ట్రీ బాగుంటుంది. ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న మా లాంటి నిర్మాతలకు 30 శాతం వేతనాలు పెంచాలంటూ సినీ కార్మికులు చేస్తున్న సమ్మె మరింత ఇబ్బందిపెడుతోంది. మా సినిమా దీపాళికి రిలీజ్ చేయాలని ప్లాన్ చేశాం. ఇప్పుడు సమ్మె వల్ల షూటింగ్ ఆపేయాల్సివచ్చింది. లెక్క చూస్తే 150 మంది జూనియర్ ఆర్టిస్టులు ఉంటారు. కానీ సెట్ లో 50 మంది కూడా ఉండరు. వాళ్లకు ఇస్తున్న డబ్బు ఎక్కడికి వెళ్తోంది. ఓటీటీ, డబ్బింగ్ సినిమాలకు డబ్బులు ఏవీ టైంకు రావట్లేదు. కానీ, మేం మాత్రం ఏ రోజుకి ఆ రోజు డబ్బులివ్వాలంటే అయ్యే పనేనా?. అన్నారు. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ – ఒక చిన్న సీన్ చేయాలనుకుని జెనరేటర్ పెట్టాలన్నా యూనియన్ పర్మిషన్ కావాలి. హీరో, ఫ్రెండ్ సీన్ కోసం మేకప్, కాస్ట్యూమ్స్, వాళ్లకు వడ్డించే ప్రొడక్షన్..ఇలా 80 మందిని పెట్టుకోవాలి. చిన్న నిర్మాతకు ఇంతమందిని పెట్టుకోవడా పెనుభారంగా మారింది. వాస్తవానికి అక్కడ పనిచేసేది ఆరుగురు మాత్రమే. మిగతా వాళ్లకు పేమెంట్స్ ఇవ్వాలి. ఇంత మందిని మా నెత్తిన రుద్దడం ఏంటనేది పెద్ద ప్రశ్నగా మారింది అన్నారు.

## వార్ 2తో మళ్లీ అభిమానుల్ని రెండు కాలర్స్ ఎత్తుకునేలా చేస్తాను... ఎన్టీఆర్



ఇండియన్ ఐకానిక్ స్టార్స్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో (యశ్ రాజ్ ఫిల్మ్స్) బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మాతగా అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్ 2'. ఈ మూవీలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను ఆగస్ట్ 14న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మూవీని తెలుగులోకి సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద నాగవంశీ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా అభిమా నుల్లో అంచనాలు పెంచేశాయి. చిత్రం విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో ఆగస్ట్ 10 నాడు భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో..మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మాట్లాడుతూలి .. 'అభిమానులతో ఇలా కలిసి సెలెబ్రేట్ చేసుకునేలా చేసిన మా వంశీకి థాంక్స్. బాద్ షా ఫంక్షన్‌లో వరంగల్‌కు చెందిన అభిమాని చనిపోయారు. అప్పటి నుంచి ఇలా పబ్లిక్ ఫంక్షన్‌లకు కాస్త దూరంగా ఉంటూ వచ్చాను. నా 25 ఏళ్ల సినీ జర్నీని సెలెబ్రేట్ చేయాలని నన్ను ఫోర్స్ చేసిన వంశీకి, వంశీని ఫోర్స్ చేసిన అభిమానులకు థాంక్స్. 'వార్ 2' చేయడానికి ప్రధానం కారణం ఆదిత్య చోప్రా. 'వార్ 2' చేయాల్సిందే అని నన్ను వెంటపడిన ఆదిత్య చోప్రాకి థాంక్స్. అభిమానులు గర్వపడేలా చేస్తాను ఆదిత్య చోప్రా గారు నాకు భరోసానిచ్చారు. నన్ను ఇందులో భాగం చేసిన యశ్ రాజ్ ఫిల్మ్స్ టీంకు థాంక్స్. ముంబైలో నన్ను ఎంతో కంఫర్ట్‌గా చూసుకున్న టీంకు థాంక్స్. మళ్లీ %=ఖీ% టీంతో పని చేయాలని అనుకుంటున్నాను. 'బ్రహ్మాస్త్ర' ఈవెంట్‌కు నేను రావాల్సింది. కానీ అప్పుడు కుదరలేదు. కానీ ఇప్పుడు ఆయన దర్శకుడిగా, నేను హీరోగా ఇక్కడకు వచ్చాం. 'వార్ 2'ని అయాన్ మాత్రమే తెరకెక్కించగలడు అని ఆగస్ట్ 14న అందరికీ తెలుస్తుంది. ఎన్ని నిద్రలేని రాత్రులు అయాన్ గడిపారో నాకు తెలుసు. 2025లో ఓ బ్లాక్ బస్టర్ డైరెక్టర్‌గా అయాన్ నిలుస్తారు. 'వార్ 2' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. 25 ఏళ్ల క్రితం 'కహోనా ప్యార్ హై'లో హృతిక్ డ్యాన్స్ చూసి నాకు ఆశ్చర్యం వేసింది. మైకేల్ జాక్సన్ తప్పా ఎవ్వరు కనిపించని నాకు హృతిక్ కనిపించారు. ఇండియాలో ఫైనెస్ట్, రీప్లేస్ చేయలని యాక్టర్ హృతిక్ మాత్రమే. ఆయనకు సినిమా పట్ల ఎంతో ప్యాషన్, అంకిత భావం ఉంటుంది. 25 ఏళ్ల తరువాత ఆయనతో కలిసి, ఆయనతో పాటుగా నటించాను. హృతిక్ రోషన్ ఈజ్ ది గ్రేటెస్ట్ డ్యాన్సర్. అలాంటి ఆయన పక్కన డ్యాన్స్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఎవరు బాగా చేశారన్న పోటీ కాదు ఇది. నేను గొప్ప డ్యాన్సర్ అని మీకు (అభిమానులు) అనిపిస్తుంది. మన కంటే కూడా డ్యాన్స్ చేసేవారున్నారు. నేను ఆయన్నుంచి చాలా నేర్చుకున్నాను. నన్ను నేను ఆయనలో చూసుకున్నాను. 75 రోజులు ఆయనతో కలిసి పని చేశాను. మళ్లీ మళ్లీ ఆయనతో కలిసి పని చేయాలని కోరుకుంటున్నాను. నేను సౌత్ నుంచి వచ్చాను. రాజమౌళి గారు ఆ హద్దుల్ని చెరిపేశారు. సౌత్ నుంచి వచ్చి నన్ను అంత బాగా చూసుకున్న హృతిక్ కి థాంక్స్. 'వార్ 2' మూమెంట్స్‌ని నేను జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. 'వార్ 2' అనేది ఎన్టీఆర్ హిందీలోకి వెళ్తున్న చిత్రమే కాదు.. హృతిక్ గారు తెలుగులోకి వస్తున్న చిత్రం. అభిమానులంతా కూడా హృతిక్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు.

## 'పరదా' కథ చాలా గొప్పగా ఉంటుంది.. అనుపమ ఫెంటాస్టిక్ పెర్ఫార్మన్స్ ఇచ్చింది

అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్, సంగీత, రాగ్ మయూర్ కీలక పాత్రల్లో సినిమా బండి ఫేమ్ దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్



మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈరోజు ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. 'పరదా' కథ సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) చుట్టూ తిరుగుతుంది. తన ఊరిలోని కఠినమైన, మగవారికి మాత్రమే మద్దతు ఇచ్చే సంప్రదాయాల వల్ల విసిపోయిన సుబ్బు, ఓ ధైర్యమైన నిర్ణయం తీసుకుంటుంది. ఇద్దరు అపరిచితులు (దర్శన రాజేంద్రన్, సాంగీత) తో కలసి, ఓ ఎనర్జీతో నిండిన రోడ్ ట్రిప్‌కి వెళుతుంది. కానీ, కథ ఒక్కసారిగా సీరియస్ మలుపు తిప్పుతుంది. సుబ్బు అదృశ్యమవుతుంది. ఊరిలో ఆమె కోసం ఓ ప్రమాదం పొంచివ ఉంటుంది. దర్శకుడు ప్రవీణ్ కండ్రెగుల తెరకెక్కించిన ఈ కథ, పాతుకుపోయిన సంప్రదాయాలపై నేరుగా ప్రశ్నలు వేస్తూ, నిజాయితీగా సాగుతుంది. అనుపమ పరమేశ్వరన్ తన కెరీర్‌లోనే బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చింది. సుబ్బు పాత్రలో అద్భుతంగా నటించింది. దర్శనరాజేంద్రన్, సంగీత కూడా బలమైన నటనతో మెప్పించారు. రాగ్ మయూర్ కూడా తనదైన ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రఫీ, పల్లెజీవితానికి, హిమాలయాల అందాలకు మధ్య ఉన్న డిఫరెన్స్ అందంగా చూపించింది. గోపీ సుందర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి కావాల్సిన ఇంటెన్సిటీని పర్ఫెక్ట్‌గా అందించింది. బలమైన ప్రొడక్షన్ విల్యూస్‌తో 'పరదా' ఒక పవర్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. 'పరదా' ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. రామ్ పోతినేని మాట్లాడుతూ.. ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా స్టోరీ లైన్ నాకు తెలుసు. చాలా అద్భుతమైన కథ. డెఫినెట్గా ఇలాంటి సినిమాలు ఎంకరేజ్ చేయాలి. బాలీవుడ్ లో లాపతలేడీస్ లాంటి సినిమాలు చూస్తుంటాం. మనం ఎందుకు అలాంటి సినిమాలు చేయలేమని ఆలోచిస్తుంటాం. ఇలాంటి సినిమాలు నిర్మిస్తున్న నిర్మాతల్ని తప్పకుండా ప్రోత్సహించాలి. ఈ సినిమా హిట్ అయి నిర్మాతలకు చాలా డబ్బులు రావాలని కోరుకుంటున్నాను. ఇలాంటి సినిమాలు విజయాలు సాధిస్తే నిర్మాతలకి ధైర్యం వస్తుంది. ప్రవీణ్ తీసిన సినిమా బండి సినిమా నాకు చాలా ఇష్టం. ఈ సినిమాతో అతను మరో అద్భుత విజయం సాధించాలని కోరుకుంటున్నాను. గోపీసుందర్ గారి మ్యూజిక్ అద్భుతంగా ఉంది. అనుపమ నాకు చాలా మంచి ఫ్రెండ్. ఏ క్యారెక్టర్ ఇచ్చిన 100% ఎఫర్ట్ పెడుతుంది. తనకి సినిమా అంటే చాలా పాషన్. ఈ సినిమాలో ఫెంటాస్టిక్ పెర్ఫార్మన్స్ ఇచ్చింది.

## ఆరు కొత్త స్క్రిప్టులు లాక్ చేసిన 70 ఎం ఎం



ప్రముఖ నిర్మాణ సంస్థ 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఆరు కొత్త సినిమాల స్క్రిప్టులు లాక్ చేస్తూ, ఇవాళ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. వచ్చే రెండేళ్లలో ఈ ఆరు సినిమాలను వరుసగా తెరకెక్కించి విడుదల చేయనున్నారు. వేర్వేరు జానర్స్‌లో ఎప్పటిలాగే క్వాలిటీ స్టోరీటెల్లింగ్‌కి ప్రాధాన్యం ఇస్తూ ప్రేక్షకుల్ని అలరించేలా ప్లాన్ చేస్తున్నారు.విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి స్థాపించిన 70ఎం.ఎం. ఎంటర్‌టైన్‌మెంట్స్ ఇప్పటివరకు క్రిటిక్స్, ప్రేక్షకుల ప్రసంశలు పొందిన ఎన్నో హిట్ సినిమాలు అందించింది. 2015 భలే మంచిరోజు (సుధీర్ బాబు, వామికా గబ్బి) స్టైలిష్ యాక్షన్ కామెడీ, కల్ట్ హిట్‌గా నిలిచింది. 2017 ఆనందో బ్రహ్మ (తాప్సీ పన్ను, శ్రీనివాస్ రెడ్డి, వెన్నెల కిషోర్) హారర్ కామెడీని రీడిఫైన్ చేసింది. 2019 యాత్ర (మమ్ముట్టి) భావోద్వేగాలతో నిండిన పొలిటికల్ బయోపిక్, ప్రేక్షకులను అద్భుతంగా ఆకట్టుకుంది 2021 శ్రీదేవి సోడా సెంటర్ (సుధీర్ బాబు, ఆనంది) సోషల్ మెసేజ్‌తో కూడిన విజువల్‌గా రిచ్ డ్రామాగా నిలిచింది. వచ్చే ప్రాజెక్టుల గురించి నిర్మాతలు విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సినిమా థియేటర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా ఉంటుంది. మేము ఎప్పుడూ క్వాలిటీ కంటెంట్‌కే ప్రాధాన్యం ఇస్తాం. ఈ ఆరు సినిమాలు కూడా అదే ట్రడిషన్‌ను కొనసాగిస్తాయి. అద్భుతమైన నిర్మాణ విలువలతో ప్రాజెక్టులు ఒకదాని తర్వాత ఒకటి వరుసగా చిత్రీక రించనున్నారు. డైరెక్టర్లు, హీరోల వివరాలు త్వరలో ప్రకటించనున్నారు.



## 'మాస్ జాతర' టీజర్

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఆగస్టు 27న విడుదల కానున్న 'మాస్ జాతర' కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్ విడుదలైంది. మాస్ మహారాజా రవితేజ అభిమానులు ఆశించే అన్ని అంశాలు 'మాస్ జాతర' టీజర్‌లో ఉన్నాయి. నిజానికి అభిమానులు ఆశించిన దాని కంటే ఎక్కువే ఉన్నాయి. రవితేజ శైలి యాక్షన్ మరియు వింటేజ్ ఎనర్జీతో నిండిన ఫుల్ మీల్స్ మాస్ ఎంటర్టైనర్ ను చూడబోతున్నామనే హామీని టీజర్ ఇస్తోంది. మాస్ ప్రేక్షకులు మెచ్చే అంశాలతో పాటు వినోదాన్ని మేళవిస్తూ టీజర్ ను మలిచిన తీరు ఆకట్టుకుంది. అభిమానులు కోరుకునే అసలుసిసలైన మాస్ రాజా తెరపై ఎంతో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. రవితేజ తనదైన చురుకుదనం, కామెడీ టైమింగ్‌తో కట్టిపడేశారు. శ్రీలీల మరో సారి బలమైన పాత్రలో మెరిసిపోయారు. రవితేజ, శ్రీలీల ఎప్పుడు తెరను పంచుకున్నా అది స్వచ్ఛమైన మాయాజా లానికి హామీ ఇస్తుంది. 'మాస్ జాతర' టీజర్‌లో ఈ జోడి మరోసారి మాయ చేసింది. దర్శకుడు భాను భోగవరపు మాస్ ప్రేక్షకులతో పాటు కుటుంబ ప్రేక్షకులు కూడా మెచ్చే విధంగా అసలైన పండుగ సినిమాలా 'మాస్ జాతర'ను మలుస్తున్నారు. వినాయక చవితి కానుకగా విడుదలవుతున్న ఈ చిత్రం పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచనుంది. వరుసగా ప్రేక్షకులను మెప్పించే చిత్రాలను అందించడంలో ప్రసిద్ధి చెందిన సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై 'మాస్ జాతర' చిత్రం రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాతలు సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఎక్కడా రాజీ పడకుండా భారీస్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## 'ఏలుమలై' నుంచి మంగ్లీ పాట

హీరోయిన్ రక్షిత సోదరుడు రాన్నా హీరోగా పరిచయం కాబోతోన్నారు. రాన్నా హీరోగా ప్రియాంక ఆచార్, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో తరుణ్ కిషోర్ సుధీర్ నిర్మాణంలో పునీత్ రంగస్వామి తెరకెక్కించిన చిత్రం 'ఏలుమలై'. నరసింహ నాయక్ (రాజు గౌడ) సమర్పణలో తరుణ్ సుధీర్ క్రియేటివ్స్, డీఈ ఆర్ట్ స్టూడియోస్ బ్యానర్లపై యథార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాకి రచన, మాటలు, దర్శకత్వం పునీత్ రంగస్వామి వహించారు. ఇప్పటి వరకు 'ఏలుమలై' నుంచి వచ్చిన టైటిల్ టీజర్, పోస్టర్, పాటలు ఇలా అన్నీ కూడా సినిమాపై అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ చిత్రం నుంచి గుండెల్ని మెలిపెట్టి, మనసుల్ని కదిలించే పాటను విడుదల చేశారు. సింగర్ మంగ్లీ ఆలపించిన 'కాపాడు దేవా' అనే పాట శ్రోతల మనసుల్ని కదిలించేలా ఉంది. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటకు డి. ఇమ్మాన్ బాణీ బాగుంది. ఈ పాటను కంపోజ్ చేసిన తీరు, లిరిక్స్‌ను గమనిస్తే.. ఓ ప్రేమ జంట, విడిపోయే క్షణాలు, ఆ దేవుడు ఆడే ఆటని చూపించినట్టుగా కనిపిస్తోంది. ఇప్పటికే సిధ్ శ్రీరామ్ ఆలపించిన 'రా చిలకా' అనే పాట యూట్యూబ్‌లో ట్రెండ్ అయిన సంగతి తెలిసిందే. కర్ణాటక-తమిళనాడు సరిహద్దులోని చామరాజనగర్, సేలం, ఈరోడ్ వంటి వివిధ ప్రదేశాలలో ఈ మూవీని చిత్రీకరించారు. ఈ చిత్రం తమిళం, తెలుగు, కన్నడ భాషలలో ఏకకాలంలో విడుదల కానుంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044